THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Fifteenth day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 14th February, 1975.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker Sri R. Dasaratharama Reddy in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

FILLING UP OF THE POSTS OF B. A. P.R.Os IN P. R DEPT.

131—

* 4792—(Q)-Q.—Sri Kona Prabhakara Rao (Bapatla) —Will the Minister for Finance be pleased to state:

(a) the number of posts of B. A. P. R. Os unfilled in the State; and

(b) in view of the crash programme of the Government to distribute House sites to the harijans how soon they will be filled up?

*The Minister for Finance (Sri P. Ranga Reddy):—(a) 48 posts of Block Asst. Public Relations Officers are unfilled in the State

(b) The Director of Information & Public Relations is taking action to fill up the posts.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (గూడూరు) :— అధ్యక్ష, ఈ 48 పోస్టులు ఎంత కాలముగా ఖాళీగా వున్నాయి ? ఎందుకు ఖాళీగా పెట్టారు ? వీరికి లాండ్ ఎక్విజిషన్ వని ఎంట్రస్టు చేశారు. ఒక్కొక్క సమితిలో 40, 50 ప్రొపోజల్స్ వున్నవి. ఒక్క పని కావడము లేదు. 3 బ్లాకులకు ఒకరిని పెట్టారు ఫిల్ అప్ చేయకపోవడానికి కారణమేమిటి ? డైరెక్టు రిక్రూట్ మెంటు ద్వారా తీసికొంటారా ? లేక క్రిందివారిని ప్రొమోట్ చేస్తారా ? ఎప్పటిలోగా చేస్తారు ? 6 పాయింటు ఫార్ములా కమిటీ ఏమైనా అభ్యంతరం వస్తున్నదా ?

* An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ పి. రంగారెడ్డి :— మొత్తము రాష్ట్రంలో 322 మంది బి.ఏ.పి.ఆర్.ఓస్ వున్నారు. అందులో 48 ఖాళీలు వున్నాయని చెప్పాను. ఎప్పటినుంచి అంటే కొంత మంది రిటైర్ అయినారు. కొంతమంది ప్రొమోట్ అయినారు. ఎట్లా అయితేనేమి ఖాళీలు వున్నాయి. పి. డి. ఓ. ల నుంచి కొంత కోటా యివ్వాలనేది వుంది.

According to the rules 55% of the posts of B.A. Public Relations Officers are to be by recruitment by transfer from the S.G. Village Development Officers, 30% of the posts by direct recruitment and 15% of the posts are to be filled by direct recruitment from among the U.D.Cs. U.D Stenographers, Assistant Translators, Readers, Field Assistants and Research Assistants of Public Relations Departments. These posts are under the purview of the Public Service Commission. ఈ విధంగా ఫిల్ అప్ చేయాలని వుంది. ఆలస్యానికి కారణము తమందరకు తెలిసినదే. 18-3-74 వరకు బ్యాన్ వుంది. అటు తరువాత వీటిని ఫిల్ అప్ చేయడానికి ప్రయత్నము జరుగుతున్నది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— 1-4-74 నుంచి బ్యాన్ లిఫ్టు చేశారు అంటే దాదాపు 11 నెలలు అయినది. ఇంతకాలం నుంచి ఎందుకు ఫిల్ అప్ చేయలేదు? బ్యాన్ తీసివేసినట్లు నోటితో చెప్పారు కాని వాటిని ఫిల్ అప్ చేయడం లేదు. దానికి కారణమేమి? వారికి లాండ్ అక్విజిషన్ పని వుంచుతారా? బి.ఏ.పి ఆర్ ఓ లను సచివులకు అటాచ్ చేయకుండా అట్లాగే వుంచుతారా? పబ్లిక్ రిలేషన్స్ డిపార్టుమెంటు స్వాధీనములో వుంచుతారా? అటు, ఇటు కాకుండా వున్నారు. లాండ్ అక్విజిషన్‌కి సంబంధించి వీరు సమితి స్టాఫ్ క్రిందకు రారు. వారి వర్క్ సమితి స్టాండింగు కమిటీలో రెవ్యూ చేయడానికి వీలులేదు. వీరు ఎవరి కంట్రోల్‌లో వున్నట్లు? అర్థము కాకుండా వుంది. ఈ ఖాళీలను ఎప్పటిలోగా ఫిల్ అప్ చేస్తారు?

శ్రీ పి రంగారెడ్డి :— తరువాత ప్రశ్న శ్రీరాములుగారిది కూడ దీనికి సంబంధించే వుంది. కొంత ఆలస్యమైనదనేది అంగీకరిస్తున్నాను. వీటికి రూల్స్ ఫ్రేమ్ చేయవలసివచ్చినది. పి.డి.ఓ.ల నుంచి ఫిల్ అప్ చేయాలనే విషయములో రూల్స్ ఫ్రేమ్ చేయవలసివచ్చినది. 8-1-74 నాటికి ఫ్రేమ్ చేయడము జరిగింది. ఆ రూల్స్ ప్రకారము 55 శాతము పి డి.ఓ ల నుంచి ఫిల్‌అప్ చేయాలంటే సమితుల నుంచి, జిల్లా పరిషత్తుల నుంచి పి.డి ఓ.ల కాన్ఫిడెన్షియల్స్ రావలసి వుంటాయి. వారందరికి వ్రాయడము జరిగింది. కొన్ని వచ్చినవి. ఇంకా కొన్ని రావలసివున్నాయి. త్వరగానే పంపించాలని వ్రాశాము. హరిజన సైట్స్ లాండ్ అక్విజిషన్ కార్యక్రమములో కొంత యిబ్బంది జరుగుతూ వుండవచ్చును. ఏమైనప్పటికీ వీటిని ఫిల్ అప్ చేయడానికి ప్రయత్నము చేస్తాము. వీరు ఎక్కడ వున్నారనేదానికి తరువాత ప్రశ్నలో పూర్తి సమాచారము చెబుతాను.

Sri A. Sriramulu (Eluru) :— The Minister has explained the procedure for filling up of vacancies; The procedure is clear. Rules have been formulated by March. And right from April till to-day the matter is under correspondence. This is a typical example of Government's lethergy and of the administrative set up. Either you must fill up the posts immediately as soon as it arises or do

something. We calmly think and we create anomalous impression, I am saying whatexactly is the type of action taken by the Government. Is it only writing to the district officers and increasing paper work or any concrete steps have been taken to fill up these posts ?

Sri P. Ranga Reddy :— I agree with the Hon. Member that mostly paper work only has been done. Nothing concrete was done.

శ్రీ సి. పీటర్‌పాల్ (ప్రత్తిపాడు) :—బి.ఏ.పి.ఆర్.ఓలు అంటే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు అని తెలుస్తున్నది. వారికి పబ్లిక్ తో టచ్ లేదు. వారు ఎప్పుడూ, ఎక్కడో వుండడం జరుగుతున్నది. వారి అడ్రసాయిషీ ఎవరికి ప్రశ్నడనేది తెలియకుండా వుంది. హరిజనులకు ప్రత్యేకంగా హౌస్ సైట్స్ ఇవ్వాలనే కార్యక్రమము వుంది. అందువల్ల వీరినుంచి లాండ్ అక్విజిషన్ పని తీసివేసి వేరేవారిని దీనికోసము అప్పాయింట్ చేస్తారా బి. ఏ. పి. ఆర్ ఓస్ మాస్ ఎడ్యుకేషను పనికి పోవాలని వుంటు ది అక్కడి ఎక్విప్‌మెంట్ అంతా చెడిపోయి వుంది వాటిని గురి చి రిపోర్టు ఇచ్చినారా? వాటిని వెంటనే రీప్లేస్ చేస్తారా?

శ్రీ పి. రంగారెడ్డి :—బి ఏ. పి ఆర్. ఓ. కి పబ్లిక్‌తో సంబంధము లేదు అని చెప్పారు. నిజమై వుండవచ్చు. పబ్లిక్‌కి వారితో సంబంధము వుండివుండవచ్చు అనుకొంటాను. ఏమైనప్పటికి ఇంతకుముందు చెప్పినట్లుగా హాజరు సైట్స్ విషయములో కొంత యిబ్బంది జరుగుతున్నది. తరువాత ప్రశ్నకూడ తీసివేసే రీ ఆర్గనైజేషన్ ఆఫ్ డిపార్టుమెంటు ఏమిటనేది అంతా ఏస్తుంది నేను అప్పుడు చెప్పడానికి వీలుగా వుంటుంది.

శ్రీ సిహెచ్. కాశయ్య (పాల్వంచ) :—ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ 8-40 a. m. పుట్టకముందు ఎన్.ఇ ఓలు పుట్టారు. ముందు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు మారారు. ప్రస్తుతం వేరు బి.ఎ పి.ఆర్.ఓలుగా ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంటు క్రింద వున్నారు. ఉపాధ్యాయులుగా వున్న ఎమ్.ఎ.బి.యిడియు, బి.ఎ.బి యిడిలు దీనియందు ఆసక్తి వుండి దీనిలో ఆప్షు చేసుకొని ఈ డిపార్టుమెంటుకు వచ్చారు పదిహేను సంవత్సరాలకంటే ఎక్కువ సర్వీసు వున్నవారు వున్నారు. వారి సర్వీసును ప్రమోషన్స్ ఇచ్చేటప్పుడు లెక్కలోకి తీసుకుంటారా? సమితులలో వారు మిసిలేనియస్ జాబ్స్ చేస్తున్నారు భారమైన పనులు చేస్తున్నారు. దయామయమైన పరిస్థితిలో వారు వున్నారు. వారి విషయం సానుభూతితో పరిశీలించి ప్రమోషన్స్ ఇస్తారా? న్యూస్ ఐటమ్స్ పంపించాలంటే డిస్ట్రిక్టు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరుకు పంపితే వారు అప్రూవ్ చేశాక న్యూస్ రావాలంటే మూడు నాలుగు రోజులు అయి న్యూస్ వాల్యూ లేకుండా పోతున్నది వారు కూడా గ్రాడ్యుయేట్స్, బాధ్యత కలవారు కనుక ఈ బి.ఎ.పి.ఆర్.ఓలకు న్యూస్ పంపే అధికారం ఇస్తారా?

శ్రీ పి. రంగారెడ్డి :—గౌరవసభ్యులు చేసిన సూచనలు, అడిగిన ఉప ప్రశ్నలు అన్నీ ఆలోచనలో వున్నాయి. అధ్యక్ష, తరువాత ప్రశ్నకు కూడా సమాధానం చెప్పవలసివస్తే రెంటికి కలిపి సప్లిమెంటరీ ప్రశ్నలు అడగవచ్చు. కనుక తమ అనుమతితో తరువాత ప్రశ్నకు కూడా సమాధానం చదువుతాను.

STREAMLINING THE WORKING OF THE INFORMATION DEPT.

132—

* 4812 Q.—Sri A. Sreeramulu:—Will the Minister for Finance be pleased to state:

(a) whether there are any proposals for streamlining the working of the Department of Information;

(b) if so, the details there of; and

(c) whether the concerned employees' organisations will be consulted before finalising them?

* Sri P. Ranga Reddi:—(a) Two proposals for improving the functioning of the Department in the field are under consideration.

(b) (i) The Director of informotion and Public Relations has suggested that the Block Asst. Public Relations Officer may be made incharge of a taluk with an Office at Taluk Headquarters.

(ii) The Radio Supervisors who are attending to the maintenance work of Community Listening Radio sets are at present stationed in the Asst. Radio Engineer's Office. The Director has proposed to station them at appropriate taluk headquarters with a view to avoid delay and expenditure on T. A. for maintenance work.

(c) This aspect has not been examined so far.

శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట):—18-3-74 తరువాత బ్యాన్ లిఫ్ట్ చేసినప్పటికీ ఆర్థిక ఇబ్బంది దృష్ట్యా ఖాళీ ఉద్యోగాలలో కొత్తవారిని తీసుకోకూడదని డిపార్టుమెంటుకు ఓరల్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చినమాట వాస్తవమా? బి.సి పి ఆర్.వోగా వున్నవారినే తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో పెట్టబోతున్నారా లేక ఇంకెవరినైనా తీసుకోబోతున్నారా? అది స్పష్టం కాలేదు. హరిజనులకు సంబంధించిన లాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ ఎక్స్‌పెన్షన్ ఆఫీసర్‌కు ఆ బాధ్యత అప్పగించి చేయిస్తున్నారు. బి.ఎ.పి.ఆర్.వోకు కూడా బాధ్యత వుంది. అంటే అది ఇద్దరి పొత్తులో వుంది. అలా కాక లాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ బాధ్యత ప్రత్యేకంగా బి ఎ పి.ఆర్.వోలకు ఇచ్చి వారిద్వారా చేయిస్తారా? ఒక తాలూకాలో రెండు బ్లాకులు వున్నాయి. అప్పుడు ఖాళీగా వున్నవారికి ఏ పని అప్పగిస్తారు?

శ్రీ పి. రంగారెడ్డి:—తాలూకాకు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్‌ను నియమించే స్కీములో ఇప్పుడు బ్లాకులో ఎ.పి.ఆర్.వోగా వున్నవారిని తీసుకోవడం జరుగుతుంది. అప్పుడు వారికి నేడు వున్న పంచాయితి సమితితో సంబంధం కాని, వారి ఆధ్వర్యం క్రింద వుండటం కాని, లేకపోతే వారు చేస్తున్న క్రాప్ ప్రోగ్రామ్, లాండ్ సైట్స్ ఎసైన్‌మెంట్ వర్క్ కాని వారికి వుండదు. కేవలం పబ్లిసిటీ కార్యక్రమాల కోరకు తీసుకోవాలి, అప్పుడు వారు జిల్లా పి.ఆర్.వో ఆధ్వర్యం క్రింద వుంది, ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంటు క్రింద వుండటం జరుగుతుంది. వీరినెవరినీ తగ్గించడం అనేది లేదు.

195 తాలూకాలు అనుకుంటాను. వాటిలో ఒక్కొక్కటి వుంటారు. వారుకాకుండా రీఆర్గనైజ్ చేసి ఈ డిపార్టుమెంటును స్ట్రెంథెన్ చేసినప్పుడు ఒక్కొక్క జిల్లా కేంద్రంలో జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కార్యాలయములో పని చేయడానికి ముగ్గురు బి.ఎ.పి.ఆర్ వోలు వుండటం జరుగుతుంది. ఇక్కడ రాజధానిలో సెక్రటేరియట్‌లో ఇక్కడ వుండే ట్రైప్, ఇతరి ఇన్‌ఫర్మేషన్ తీసుకొని ట్రైప్‌లో పబ్లిక్ నుండి వచ్చిన ఇన్‌ఫర్‌మేషన్ తీసుకొని వెంటనే ఆయా డిపార్టుమెంటులకు పంపించటానికి ఇక్కడ కూడా కొందరిని నియమించడం జరుగుతుంది. వున్నవారిని తీసివేయడం అన్నప్రశ్న ఉదయించదు అని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :—ఆర్థిక ఇబ్బంది దృష్ట్యా కొత్తవారిని వేయకూడదని ఓరల్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చిన మాట వాస్తవమా ?

శ్రీ పి. రంగారెడ్డి :—ఇతర డిపార్టుమెంటుల సంగతి నాకు తెలియదు కాని ఈ డిపార్టుమెంటులో ఇవ్వలేదు.

శ్రీ సి. వి కె. రావు (కాకినాడ) :—పబ్లిక్ రిలేషన్స్ డిపార్టుమెంటు చాలా ప్రముఖమైంది. పబ్లిక్‌తో సంబంధము వుండటమేకాక ఎడ్మినిస్ట్రేటివ్ ఎఫిషియెన్సీతో కూడా సంబంధము కలిగివుండి పని చేయవలసివుంటుంది, దీనిని గురించి ఈ డిపార్టుమెంటును స్ట్రీమ్‌లైను చేయడానికి పూనుకున్నట్లు కన్పించడం లేదు. ఈ డిపార్టుమెంటులో బాధ్యత కల్గినవారికి తగిన ప్రోత్సాహం ఇవ్వటానికి చర్యలు తీసుకుంటారా? ఇదివరలో లక్ష్మణ్ బాపూజీగారు ఇన్ఫర్మేషన్ మినిష్టరుగా వున్నప్పుడు వారు కొన్ని స్కీములు తయారు చేశారు. జిల్లా అధికారులు ఉద్యోగ తరిగతులవారిని ఒంబ్రోతులుగ చూస్తున్నారు. దానివల్ల ఇండిపెండెంట్ ఫంక్షన్ దెబ్బతింటుంది కనుక మంత్రిగారు వాటిని పరిశీలించి చర్యలు తీసుకొంటారా?

శ్రీ పి రంగారెడ్డి :—గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు ఆలోచిస్తాము పబ్లిసిటి యొక్క ఆవసరాన్ని గ్రహించి స్ట్రీమ్‌లైన్ చేయాలని, ఈ పబ్లిసిటి డిపార్టుమెంటు పబ్లిక్‌కు, ట్రైప్‌కు శాసనసభకు అందరికీ ఉపయోగపడేటట్లు చేయాలనే ప్రయత్నం జరుగుతున్నది. ఇంతకుముందు పీటర్ పాల్‌గారు చాలా ఎక్విప్‌మెంట్ సమితులలో చెడిపోయిందని చెప్పారు. అదికూడా వాస్తవమే ఎక్కడెక్కడ ఏ ఎక్విప్‌మెంట్ వున్నది, వేసిని మరమ్మత్తు చేయించవచ్చును అనే ఇన్‌ఫర్మేషను సేకరిస్తున్నాము. సేకరించిన తరువాత పంచాయతీరాజ్ డిపార్టుమెంటువారి అనుమతితో దానిని రీ ఆర్గనైజ్ చేసినప్పుడు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, డి పి. ఆర్ ఒ. ఆధ్వర్యం క్రిందకు తీసుకువచ్చి పబ్లిసిటి భాగా చేయాలని ప్రయత్నం. సి. వి. కె. రావుగారు లక్ష్మణ్ బాపూజిగారు వున్నప్పుడు ఏదో స్కీము వుందన్నారు. దానిగురించి పరిశీలిస్తాను.

శ్రీ వి బి తిరుమలయ్య (వికారాబాద్):—హరిజనులకోసం ప్రతి సంవత్సరం ఎక్కువగా కేటాయిస్తున్నారుకాని అది ఖర్చుకావటంలేదు. డబ్బు లాప్స్ అవుతున్నది. లాండ్ ఎక్విజేషన్ త్వరగా జరుపుతారా? వి. ఎ. పి. ఆర్. ఒ. లు ప్రమోషన్ కొరకు ఈ హౌస్ చుట్టూ తిరుగుతున్నారు వారికి ప్రమోషన్స్ ఇస్తుంటే ఇక్కడికి ఎందుకు వస్తారు? వారికి వెంటనే ప్రమోషన్స్ ఇప్పిస్తారా?

8-50 a m.

శ్రీ పి. రంగారెడ్డి —త్వరలోనే ఆ యిన్ఫర్మేషన్ అంతా తెప్పిస్తాను. త్వరగానే నిర్ణయం తీసుకోడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ ఎమ్. వెంకటరావు (గోపాలపురం) :—అధ్యక్ష, నూతులలో ప్రొగ్రెసివ్ ఎసిస్టెంట్ను ల్యాండు ఎక్విజిషన్ చేస్తారని గత సంవత్సరము భాట్టం శ్రీరామమూర్తి గారు చెప్పేరు మీటింగు జరిగినప్పుడు చెప్పారు. ఆ ప్రొగ్రెసివ్ ఎసిస్టెంట్ను తీసుకునే అవకాశం వుందా ?

శ్రీ పి. రంగారెడ్డి:—నాదగ్గిర ఆ యిన్ఫర్మేషన్ లేదు. కాని రీ ఆర్గనైజేషన్ కార్యక్రమం చేసేప్పుడు ఎవరో ఒకరు యీ ల్యాండు ఎక్విజిషన్ చూడవలసి వుంటుంది గాబట్టి ఆ సందర్భములో వారు చెప్పినటువంటి కేడరుకు అప్పగించాలనే ఆలోచన వుందేమో చూడాలి. నాకు సంబంధించి సంచవరకు యీ డిపార్టుమెంటులో అటువంటి ఆలోచన లేదు

*శ్రీ కె. సోమోళ్వరరావు (నిడుమోలు) :—అధ్యక్ష, రీ ఆర్గనైజేషన్ చేసేప్పుడు వేరే డ్యూటీస్ యిస్తామని అంటున్నారు. ల్యాండు ఎక్విజిషన్ కార్యక్రమం అప్పజెప్పడంవల్ల యింటరెస్టు లేకుండా సరిగా పని చేయడం లేదు. అటుయిన్ఫర్మేషన్ డిపార్టుమెంటులో పని చేయడం లేదు. ల్యాండు ఎక్విజిషన్ ఏమో సాంఘిక సంక్షేమ శాఖ ఆధీనములో పస్తున్నది. ఈ ద్వంద్వ కార్యక్రమము వల్ల ఎక్విజిషన్ కార్యక్రమం కుంటుపడిపోతున్నది హౌస్ సైట్సు పని జరగడం లేదు, వెంటనే రీ ఆర్గనైజ్ చేసి ఏదో ఒక డిపార్టు మెంటుకు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్సును చేయకపోతే కష్టం. రీ ఆర్గనైజేషన్ ఎప్పుడు చేస్తారు?

శ్రీ పి. రంగారెడ్డి :—గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవమని యింతవరకు మనవి చేశాను. ఈ బి ఎ పి ఆర్, ఓ. లకు యీ కార్యక్రమం అప్పగించి నందువల్ల యింతకు ముందు యీ కార్యక్రమములో అనుభవం కూడా లేదు వారికి హౌస్సైట్స్ ల్యాండు ఎక్విజిషన్ కార్యక్రమములో ప్రధానమైనటువంటి పని జరిగిందని నేను అనుకోవడం లేదు. ఈ రీ ఆర్గనైజేషన్ ద్వారా ల్యాండు ఎక్విజిషన్ హౌస్ సైట్స్ చురుకుగా జరిగేదానికి ఏ కేడరు నుండి ఏ వుద్యోగులను ఏర్పాటు చేయాలనేది ఆలోచన వుంది. దానిపైన త్వరగా నిర్ణయం తీసుకుంటాము

Sri A Sreeramulu:— When I used the word "streamlining,, in my question, I expected better information from the Minister, because streamlining is not reorganisation. Locating the Office of the B. A. P. R, O. at the Taluk is certainly not streamlining. My object is this department is not equal to the task assigned to it. Public Relations is a highly technical job requiring a lot of skill. The Public Relations Officer is a liason between the people and the Government He should translate the polices and actions of the Government and the people. This should convey the feelings and aspirations of the people. That is how it should keep a sort of link between the people and the Government. This Department is not doing its job. If I am permitted to call it, it is an unnecessary department which is not doing any work at all. When I put that question I had in my mind whether the Minister is examining this particular aspect to make its

job more effective. I want to know whether the Government has any proposal to streamline it. Kindly tell us the functions of the B. A. P. R. Os and whether they are discharging those functions and if they are not discharging satisfactorily, what steps the government is going to take.

Sri P.Ranga Reddy:—I have said about the reorganisation of the Department which I thought at least some portion of the streamlining also will be there From what the hon. member has questioned by way of supplementary, I understand, he made a very valuable suggestion. I am indeed very grateful. That much of thinking is not in me just at the moment. I would very much like and request if the hon. member could send a paper on how best I could streamline the department or I am also prepared to go to the member and discuss with him to acquire enough knowledge of streamlining the department.

Sri A. Sreeramulu:—You have got experts and specialists under you. I am only an ordinary layman. I can however give my suggestions. But you have got expert advice, and highly paid officers. You have to make use of them You are not using them. That is the only difficulty.

Sri P. Ranga Reddy:—That is not correct. I am trying to make use of them to the best possible extent. Still they are not able to rise to the level of my friend's suggestion.

Sri A. Sreeramulu:—I will certainly give my suggestion. I will certainly give the paper. I am not shirking my responsibility. But make use of your experts also.

Sri P. Ranga Reddy.—I will certainly do that. If I am to tell the present duties of the B. A. P. R. O. I shall mention, Sir.

Sri C. V. K. Rao:—Can you tell the lines on which you like to streamline the department?

Sri P. Ranga Reddy:—I can inform the House. Apart from that, I will never forget Mr. C. V. K. Rao in such matters.

శ్రీ సిహెచ్. కాశయ్య :—అధ్యక్ష, ఖాళీలు ఎప్పుడు భర్తి చేస్తారనే ఆదుర్దాతో వుంటే రీ ఆర్గనైజేషన్ పేరుతో భర్తీ అవుతుందనే ఆశ లేకుండా పోయింది. మంత్రి మారినప్పుడల్లా డిపార్టుమెంటు రీఆర్గనైజేషన్ అనే ఆచారము మనకు వస్తూ వుంది. ఈ ఆచారము ఎప్పుడు పోతుంది? ఉన్నటువంటి ఖాళీలను ఎప్పుడు భర్తీ చేస్తారు? బి. ఎ. పి. ఆర్ ఓ. లను నమితులలో వుంచుతారు. ఐ నో దేర్ సెంటిమెట్సు, వారి ఫంక్షన్ ఎమిటీ, ఎట్లా పనిచేస్తారో నాకు తెలుసు. రీ ఆర్గనైజేషన్ అనే పేరుతో వారి జీవితాలు నాశనం చేయకండి. అనేక సంవత్సరాల నుండీ ఆంధ్ర దేశములో యిది జరుగుతున్నది ఎప్పటివరకు ఖాళీలను భర్తీ చేస్తారనేది స్పష్టంగా చెబుతారా? ఇది కేవలం మాటల మందిరముగా మిగిలి పోతున్నది. జనము

దృష్టిలో యిది సమస్యల పరిష్కార సాధనగా కనబడడం లేదు. ఒక ప్రశ్న వచ్చి నప్పుడు ఎంత మంది అడిగారు అనేది గాకుండా ఆ సమస్య మీద వైఖరి ఏమిటి? అనేది తేలేట్లు అధ్యక్షులవారు చూడాలి. ఇది మాటల మందిరముగా మిగిలి పోతున్నట్లుగా వుంది. మంత్రిగారు స్పష్టమైన వైఖరి తెలియజేస్తే బాగుంటుందని భావిస్తున్నాను,

శ్రీ పి. రంగారెడ్డి :—మాటల మందిరముగా వుండకుండా చేతలు, చర్యలు తీసుకోడానికి ఆలోచిస్తున్నాము.

శ్రీ సి హెచ్. కాశయ్య :—ఖాళీలు ఎప్పు భర్తీ చేస్తారో స్పష్టంగా చెప్పక పోతే యిప్పుడు అర గంట ఖర్చు పెట్టింది నిరుపయోగము. దయచేసి చెప్పండి.

Sri P. Ranga Reddi:- It is very difficult to fix up time because, in view of the rules, as earlier said, we have asked for information from the Zilla Parishads. Some of them have sent and many more have to still submit and after that also that has to be screened by the Department. I promise that it will be done at the earliest possible moment. I cannot commit of a particular date.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి: — అధ్యక్ష, 11 నెలలు అయిపోయింది. యింకా కూడా చెప్పడానికి లేదంటే ఎన్ని సంవత్సరాలు తీసుకుంటారో అదైనా చెబితే బాగుంటుంది—టు ఫిలప్ ది బోక్స్స్.

Sri P. Ranga Reddy :— I promise the hon lady member that it is definitely in 1975.

9-00 a.m.

శ్రీ పి శ్రీకృష్ణ (మంగళగిరి) :—మన కాన్‌స్టిట్యూషనులో పొందుపరచిన ఆబ్జక్టీవ్సు ఉన్నాయి, పాలసీలు ఉన్నాయి. మనం డెమోక్రసి అని, ఆస్థి కార తమ్యాలను తగ్గిస్తామని చెబుతున్నాము. మన సమాచార శాఖ ఈ పొందు పరచినటు వంటి ఆబ్జక్టివ్సుకు అనుగుణంగా రేడియోలలోను, ఇతరత్రా ప్రచారం చేసే చోట ఆ ఆబ్జక్టివ్సును మరువకుండా జాగ్రత్త పరచడానికి తగినటువంటి బ్రెయిన్‌వింగు ఇవ్వ డానికి సైంటిఫిక్‌గా చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. రంగారెడ్డి :—రేడియోకు సంబంధించి మన రాష్ట్ర ప్రభుత్వం క్రింద లేదు. ఆది ఇన్‌ఫర్మేషను డిపార్టుమెంటుకు సంబంధం లేదు. We try to keep some sort of liaison, గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు చెప్పినటువంటి విషయం ఆలోచనలో ఉంది. మనకు ఈ డిమాండు ఎట్లాగా వస్తున్నది. అది వచ్చినప్పుడు గౌరవ సభ్యులు వారి సలహాలు చెప్పండి అధ్యక్ష, తమరు అనుమతిస్తే ఒక ప్రత్యేక చర్య కూడా పెట్టండి. మనకు పెలివిజను కూడా రాబోతున్నది. వీటి గురించి ఈ సభ సాకల్యంగా చర్చ చేస్తే డిపార్టుమెంటుకు ఉపయోగ పడుతుంది, ప్రజలకు ఉపయోగ పడుతుంది. ఈ డిమాండు వచ్చినప్పుడు ఆయినా వారు మంచి సూచనలు చేస్తే లేకపోతే మీరు సమయం ఇచ్చినప్పుడు చేస్తే ఆ దృక్పథంతో ముందుకు పోవడానికి అవకాశం ఉంటుంది.

MODERN EQUIPMENT TO THE GOVERNMENT GLASS FACTORY, GUDUR

133—

* 5195 Q.—Sri Nallapareddi Sreenivasulreddi:—Will the Minister for Industries be pleased to state:

(a) whether any proposal are under consideration of the Govt. to arrange modern equipment to the Govt. Glass Factory and Govt. Ceramic Factories at Gudur in Nellore district;

(b) the place from which raw material is available to these two factories;

(c) whether the Govt. are in receipt of the representations sent by the staff and labourers working in these two factories requesting enhancement of their salaries and other demands during 1974 and steps taken thereon?

(a) No Sir.

(b) Furnace Oil is obtained from M/s Indian Oil Comnany Limited, Madras, cullet is procured from various dealers in Andhra region and Madras, Silica sand from Momidi Village near Gudur and other materials like Soda ash, Potassium nitrates, etc. are obtained from big firms at Bombay and Madras.

(c) So far as the Government Ceramic Factory is concerned, there were no demands from staff and labour during 1974 for enhancement of their salaries. As regards the workers of the Government Glass Factory, the Management agreed to refer the demands relating to revision of wages, D. A. and Compensatory Allowance and payment of bonus to an arbitrator,

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఏ కి నో అని అన్నారు. 1972 లో శ్రీ వెంగళరావుగారు ఇండస్ట్రీస్ మినిస్టరుగా ఉన్నప్పుడు గూడూరులో ఉన్నటువంటి గవర్నమెంటు గ్లాస్‌ఫ్యాక్టరీని, గవర్నమెంటు సెరామిక్ ఫ్యాక్టరీని ఆయన స్వయంగా వచ్చి చూసి నేను ఎక్స్‌పర్టు కమిటిని పంపిస్తానని కమిట్ అయ్యారు. ఆ రిపోర్టు తెప్పించుకొని ఇక్కడ మోడరన్ ఎక్విప్‌మెంటు సప్లయి చేయనిదే ఇక్కడ తయారు చేసేటటువంటి వస్తువులు ఓపెన్ మార్కెట్లో కంపిట్ చేయలేకుండా ఉన్నాయి. నాణ్యాకు అయినటువంటి వస్తువులను మనం తయారు చేయలేకపోతున్నాము. అందువల్ల ఇప్పుడు నష్టం వస్తున్నది, అందు చేత మేము ఎక్స్‌పర్టు కమిటిని పంపించి మోడరన్ ఎక్విప్‌మెంటు సప్లయి చేసి ఇప్పుడు స్థానిక అవసరాలకు సరిపోయేటటువంటి వస్తువులను తయారు చేసేటట్లు చూస్తామని వాగ్దానం చేయడం జరిగింది. వారే ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యారు. ఆ ఎక్స్‌పర్టు కమిటీని వేసినట్లు ఇక్కడ సమాధానం చెప్పడం జరిగింది. ఇప్పుడు ఆ రిపోర్టు అందిందా? ఇప్పుడు ఎందుకు నో అంటున్నారు? అనాటి ఇండస్ట్రీస్ మినిస్టరే ఇప్పుడు చీఫ్ మినిస్టరు కదా? ఇప్పుడు ఎందుకు ఈ మార్పు వచ్చింది?

శ్రీ పి. బసిరెడ్డి :—మార్పు ఏమీ రాలేదు. ఇప్పుడు ఎక్స్‌పాన్షన్ ప్రపోజల్సు ఏమైనా కన్సిడరేషనులో ఉన్నాయా అంటే లేవు అన్నాము స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటు కార్పొరేషనుకు ట్రాన్స్‌ఫర్ చేసి ఎక్స్‌పాన్షన్ ప్రపోజల్సు తీసుకోవాలని ఆలోచన ఉండేది. కాని వర్కర్సు హై కోర్టులో రిట్ పిటిషన్సు వేసారు. ఈ రకంగా గవర్నమెంటు యూనిట్సు కార్పొరేషనుకు ట్రాన్స్‌ఫర్ చేయడానికి వీలులేదని హై కోర్టు తీర్పు ఇచ్చినందువల్ల ఇబ్బంది. ఇప్పుడు ఈ మేనేజిమెంటును ఏ రకంగా చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది ఈ మేనేజిమెంటు గురించి డిషిషను తీసుకున్న తరువాత expansion proposals will be taken up.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, ఇది పొడపాటు. 1972 లో శ్రీ వెంగళరావుగారు ఇండస్ట్రీస్ మినిస్టరుగా ఉన్నప్పుడు ఈ రెండు ఫ్యాక్టరీలు సందర్శించినప్పటికే వర్కర్సుకు సంబంధించి హై కోర్టునుంచి డిసిషను వచ్చివేసింది. ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటు కార్పొరేషనుకు మార్చడానికి వీలులేదని, దానిని ప్రభుత్వం ఉంచుకోవాలని అప్పటికే నిర్ణయం చేసింది. హై కోర్టు నిర్ణయించిన తరువాత వెంగళరావుగారు వాగ్దానం చేయడం జరిగింది. ఎక్స్‌పర్టు కమిటీని కూడా పంపించినట్లు శాసనసభలో చెప్పారు. ఆ ఎక్స్‌పర్టు కమిటి రిపోర్టు ఏమైనది? ఆధునికీకరణ ఏమైనది? ఆ పాత సామానే అక్కడ పెట్టుకొని మీరు మార్కెట్లో కంపీట్ చేయలేక పబ్లిక్ సెక్టారులోని ఇండస్ట్రీసుకు నష్టాలు వస్తున్నాయని రుజువు చేయడానికే ఆ రెండు ఫ్యాక్టరీలు పెట్టుకున్నారా?

Sri P. Basi Reddy:—Expansion proposals have not been given up. They are there. The Government is concerned with management. Now, the management is with the Corporation. If the management can be made over to the Corporation, it will be easy to obtain funds. For example, for one modern tunnel kill as much as Rs. 60 lakhs is required. As regards ceramic factory and as regards the Glass Factory, it is hopelessly outmoded. A large amount is required. So, if it could be transferred to Corporation funds would be available there.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—కార్పొరేషను మార్చడానికి వీలులేదని హైకోర్టు జడ్జిమెంటు ఇచ్చిన తరువాత దీనిని కార్పొరేషనునకు మార్చితే ఉపయోగముంటుందని ఆలోచించడం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ప్రభుత్వం ఎందుకు దీనిని మోడరనైజ్ చేయకూడదు? మోడరన్ ఎక్విప్‌మెంటు మీరు సప్లయి చేయవచ్చు కదా. ఇండస్ట్రీసు మినిస్టరుగా ఉన్న వ్యక్తే ఇప్పుడు చీఫ్ మినిస్టరు అయినాడు కదా. ప్రభుత్వం దృక్పథంలో ఎందుకు మార్పు వచ్చింది? ఈ వర్కర్సుకు సంబంధించి ఆర్బిట్రేషనుకు రిఫర్ చేసామని అన్నారు, ఆయన ఎవరు? ఏ వ్యక్తికి రిఫర్ చేసారు? అది ఏ స్టేజిలో ఉంది? కనీసం గూడూరుకువచ్చి అయినా వర్కర్సుకు సంబంధించిన విషయాలు విచారిస్తారా?

9.10 a.m. శ్రీ పి. బసిరెడ్డి :—ఎక్స్‌పాన్షన్ ప్రపోజల్సు వదలి పెట్టలేదు. ఫండ్సు రిఫికల్టీసువల్ల తీసుకోలేదు. జాయింటు వెంచరుగా పెట్టాలనే ఆలోచన ఉంది Expansion proposals will be taken up. Government have not given up those proposals. As regards the demands of the workers:

1) revision of scales of wages of the workers in terms of G. O. 2) payment of D. A. and City allowances as per G Os in force, payment of bonus at the rate of 8 3 % under section 10 of the Payment of Bonus Act, 1965 for the years 1971-72 and 72-73, sanction of casual leave of 10 days for the workers. At the intervention of the Labour Officer, Nellore the workers have called off the strike and joined duty on 16 3-7 pending settlement of their demands Following are the terms of the settlement which are agreed both by the management and the workers' union on behalf of the workers.

a) The management agreed to grant 10 days casual leave per year with immediate effect.

That demand has been conceded.

(b) The Management has agreed to give an adhoc increment of Rs. 3/- Rs. 5/- per month to all workers including compensation with effect from 7-10-1972.

(c) The Management agreed to pay to the workers an advance equivallent to the shortage of production made in month of July, 1974 subject to the condition that the amount equivallent to the shortage of production will be recovered in lumpsum from the pay payable in October, 1974. Shortage in production is not made good.

(d) The Management has also agreed to pay D.A., C.A. and fixed payment of bonus. The name of the Arbitrator is Sri Kursheed Yusuf.

శ్రీ ఒ. వెంకటసుబ్బయ్య (వెంకటగిరి ఎస్. సి.) :—అధ్యక్ష, ఈ రెండు ఫ్యాక్టరీలు స్థాపించిన తర్వాత ఎప్పుడైనా వాటికి లాభం వచ్చిందా ? ఎప్పటికి నష్టంతో రన్ అవుతున్నవా ? నష్టం రావటానికి కారణం ఏమిది ? ఈ రెండు ఫ్యాక్టరీలకు ప్రభుత్వంవారు ఎప్పుడైనా అర్డర్సు ఇచ్చారా ? లేదా ? ఇవ్వకపోతే కారణం ఏమిటి ?

శ్రీ పి. బసిరెడ్డి :—చాలా మోడరన్ గ్లాస్ ఫ్యాక్టరీస్ ఉత్పన్నం అవటం కారణంగా—మన గ్లాస్ ఫ్యాక్టరీకి నష్టం వచ్చింది. వాటితో కంప్లీట్ చేయటానికి—ఇది పాతది. అది 45 ఆ ప్రాంతంలో స్టార్ట్ చేయబడిన యునిట్. సిరమిక్ ఫ్యాక్టరీకి లాభాలు వస్తుఉన్నవి ; నష్టాలు వస్తుఉన్నాయి. ఈ సారి లాభం వచ్చే అవకాశం ఉంది. సిరమిక్ ఫ్యాక్టరీకి నష్టం వచ్చే కారణం ఏమిటంటే—ఎలక్ట్రిసిటి టోర్ 72 లో 4 లక్షల రు.ల అర్డర్ ఇచ్చి, తర్వాత ఎక్కడోనో బయట కొన్నారు. అందువల్ల దానికి నష్టం వచ్చింది. మళ్లీ ఇపుడు ధరలు ఎక్కువ అయిన కారణం చేత ఓల్టుప్రైసెస్ పైన ఆ ఆర్డర్ ఇపుడు ఎగ్జిక్యూట్ చేయండి అని చెబుతున్నారు. అది ఒప్పుకోవటానికి వీలులేదు. ఈ సంవత్సరం సిరమిక్ ఫ్యాక్టరీకి లాభం వచ్చే అవకాశాలు ఉన్నవి. తప్పకుండా లాభం వస్తుంది.

శ్రీ సి. వి. కె. రావు :—వర్కర్స్ వేజ్ విషయంలో డైరక్టుగా ఎగ్రిమెంటు చేసుకొవటానికి వచ్చిన ప్రతిబంధకాలు ఏమిటి ? కొన్ని అంశాలు విషయంలో ఎగ్రిమెంటు చేసుకొన్నారు. అడ్‌హాక్ ఇంక్రిమెంట్ విషయంలో ఎగ్రిమెంటు

చేసుకొన్నారు. షార్టేజ్ ఆఫ్ ప్రొడక్షన్‌కు, అడ్వాన్సు పేమెంట్ అన్నారు. షార్టేజ్ అఫ్ ప్రొడక్షన్‌అంటే—మోడరనైజేషన్‌వల్ల ప్రొడక్షన్ ఇంక్రీజ్ అవుతుంది. దానికి వర్కర్స్‌ను ఎట్లా రెస్పాన్స్‌బులిటీ చేయదలచుకొన్నారు ? ట్రిబ్యునల్ ఎడ్‌జుడికేషన్ కాకుండా నరాసరి వర్కర్స్‌తో చర్చించి ఇండస్ట్రీస్ మినిస్టర్‌గారు వారి పేజ్ ఇంక్రిమెంట్ చేస్తారా ? లేదా ?

శ్రీ పి. బసిరెడ్డి :—నేను స్వయంగా వెళ్ళదలచుకొన్నాను. గౌరవ సభ్యుల సూచన ప్రకారం నేను అక్కడకు వెళ్లి అది త్వరగా పరిష్కారం చేసి దీనికి ఏ రకంగా ఇంప్రూవ్ చేయాలనేది కూడ ఆలోచన చేస్తున్నాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—గవర్నమెంట్ ఏ ఫ్యాక్టరీ తీసుకొన్నప్పటికీ అది లాభంతో నడవదు. ఆ ఫ్యాక్టరీకి లాస్ వస్తుంది. ఆ మెషినరీ అమ్మకోవాలని చూస్తూ ఉంటారు. ప్రయివేట్ మేనేజ్‌మెంట్ వారు వాటిని బాగా నడిపిస్తూ ఉంటారు. వారు బాగా డబ్బులు సంపాదిస్తూ ఉంటారు. అక్కడ లేబర్‌కు కష్టం ఉండదు. అది గవర్నమెంట్ ఫ్యాక్టరీ అయినప్పుడు—గవర్నమెంట్ దానిని మోడరనైజ్ చేయకుండా పోవటానికి కారణం ఏమిటి ? ఈ ఫ్యాక్టరీస్ ఎందుకు కుంటుపడి పోతున్నాయి ?

శ్రీ పి. బసిరెడ్డి :—గవర్నమెంట్ కంపినీలు సరిగా పనిచేయటంలేదు అన్నది యదార్థము కాదు. 1974–75లో మన స్టేట్‌లోఉన్న అన్ని గవర్నమెంట్ కంపినీలు లాభం పొందినవి. ఇవి పాతవి ; అవుట్ మోడెడ్. మోడరన్ ఎక్విప్‌మెంట్ చేస్తే తప్ప లాభం పొందేదానికి అవకాశం లేదు. మోడరన్ ఎక్విప్‌మెంట్ సప్లయి చేసేదానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ప్రయివేట్ వారు ఎక్కువ లాభం పొందుతారు అంటే—వర్కర్స్‌కు పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌లో ఇచ్చినట్లు—వీరు వర్కర్స్‌కు సరిగా సౌకర్యాలు ఇవ్వరు. అందువల్ల, ఇంకా కొన్ని కారణాలవల్ల వారు ఎక్కువ లాభం పొందటానికి అవకాశం ఉంది.

ABOLITION OF ONE JOB FOR ONE FAMILY' SCHEME

134—

*5630 Q.—Smt. J. Eshwari Bai:—Will the Minister for Labour be pleased to state:

(a) whether it is a fact that one job for one family scheme has been abolished; and

(b) if so, the reasons therefor?

*The Minister for Labour (Sri T. Anjaiah):—(a) Yes Sir.

(b) There have been several complaints that the Certificate produced by the candidates as required under the scheme are spurious. There is no machinery with the Employment Exchanges to check the authenticity of certificates. The Government of India have also made it clear that the scheme should not apply to the vacancise notified by

the Central Government establishments and the Central Public Sector Undertakings. On the whole, there has been a thorough dis-satisfaction about the working of the Scheme apart from the legality of the scheme being in doubt

The Government after considering all aspects of the matter directed that the scheme of 'One Job for One Family' be withdrawn allowing the Employment Exchanges to sponsor the candidates in accordance with the normal rules in force.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (ఆమలాపురం) :—అధ్యక్ష, మంత్రిగారు మొదటి ప్రశ్నకు "నో" అన్నారు. విశాఖపట్నం ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్‌లో ఇంకా "వన్ మేన్ ఇన్ ఫేమిలీ" అన్నది కన్‌సిడర్ చేస్తున్నారు చాలామంది దానికొరకు సర్టిఫికెట్ పట్టుకొని వెళ్ళి ఇవ్వటం జరుగుతున్నది. అది వెరిఫై చేయిస్తారా ?

శ్రీ టి. అంజయ్య :—మేము మాత్రం 1-7-74 లో విత్‌డ్రా చేసుకొన్నాము.

శ్రీ ఎం. ఓంకార్ :—ఎలుకలు ఉన్నవి అని ఇంటికి నిప్పు పెట్టుకొంటే ఎట్లా ? కొన్ని మోసాలు జరుగుతున్నాయి అని అనలు యీ స్కీమ్ రద్దు చేయటం తప్పు ఇప్పటికైనా గమనించి ఆ స్కీమును తిరిగి ప్రవేశపెడతారా ? ఇంత వరకు ఎంతమందిని ఆ రకంగా మోసం చేసినవారిని పెట్టుకొన్నారు ? ఆ రకంగా మోసం చేసి సర్టిఫికెట్స్ తీసుకువచ్చి ఎంతమంది ఉద్యోగాలు పొందినట్లు మీ దృష్టికి వచ్చింది ? ప్రభుత్వం ఏ స్కీమ్ పెట్టినా, సిఫార్సులు ఉన్నవారికే, లంచాలు ఇచ్చుకొన్నవారికే ఉద్యోగాలు దొరుకుతున్నాయి. నిజమైన ఆర్హతలు కలిగినవారికి దొరకటంలేదన్నది వాస్తవము కాదా ?

శ్రీ టి. అంజయ్య :—ఈ స్కీమ్ బోగసు అని నేను చెప్పలేదు సర్టిఫికెట్స్ ఇచ్చిన పెద్ద పెద్ద ఆఫీసర్స్‌ను మీరు ఆ సర్టిఫికెట్స్ ఇచ్చారా అని వారిని అడిగితే ఆ సర్టిఫికెట్స్ మావి కాదని చెబుతున్నారు. ఈ విధంగా ఉన్నప్పుడు—అవి చెక్ చేయాలంటే అందుకు స్టాఫ్ కావాలి. ఆ స్టాఫ్ కావాలంటే 25 లక్షల రూ.ల అవసరం ఉంటుంది. It is very difficult to check the secheme. That is why, we have withdrawn it. 9.20.a.m

Sri S. Jaipal Reddy :—Sir, in the Land Reforms Act, we have given a definition to the "Family". What is the definition of the family by the Government under this scheme?

(2) Whether this scheme, though abolished now, was then in conformity with the provisions of the Constitution ?

శ్రీ టి. అంజయ్య :—గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు ఎన్నో ఉత్తరాలు వ్రాశారు. ఇది కాన్‌స్టిట్యూషన్‌కు వ్యతిరేకంగా ఉంది, ఇది విత్‌డ్రా చేసుకోండి, కనీసం పెండ్రల్ అండర్‌టేకింగ్స్‌లో అయినా అప్లయి చేయవద్దు అని చెప్పారు.

Sri S. Jaipal Reddy (Kalvakurthi) :—I wanted for the definition of the Family.

Mr. Speaker :—No definition.

Sri S. Jaipal Reddy :—When they had thought of the scheme, they should also have thought of the definition of 'family'; otherwise, it is very difficult to know which is bogus and which is not.

Mr. Speaker :—Is there any definition ?

Sri T. Anjaiah :—Family means, husband, wife, children, sisters, brothers.... .

శ్రీ సి. పీటర్‌పాల్ :—ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజ్‌లో ఒకే క్వాలిఫికేషన్‌తో, ఒకే మార్కులతో దగ్గర దగ్గర పాస్ అయినవారు యావరేజ్ కాండిడేట్స్ ఉంటారు సెకండ్ క్లాస్, ఫస్టు క్లాస్‌వారు కూడ ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజ్‌లో రిజిస్టర్ చేస్తారు. పంపించేటప్పుడు జూనియర్స్‌ను కూడ కలిపి పంపుతున్నారు. ఎంప్లాయర్స్ తమ యిష్టం వచ్చినవారిని ఫేవరిటిజమ్ చూపించి రిక్రూట్ చేసుకుంటున్నారు. ఎకడమిక్ క్వాలిఫిక్షన్స్ క్రైటీరియాగా తీసుకొని సీనియారిటి ఆఫ్ రిజిస్ట్రేషన్ క్రైటీరియాగా తీసుకొని అప్పాయింట్‌మెంట్ యిచ్చే పద్ధతి అన్ని ఫ్యాక్టరీలలో గాని, పరిశ్రమలలో గాని, గవర్నమెంటులో గాని, పొందుపరుస్తారా ?

శ్రీ టి. అంజయ్య :—ఇప్పుడు ఉన్న ప్రొసీజర్ సీనియారిటి ప్రకారం స్పాన్సర్ చేయాలని అన్నాము. డిస్ట్రిక్టు లెవెల్ కమిటీలో ఎమ్ ఎల్.ఎ.స్‌ను ఎమ్ ఎల్ సి స్‌ను వేస్తున్నాము. మా నోటీసుకు వచ్చిన తరువాత కొంతమంది ఆఫీసర్స్‌పై యాక్షన్ తీసుకొన్నాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—సెంట్రల్ గవర్నమెంట్ చెప్పింది, విత్‌డ్రా చేసుకొన్నాము. కాన్‌స్టిట్యూషన్‌లో ఉన్నది అంటున్నారు ఇది స్టేట్ గవర్నమెంట్‌ది. కాన్‌స్టిట్యూషన్ ఏమి యున్నది చదివి చెపుతారా ? విత్‌డ్రా చేసుకోడానికి కారణాలు ఏమిటి ? బోగస్ సర్టిఫికెట్స్ అంటున్నారు. వారికి పని యిచ్చినారు. వారు చేస్తున్నారు. ఫామిలికి ఒక జాబ్ యిచ్చేటప్పుడు బోగస్ అనేది ఏమి యున్నది.

Sri T. Anjaiah :—The Employment Exchanges are covered by Central Act and not State Act. సెంట్రల్ గవర్నమెంట్ అండర్ టేకింగ్ లోపల అప్లయి చేయాలని చెప్పారు. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ వగైరా సెంట్రల్ ప్రాజెక్టు. స్టేట్ ప్రాజెక్టు ఉన్నాయి. కాన్‌స్టిట్యూషనల్‌గా వీలు కాదు అని చెప్పారు. గవర్నమెంట్ కూడ లీగల్‌గా ఎగ్జామిన్ చేయించారు. ఈ స్కీమ్ గురించి మేము పూర్తిగా వ్యతిరేకంగా లేము. కాని స్టాఫ్ కూడ అవసరం. వరంగల్, విశాఖపట్నం, హైదరాబాద్ సిటీలలో వారు యిచ్చిన ఎస్టిమేట్స్‌కు 7 లక్షలు కావాలని. మొత్తం డిస్ట్రిక్ట్సులో పెట్టాలంటే 25 లక్షలు కావాలనిఅన్నారు. ఇంతవరకుదాకా వన్ ఫామిలి వన్ జాబ్ 1974 వరకు 81,000 అడ్‌మిట్ చేశాము. వై జాగ్—2,745 ఉద్యోగాలు, వరంగల్—211,0 ఉద్యోగాలు, హైదరాబాద్—4,370 ఉద్యోగాలు వచ్చాయి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—స్టాఫ్ లేదంటారు, మీ దగ్గర స్టాఫ్ పెట్టుకొనే గదా స్కీమ్ చేశారు ? ఆ స్టాఫ్ తీసి వేశారా ? పనులు ఏమి చేశారు. అది కావాలి.

కాన్‌స్టిట్యూషన్ లేదు అంటున్నారు అ కాన్‌స్టిట్యూషన్ కాపి పెట్టండి. దీనిని మళ్లీ మొదటి నుండి రా? సెంట్రల్ సెక్టార్‌తో సంబంధం లేదు. స్టేట్ సెక్టార్‌లో పెట్టవచ్చు.

శ్రీ టి. అంజయ్య :—ఏ స్టేట్‌లో కూడ ఈ స్కీమ్ లేదు. ఏదైనా ఉంటే లేబర్ మినిస్టర్స్ కాన్‌ఫరెన్స్‌లో మాట్లాడుతాను స్కీమ్ ఎగెనిస్టగా లేదని చెపుతున్నాను It is governed by Central Act. There is difficulty.

శ్రీ సి. దాస్ (సత్యవీడు) :—ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజి ఆఫీసులో జరిగేటువంటి అన్యాయం అది ఏదో పై నుంచి క్రిందికి, క్రింద నుంచి పైకి పోతుంది నాన్ అఫిషియర్ మెంబర్స్‌గా ఎమ్. ఎల్. ఏస్‌ను వేసినారు అన్నారు. సంవత్సరం క్రిందట ఒక కమ్యూనికేషన్ వచ్చినది. ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజ్ సభ్యుడిగా— ఇంతవరకు ఫంక్షన్ చేయడం లేదు. ఫంక్షన్ అయ్యేటట్లుగా చూస్తారా?

శ్రీ టి. అంజయ్య : —నెక్స్టు మంత్ నుంచి తప్పకుండా యివన్నీ కమిటిలు వస్తున్నాయి. వీటన్నీ ఫంక్షన్ అయ్యేటట్లుగా చూస్తాము.

శ్రీ సి. వి. కె రావు :—ఎన్ జాబ్ వన్ ఫామిలి ఉద్దేశ్యం చాల మంచిది. ఈ స్కీమును విడిచి పెట్టడం మంచిది కాదు. బహుశా దీనిని విడిచిపెట్టి అంతకు ముందు ఎవరైనా తీసుకుపోచ్చారు కాబట్టి యిది ఉండాలా లేదా అనేది మనస్సులో ఉంచే అది పెట్టుకోకుండా ఈ స్కీమును అమలు పెట్టడానికి చూడమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కనీసం శాసనసభ్యులతో చర్చించి ఈ స్కీమును అమలులో పెట్టడానికి పూనుకుంటారా?

Sri T. Anjaiah : —Sir, I am prepared to meet the Member and discuss with him-

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి (వాయిల్‌పాడు) :—వన్ జాబ్ ఫర్ వన్ ఫామిలి అనేది పీటీస్‌కే పరిమితం అయి ఉన్నదా? రాయలసీమ జిల్లాలో కూడ ఉద్యోగాలు యివ్వడం జరిగిందా? ఇచ్చి ఉంటే ఎన్ని వేల ఉద్యోగాలు యిచ్చారు?

శ్రీ టి. అంజయ్య :—వరంగల్, హైదరాబాద్, విశాఖపట్టణంలో పెట్టాము. రాయలసీమకు ఎక్స్‌టెండ్ చేయలేదు. అది ఏక్ట్రా చేసుకుంటున్నాము.

PURCHASE OF HUME PIPES BY THE WARANGAL Z.P.

135—

*4886 Q.—Sarvasri Santosh Chakravarthi (Mulug) and Kasani Narayana (Jangaom):—Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether there is an Anti-Corruption Enquiry going on for the purchase of hume pipes in Warangal district from out of Zilla Parishad funds;

(b) if so, the stage of enquiry;

(c) whether any responsibility has been fixed against any officer; and

(d) if so, the names of the officers involved in the case?

The Minister for Panchayati Raj (Sri L. Lakshmana Das) :—

(a) Yes, Sir.

(b) Enquiry is in progress.

(c) and (d) As the enquiry is under progress. It is not possible to fix responsibility against any officers at this stage.

శ్రీ సి. హెచ్ కాశయ్య :—దీనిమీద కంప్లయింట్ ఎప్పుడు వచ్చినది? కంప్లయింట్‌లో ఉన్న అంశాలు ఏమిటి? ఎన్ని మాసాలుగా ఎంక్వయిరిలో ఉన్నది. ఈ ఎంక్వయిరి ఎంత తొందరగా పూర్తి చేస్తారు? ఏమి యాక్షన్ తీసుకోదలచుకొన్నారు?

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—ఈ కంప్లయింట్ 1973 లో వచ్చినది. డిప్యూటి సెక్రటరిగా ఉన్న ఆయనను ఎంక్వయిరీకి పంపించడం జరిగింది. ఎంక్వయిరి చేస్తే ప్రైమఫేసియా కేస్ ఉన్నది కాబట్టి సి. బి. ఐ.కి పంపించడం మంచిదని చెప్పడం వల్ల సి. బి. ఐ.కి పంపించడం జరిగింది.

శ్రీ ఎమ్. ఓంకార్:—ప్రైమ ఫేసియా ఉన్నది అని వారు ఎప్పుడు ఎస్టాబ్లిష్ చేశారు. ప్రైమ ఫేసియా ఉన్నదని ఎస్టాబ్లిష్ చేసినప్పుడు ప్రధానమైన ఆరోపణలు ఏవి అని వారు తేల్చారు? సి.బి.ఐ.కి పంపి ఎంతకాలం ఆయింది?

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—సి.బి.ఐ. ఎంక్వయిరికి 22-5-73 న పంపించడం జరిగింది?

9-30 a.m.

శ్రీ యం. ఓంకార్ :—ప్రైమాఫేసి వుందన్నారు. నేనడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేదు, ఆరోపణలు ఏమిటి?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ఆరోపణలు ఏమిటంటే—వరంగల్లు నుంచి సిమెంటు పైప్స్ సప్లయ్ చేయడానికని—నార్మల్‌గావున్న రేటు రూ. 4 మైలుకు, వుంటే. ఇందులో రూ. 5 లు యిచ్చారని ఒక చార్జి. ఆ కారణంచేత డెప్యూటీ సెక్రటరి ఎంక్వయిరీ చేసి, ఆయనకు కాస్త డౌట్ కలగడంవలన సి. బి. ఐకి పంపించడం జరిగింది.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—కంప్లెయింట్ 73 లో, ప్రైమా ఫేసి కేసు వున్నదని కూడా ఎస్టాబ్లిషు అయింది. '73 లోనే. ఇప్పటికి రెండు సంవత్సరాలైంది. దీనికి కైము లేదా? కేవలం ట్రాన్స్‌ఫోర్టులో డిఫరెన్సే కాదు, మెటీరియల్ బాగోగుల గురించి కూడా పరిశీలన చేశారా?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ఈ పర్టిక్యులర్ కేసులో కంప్లెయింట్ ట్రాన్స్ పోర్టు గురించే. ఈ విషయమై సి. బి. ఐని అడిగాము—ఎంతకాలం పడుతుందని. రెండు మూడు మాసాలలో రిపోర్టు యిస్తామన్నారు.

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు-2) :—అసలు కొచ్చెన్‌లోనే—సి. డి. క్లియర్‌గా వుంది. ఏ అధికారిపైన అయినా బాధ్యత నిర్ణయించ బడిందా; ఆ కేసులో

సంబంధంగల అధికారుల పేర్లేమిటి ? ప్రైమాఫేసిగా వుంది కేసు, ప్రూవ్ అయింది అన్నారు ఎవరిపై యీ ప్రైమాఫేసి కేసు ప్రూవ్ అయింది ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ఇది జిల్లా పరిషత్తు, ఆర్ అండ్ బి ఇంజనీర్సు కాంట్రాక్టు చేశారు. ఆ కంపెనీలతో ప్రొడక్షన్ కంపెనీయే యీ ట్రాన్స్‌పోర్టు కూడా చేయడం జరగడంవలన వారికి అనుమానం లిగి—యీ ఇద్దరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు పైన—వీరికి ఏమైనా లాలూచీ వున్నదేమో, యింకేవిధంగానయినా పెడుతున్నారేమో నని, డిపెయిల్స్ ఆయన యివ్వకుండా సి. బి ఐకి పంపించారు

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ఆ అధికారుల పేర్లేమిటి ? అని ప్రశ్న. అది మెయిన్ క్వశ్చన్‌లోనే వుంది.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ఏ అధికారిపైన అయినా బాధ్యత ఏదేని నిర్ణయించబడినదా ? అని అడిగారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ ఆఫ్ ఆర్. అండ్ బి పంచాయితీ రాజ్ డిపార్టుమెంట్.

Sri A. Sriramulu :—This is the way the Ministers are answering. The question is very specific i. e, names of officers. And now the minister is searching for papers in the file.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—నేమ్స్ వారు యివ్వలేదు. నేను రేపు తెప్పిస్తాను.

Sri A. Sriramulu :—This is carelessness.

Mr. Speaker :—What the Minister says is that as the enquiry is in progress it is not possible to fix responsibility against any officers at this stage. Is it possible to give names of the officers involved ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—వారు ఎంక్వయిరీ రిపోర్టులో కూడా ఇద్దరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు అని చెప్పారు. కావాలంటే నేమ్స్ రేపు మార్నింగ్ యిస్తాను. ఇప్పటికి ఎవరిపైనా వారు రెస్పాన్సిబిలిటీ ఫిక్స్ చెయ్యలేదు.

శ్రీ మహమ్మద్ రజబలి (ఖమ్మం) :—ఈ విచారణ కాలంలో వారిపైన యింకా ఏమైనా ఇలాంటి ఆరోపణలు వచ్చాయా ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—అసలు విచారణసంగతి ఏమిటంటే—రూ.ం బొప్పన మైలుకు పుచ్చుకోవడం కొరకు వరంగల్లు నుంచి యిస్తామన్న పరుకు—విజయవాడలో కూడా యింకో కంపెనీ వుంది—దానినుంచి సప్లయ్ చేస్తున్నారేమో—విజయవాడ నుంచి డిపెన్స్ తక్కువ—ఆ విషయమై హెచ్చుగా ప్రైస్ చేశారు.

శ్రీ మహమ్మద్ రజబలి :—వారిపై యీ విచారణకాలంలో యింకా ఏమైనా ఆరోపణలు, మిస్‌ప్రొపియేషన్‌గాని యితరత్రా చేసినట్లు. వచ్చాయా ? దానికి మంత్రిగారు జవాబు చెప్పాలి, పేర్లు చెప్పకపోవడానికిగల కారణం కూడా అదే ఎందుకంటే వీరిపైన యీ విచారణకాలంలో మరల కొంత మెటీరియల్ మిస్‌ప్రొపియేట్ చేసినట్లు, కొంత డబ్బు దుర్వినియోగం చేసినట్లుగా వున్నది. అందుకని పేర్లు ఎవాయిడ్ చేయడానికి అది కూడా కారణమేమోఅనే వుద్దేశంతో యీ ప్రశ్న వేస్తున్నాను.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ఈ విచారణ అంతా సి.బి.ఐ జరిపిస్తున్నది.

Sri S Jaipal Reddy:—The Minister is confusing Anti-Corruption Bureau with Central Bureau of Investigation. Is this due to unpreparedness or ignorance.

Sri L. Lakhamana Dass:—This is entrusted to Anti-Corruption Bureau.

Sri S. Jaipal Reddy:—But the Minister has been referring to C. B. I.

Mr. Speaker.—It is an error.

శ్రీ వి. శ్రీకృష్ణ:—గౌరవసభ్యులు ఒక స్పెసిఫిక్ కొశ్చెన్ వేశారు; యిదే ఆఫీసర్స్ పైన విచారణకాలంలో తిరిగి మళ్లీ ఆరోపణలేమైనా వచ్చాయా? దానికి మౌనంవహించడంకాదు, సమాధానం చెప్పాలి.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:—ఇక్కడికేమీ రాలేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—ఈ కొశ్చెన్ వేసి దాదాపు సంవత్సరం అయింది కొశ్చెన్‌లో డి.లో క్లియర్‌గా అడగడంజరిగింది. 'If so the names of the officers involved in the case.' Without information how can he come here. ఇంకొకటి—ఆ ఆఫీసర్సును యింకా అలాగే కంటున్యూ చేస్తున్నారా? ఆ కాంట్రాక్టర్సు ఎవరు?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు—కొశ్చెన్‌లో—సిలో ఆరెస్పాన్సిబిలిటీ ఫిక్స్ చేశారా? అని అడిగారు. రెస్పాన్సిబిలిటీ ఫిక్స్ చేయనప్పుడు, ఆ తరువాత, ఇంక పేర్లు ఎట్లా వస్తాయి?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—వారు ఇంకా పని చేస్తున్నారా?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:—వారింకా పని చేస్తున్నారు

Sri A. Sreeramulu:—After preliminary enquiry, Government or the Department must have come to certain tentative conclusions in regard to responsibility. Without doing that can it be referred in such a routine fashion to the A. C. B. It is only after a thorough preliminary enquiry at the Department level and after the Government came to the conclusion that itis a fit case to be investigated into by the A.C.B. that it has been referred to the A. C. B. What is the good of the Minister telling us – "because responsibility has not been fixed I am not prepared to give the names". This is evasive.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:—నేను ఆ విషయం మనవి చేస్తాను. The total cost of the material purchased from the company and the transport charges paid to the same company during the period 1972-73. Cost of the material is Rs. 90,000 and transfort charges are Rs. 23,000. ఈ ఎంక్వయిరీ రిపోర్టులో యీ ఆఫీసర్సుపై చార్జెస్ ఏమీ ఆయన స్పెసిఫిక్‌గా చెప్పకుండా ఆయన డౌట్ మాత్రం ఎక్స్‌ప్రెస్ చేస్తూ—విజయవాడలో కూడ యింకొక కంపెనీ వుంది. మైలుకు యింత హెచ్చుగా యివ్వడంవల్ల, విజయవాడ నుంచి

తీసుకొచ్చి ఖమ్మం, నల్గొండలకు—డిస్టెన్స్ దగ్గర, ఆ విధంగా యిస్తున్నారు కాబట్టి ఆ విషయంలో ఎంక్వయిరీ చేస్తే మంచిది అనడంవల్ల ఎ. సి. బి కి పంపించడం జరిగింది తప్ప వేరే చార్జెస్ ఏమీ చెప్పలేదు.

Sri A. Sreeramulu —What are the findings in the preliminary enquiry. The Enquiry Officer must have come to certain findings. It may not be in respect of individuals but in respect of issues. There must be tentative findings. 9-40 a. m

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:—ఇప్పుడు నేను చెప్పినవే ఫైండింగ్సు. విజయవాడ నుంచి కూడా ట్రాన్సఫరు చేసి తక్కువ దూరంలోనే హెచ్చు సొమ్ము యిచ్చుకొంటున్నారని దొంగ కలిగి ఎంక్వయిరీ చేయమన్నారు.

శ్రీ ఎ. శ్రీరాములు:—ఎవరు అలా యిచ్చుకొంటున్నారని అనుమానం ఎచ్చింది?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:—అన్నపూర్ణ హ్యాండ్ ఫైవ్స్ కంపెనీకి యిచ్చారు. ట్రాన్సపోర్టుద్వారా ఆన్ ది స్పాట్‌కు తీసుకు రావడానికి పెండర్సు కాల్ ఫర్ చేశారు తక్కువ పెండరు వేసినవారికే యిచ్చారు.

శ్రీ వంకా సత్యనారాయణ:—ఇద్దరు ఇంజనీర్సు కలసి విజయవాడ — దగ్గర నుండి తీసుకువచ్చి దూరం నుంచి తెచ్చినట్లు ట్రాన్సపోర్టు ఛార్జస్ డ్రా చేశారు. ఆ కమీషను డ్రా చేయడంలో యీ కంపెనీ యాజమాన్యమూ, యీ ఇంజనీర్సూ కుమ్మక్కు ఆయ్యారు. ఈ విషయం ప్రైమా ఫేసీ క్లించింగ్‌గా ప్రూవ్ అయినది. ఈ ఇద్దరు ఎక్జిక్యూటివ్ ఇంజనీర్సునూ సస్పెండు చేయకుండా ఎందుచేత యింతకాలం నుంచి తాత్సారం చేస్తున్నారు? ఇప్పటికైనా యిందులో యిన్వాల్వ్ అయిన ఆఫీసర్సు యిద్దరినీ సస్పెన్షన్‌లో పెట్టి ఎంక్వయిరీ చేయిస్తారా?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :— ఒకటి రెండు మాసాల్లో రిపోర్టు యిస్తామన్నారు ఎవరిమీదనైనా రెస్పాన్సిబిలిటీ ఫిక్సు చేస్తే ప్రభుత్వం తప్పకుండా చర్య తీసుకుంటుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ:—ప్రిలిమినరీగా ప్రైమా ఫేసీ కేసు ఎస్టాబ్లిష్ అయింది యీ కేసులో ఈ ఆఫీసరుమీద కేసు వుండబట్టి ఎ. సి. బి. కి. రిఫర్ చేశారుకదా. ఎ. సి. బి కి. రిఫర్ చేసిన తరువాత ఆ ఆఫీసరును ట్రాన్సఫరు చేయకుండా సస్పెండు చేయకుండా ఎంక్వయిరీ ఎందుకు కంటిన్యూ చేస్తున్నారనే ప్రశ్నకు వారు సమాధానం చెప్పడం లేదు,

Mr. Speaker :—The answer is that there is no Prima facie case against anybody so far.

Sri V. Srikrishna:—Then why is it referred to the A. C. B. Are they going to blackmail the officers if there is no prima facie case.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :— ఈ ట్రాన్సపోర్టు ఛార్జస్ విషయంలో వచ్చింది. దగ్గర డిస్టెన్సు నుంచి తీసుకువచ్చి హెచ్చు మొత్తాన్ని యీ కంపెనీ తీసుకొంటున్నదా లేదా అనే విషయం గురించి ఎ. సి. బి. కి పంపించడం జరిగింది. ఆ రిపోర్టు వచ్చిన వెంటనే ఎవరైనా యిన్వాల్వ్ అయిన ఉద్యోగస్థులు వుంటే తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్ వెంకటరత్నం :—ఈ ప్రశ్న వెళ్లిన తరువాత దీనికి సమాధానంగా మంత్రిగారు చెప్పిన సమాచారానికి విరుద్ధంగా యిప్పుడు మేము అడిగిన దానికి సమాధానం చెబుతున్నారు వారి సమాధానంలో డెప్యూటీ సెక్రటరీని పంపించాము విచారణ చేస్తారు ప్రైమా ఫేసీ కేసు వున్నది కాబట్టి ఎ. సి బి. కి పంపించామన్నారు. విచారణలో వున్నది కాబట్టి పేర్లు చెప్పడానికి లేదని చెప్పారు. ఇప్పుడు మేమడిగిన వాటికి సమాధానంగా ఎవరి మీదా రెస్పాన్సిబిలిటీ ఫిక్సు కాలేదు. కాబట్టి అధికారులను గురించి యిక్కడ చెప్పడం సాధ్యంకాదు అంటున్నారు. పరస్పర విరుద్ధమైన సమాధానాలు వారు చెబుతున్నారు. ఇందులో ఏది సరైన సమాచారం అవుతుంది?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—మొదట చెప్పిన సమాధానం యిప్పుడు చెబుతున్న సమాధానం కూడా ఒక్కటే. విరుద్ధమేమీ లేదు.

POSTPONEMENT OF QUESTION NO. 136 (5034)

136 (5036) Q *Sri P. Ranga Reddy :—I have made a request to you and I would like to make a request to the hon. Members who tabled this question to permit for the postponement of this question as I would like to send you a revised answer. I am not myself personally satisfied with the answer and the information given to me. I hope the hon. Members and the House would agree for postponement as requested by me.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—నేను యీ ప్రశ్న ఆగస్టు నెలలో పంపించాను. దాదాపు 6-7 నెలలు అయిపోయింది. 6-7 నెలల తరువాత కూడా మంత్రిగారికి సంతృప్తికరమైన సమాచారం డిపార్టుమెంటు నుంచి రావడం లేదంటే ఎట్లా? ఈ ప్రశ్న కూడా—ఒక ప్రత్యేకమైన, విచిత్రమైన ప్రశ్న. ఆరు నెలలయిన తరువాత కూడా సమాచారం అందలేదంటే—పది పదిహేను రోజులనాడే మీకూ, లెజిస్లేచరు సెక్రటేరియటుకు సమాచారం అందివుండవచ్చు. మంత్రిగారికి కూడా సమాచారం అందివుండవచ్చు. సమాచారం సరిగా లేదంటే మంత్రిగారు ఆ డిపార్టుమెంటును ఆదేశించి వెంటనే తెప్పించుకొని వుండవచ్చు. మంత్రిగారు నిన్న, మొన్న టెలిఫోను ద్వారా అయినా వైజాగు నుంచి గానీ, స్థానికంగా వున్న కార్యాలయాల నుంచి గానీ సమాచారం మెసేజి ద్వారా తెప్పించుకొని వుండవచ్చు. అధ్యక్షా, ఇది న్యాయమని మీరు అనుకుంటే వాయిదా వేయండి. మా సంగతి తరువాత చూద్దాము. ఈనాడు—మూడు ప్రశ్నలు వాయిదా వేయమని కోరివున్నారు. షార్టు నోటీసు క్వశ్చను పోస్టుపోన్ చేయమన్నారు, నిన్ననే మీ దగ్గరకు వచ్చింది, నేను ఒప్పుకొన్నాను. ఈనాడు ఆర్థిక మంత్రిగారు, యింకొక కొంచెం సేపట్లో రెవిన్యూ మంత్రిగారు క్వశ్చను వాయిదా వేయమని యీ సభ ముందుకు రాబోతున్నారు. ఇన్నిటికీ యిట్లా వాయిదా లిస్తూపోతూ వుంటూరా? ఇది ఎంతవరకు సమంజసంగా వుంటుందని మంత్రిగారిని అడుగుతున్నాను.

Mr. Speaker :—I have not postponed. The question is before the House.

Sri P. Ranga Reddy :—I may explain the position. It is true that this question was tabled much earlier before I took over this Housing portfolio to which this question relates. It is also not correct

that the department sent this answer 15 days earlier. Actually I saw this answer yesterday after I left this House at about 2 p. m. Then I went through the answer and the information supplied for supplementaries. I was not satisfied and as the hon. Member has rightly put it this question relates to a matter which has passed through nearly 10 long years. Therefore I had necessarily to secure lot of information and in fact I am assuring you and this House, I have tried till late in the night to get in touch with Visakhapatnam and secure the information that I wanted but I could not get it. Therefore I am making this plea. If still hon. Members want that I should answer this question, I am prepared with the information that I have.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— దీనిని వాయిదా వేయడానికి నాకు అభ్యంతరం లేదు. ఒప్పుకుంటాను. కానీ ఆ డిపార్టుమెంటు బాధ్యతారహితంగా వ్యవహరించిందా లేదా —మంత్రిగారు దానిని ఎడ్మిట్ చేయాలంటున్నాను. నిన్న సాయంత్రమే వారికి సమాచారం యిచ్చి వారు యీ ఉదయం యిక్కడ ఆన్సరు చేయాలంటే ఎట్లా ? డిపార్టుమెంటు వారి కంట్రోలులో వున్నదా లేదా ? ఉంటే, ఆ డిపార్టుమెంటు మీద ఏమి యాక్షను తీసుకున్నారు ? నిన్న సాయంత్రమే సమాచారం యివ్వడమనేది బాధ్యతారహితం కాదా ? ఏమి యాక్షను తీసుకుంటారో చెప్పాలి వారు. దీనిని వాయిదా వేయండి, వారం రోజుల తరువాతనైనా ఆన్సరు చేయండి, నేను ఒప్పుకుంటాను. కానీ యిది బాధ్యతారహితంగా జరిగినదా లేదా ? మంత్రిగారు ఎడ్మిట్ చేస్తారా లేదా ? డిపార్టుమెంటులో —బాధ్యులైన ఆఫీసరుల మీద ఏమి యాక్షను తీసుకుంటారు ? మాకు పూర్తి సమాచారం కావాలి.

Sir, the first reason which I state is, now that the Warangal Regional Engineering College is being made an associate college, this University is being shifted to Warangal for want of place. I have been a keen student of the problem of education. This is the first example of this kind. Here is the University which is shifting its location for want of shed building. This is a caricature and a farce of University. This is a farce of University for two reasons. It has no building; it has no colleges worth the name. All the Engineering Colleges are affiliated to the respective Universities. The only two Engineering Colleges, that is Nagarjunasagar Engineering College and Warangal Engineering College are affiliated to this University.

Secondly, this is a parody of a University for the reason, it has no funds of its own worth the name. When we raised this question, the Government there assured that sufficient funds would be made available.

Let me now deal with the Statement of Objects and Reasons. If this logic is to be accepted, all the Engineering Colleges should be shifted to Hyderabad city because it is one place which has a vast industrial complex in and around Hyderabad City. Therefore all the Engineering Colleges should be located in Hyderabad City. We do not know why this University is again rejected out of it. These people are just taking it around the world for mere shelter.

Thirdly, the possibility of obtaining facilities required from the local Engineering Colleges. Here is a full-fledged Technological University which is anxious to acquire facilities from an Engineering College. You can really appreciate the ridiculous and ludicrous nature of this Institution when we consider the aspect of a University taking facilities from an Engineering College. Therefore, I am opposed squarely to this proposal for shifting of location of the University headquarters from Warangal to Hyderabad. My Hon'ble friend Mr. N. Srinivasul Reddy has rightly pointed out that this will be a 4th University to set up in the Hyderabad City.

Too much of centralisation and concentration of educational facilities in the capital city is not going to be healthy from the view point of the balanced economic development of the people of the State. It is also on this ground that we should base the shifting of location from Warangal to Hyderabad City.

Lastly Sir, I would like to urge upon the present Minister for
4-40 p.m. Technical Education to see that adequate funds are provided to this University. Otherwise it is not too late to wind up this University and forget the whole thing as a bad dream. I hope the Minister for Technical Education would either provide funds or wind it up. Thank you very much.

శ్రీ సి. వి. కె రావు :—ఆధ్యక్షె, జవహార్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్‌లో చాలా ఎవసరమైనటువంటి [illegible] దానిని స్థాపించినప్పటి కాసను సభ గతసారి ఈ బిల్లును ఆమోదించినప్పటి [illegible] చాలా లోచించారు. ఎందుచేతనంటే రాష్ట్రంలో ఈ [illegible] టెక్నికల్ విద్య అభివృద్ధి అయేటట్లయితే రాష్ట్రానికి పూర్తిగా పారిశ్రామికాభివృద్ధికి [illegible] ఉపయోగపడుతుందని ఆశించారు. అంతేకాకుండా మొత్తం భారత దేశంలో ఉన్నటువంటి చాలా కొద్దిగా ఒకటో రెండో ఉన్నాయి మనం ముందడుగు వేస్తూ యూనివర్సిటీని స్థాపించాము యూనివర్సిటీని స్థాపించినప్పటి జరగవలసినది [illegible] అభివృద్ధి పరచాలి. ఎంతవరకు అభివృద్ధి పరచాలని అడుగుతున్నాను ప్రభుత్వం తీసుకోవలసిన శ్రద్ధ తీసుకోనేలేదు ప్రభుత్వానికి బయటనుంచి రాజకీయాల ప్రభావమే కాకుండా అంతర్గతంగా రాజకీయ ప్రభావాలు పడి ఈ యూనివర్సిటీపైన సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదనుకుంటున్నాను. లేకపోతే యూనివర్సిటీని నిర్మించి దానిని రిజిస్టరు చేయించడమే కాకుండా దానికి కావలసిన వసతి ప్రభుత్వం కల్పించవలసి ఉంటుంది. అట్లాంటి పని ఏమీ చేయలేదు. యూనివర్సిటీ పెట్టినాలంటే ప్రభుత్వం దీనికి కావలసిన సదుపాయాలన్నీ చేయవలసి ఉంటుందని నేను హెచ్చరిస్తున్నాను. భారత దేశంలో ఉన్నటువంటి రాష్ట్రాలలో మనం యిటువంటి యూనివర్సిటీని స్థాపించడానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నవారము. అందుచేత దీనిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తగినటువంటి వనరులే కాకుండా తగినటువంటి సిబ్బందిని, తగినటువంటి స్పెషలిస్టులను దానికి ఏర్పరచవలసి ఉంటుందని నేను భావిస్తున్నాను. రెండవ విషయం ఏమిటంటే ఈ రీజియల్ ఇంజనీరింగ్ కాలేజీ దీనికి ఎఫిలియేటెడ్ కాలేజీగా ఉండడంవల్ల దానికి ప్రత్యేకమైన కష్టాలు సంప్రాప్తించాయి. దానిని అసోసియేటెడ్ కాలేజీ క్రింద చేయవలసి వస్తుందన్నమాట యూనివర్సిటీతో ఒక కాలేజీ చేరేటట్లయితే ఆ కాలేజీకి సదుపాయాలు, విద్యార్థులకు ఆర్హతలు పోతున్నాయన్నమాట. కనుక యిప్పుడు తీసుకువచ్చినటువంటి ఈ సవరణ బిల్లు అంతాకూడా యూనివర్సిటీలో అఫిలియేటెడ్ కాలేజీగా ఒక కాలేజీ ఉండేటట్లయితే ఆ కాలేజీకి ఆర్హతలు తగ్గిపోతాయనే అమెండుమెంటు తీసుకువచ్చింది ప్రభుత్వం. ఇది దాని నిర్మాణ మూల సూత్రాన్ని కాలతన్నుతుందని భావిస్తున్నామ ఆ యూనివర్సిటీకి ఉండవలసిన పరపతి సదుపాయాలు యివన్నీ కూడా ప్రభుత్వం సంపాదించడానికి విఫలం అయినది. కనుక యిక ఈ పరిస్థితిలో యూనివర్సిటీలో చేసినటువంటి అఫిలియేటెడుగా ఉన్నటువంటి కాలేజీని డిసఫిలియేటు చేస్తే తప్ప దానికి ప్రత్యామ్నాయం లేదు. ఇది విడ్డూరమైన విషయం. అయితే దానిని అఫిలియేటెడుగా ఉంచాలని కోరడం లేదు. ఒకవేళ యూనివర్సిటీ నామమాత్రం యూనివర్సిటీ క్రింద తయారు చేయడానికి పూనుకుంటుందనేటటువంటిది ఈ అమెండింగ్ బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్న మాట. కనుక అసలు ప్రభుత్వ విధానము, కారణాలు ఏ దృక్పథంతో చేస్తున్నారో అర్థం కావడం లేదు. అయ్యవారు చేసిన తప్పులు దిద్దుకుంటున్న విధానంగా ఉంది. ప్రధానంగా ఈ నాడు సాంకేతిక విద్యకు సంబంధించి ప్రభావ

స్టాండింగ్ ఉందని ప్రభుత్వం గుర్తించడం లేనే లేదు ప్రభుత్వం గుర్తించేది అంతా ఇదంతా రాజకీయం మాత్రమే. ఆ రాజకీయాలు ఎంత్రం అర్థం కావడం లేదు అని శ్రీ కొత్తం శ్రీరామమూర్తిగారు చెప్పవలసి ఉంటుంది రాజకీయం మినహాయించి ప్రభుత్వం దాన్ని ఎంతగా తీసినారు మనిషి సంపాదించినటువంటి విద్యను విజ్ఞానాన్ని సరిగా ఉపయోగించడామనే ధోరణి లేకుండా ఉంది యూనివర్సిటీ ఎఫిలియేటెడ్ కాలేజీగా ఉన్నట్లయితే కొన్ని సదుపాయాలను పొందే అవకాశము వుంటుంది. కాని డిస్ ఆఫిలియేట్ అయితే కొంత కష్టం వుండే పరిస్థితి వుంది. కాలేజీకి వున్న అవకాశాలు అన్నీ పోతున్నాయని నాకు కొన్ని రిప్రజెంటేషన్స్ వచ్చినవి. ఇక్కడ యిచ్చిన వాదన అంతా వింతగా వుంది యూనివర్సిటీలో వున్నట్లయితే లోకల్ కాండిడేట్ డెఫినిషన్ ద్వారా పరంగల్లు కాలేజీ విద్యార్థులకు భంగము కలుగుతుందని చెబుతున్నారు ఒప్పుకొందాము లోకల్ కాండిడేట్ అనేది ఈ రాష్ట్రములో వున్న పౌరులకు భంగకరము అని బుజువు చేస్తున్నారు లోకల్ కాండిడేట్ అనేది భంగకరమైనది దాని నుంచి తప్పించుకోడానికి ఇల్లు చేస్తున్నాము అంటే ఒకటి అడుగుతున్నాను లా డిపార్టుమెంటు ఏం లా అయినది? వారి సలహాదారులు ఏమి అయినారు? లోకల్ కాండిడేట్ ఇంపాక్టు నుంచి తప్పించుకొనడానికి డిస్ అఫిలియేట్ చేస్తున్నాము అంటే ఒక శాసనము ద్వారా లోకల్ కాండిడేట్ అనేది ఎంత వైరుధ్యమయినదో తెలుస్తున్నది. నందిని పంది చేసే విధానమును అవలంబించడము మంచిది కాదు. లోకల్ కాండిడేట్ అనేది విరుద్ధమైనది సమ్మతము కానిది. ఒక స్టేటును ముక్కలు, ముక్కలు చేసే విధానము అని గుర్తిస్తున్నపుడు దానిని వెంటనే నరికిడుకోవాలి. ఈ సవరణ బిల్లు పూర్తి స్వరూప స్వభావాలు కేంద్రానికి చెందుతుంది లోకల్ కాండిడేట్ యొక్క దుష్పరిణామాలు స్టేటులో వస్తున్నవి కనుక దానిని మారుస్తున్నామంటున్నారు కేంద్ర యూనివర్సిటీ క్రింద పెట్టండి. స్టేటులో వున్న ప్రజలకు స్వేచ్ఛ, భవిష్యత్తు లేనపుడు మొత్తము కేంద్రముయొక్క అధికారము క్రింద ఎందుకు పెట్టకూడదు? సెంట్రల్ యూనివర్సిటీ వస్తున్నది కదా. ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ అన్నీ సెంట్రల్ యూనివర్సిటీకి అఫిలియేట్ చేయండి. ఒక శాసనమును చేసేటపుడు దూరదృష్టిలో ఆలోచించి చేయవలసివుంటుంది. ఆర్డినెన్సును జారీ చేసారు. వారి సలహాదారులు వున్నారు. ఆర్డినెన్సు బిల్లుకు శాసనసభ ముద్ర వేయవచ్చును. ప్రజలు ఆలోచిస్తారు బ్రిటిష్‌వారు మన దేశమును సుమారు 200 సంలు పాలించి ప్రజల శాశనార్థములకు గురి అయి మన దేశమును విడిచి వెళ్లిపోవలసివచ్చినది. అట్లాగే మన ప్రభుత్వము కూడ స్వప్రయోజనముతో, హ్రస్వదృష్టితో దీనిని తీసుకువచ్చారని మనవిచేస్తున్నాను. టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆఫీసు వరంగల్లులో వుండాలా లేక హైదరాబాదులో వుండాలా అన్నవుడు ఎక్కడ వున్నా ఒకటే. అది ప్రాణము లేని వస్తువు. వారికి కావలసిన వ్యక్తులను దానిలో పెట్టుకొన్నారు. ఇది అభివృద్ధిలోకి వచ్చే విధానమును అవలంబించినట్లయితే హర్షించడానికి వీలవుతుంది. ఇక్కడ వుంచే మనకు అందుబాటులో వుంటుంది. దాని బాగోగులు తెలుసుకొనడానికి మనకు అవకాశము వుంటుంది ఈ అమెండింగ్ బిల్లు దూరదృష్టి లేకుండా చేసినది అంటాను. పరంగల్లు

ఇంజనీరింగ్ కాలేజీవారు గొడవ చేస్తున్నారు దానికి మార్గము ఏమని ఇటువంటి చక్క మార్గము కూడా ఏమని చెబుతూ విరమిస్తున్నాను.

4 50 p.m

శ్రీ యస్ టంకార్ —అధ్యక్షా, ఈ సవరణకు నేను కొన్ని సూచనలను చెప్పవలసి వుంటుంది. మొత్తము భారతదేశములో 8 రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేశారు. అందులో వరంగల్లులోకూడ ఏర్పాటు చేసినప్పుడు ఆది రాష్ట్రీ కేంద్ర ప్రభుత్వాల యాజమాన్యముక్రింద వుండాలని, రికరింగ్ ఎక్స్పెండిచరు పూర్తిగా కేంద్ర ప్రభుత్వము భరించాలని వుంది. 5 సం.లు తరువాత రాష్ట్రీ ప్రభుత్వాలు భరించాలనేది గమనార్హము. కాని రాష్ట్రీ ప్రభుత్వములన్నీ వారిపల్ల కాదనితెల్పినవి. ఒక రెవ్యూ కమిటీ ఏర్పాటు కావడము వారు ఆలోచించి ఈ రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీలు అన్నీ నేరుగా కేంద్ర ప్రభుత్వము క్రిందనే వుంటే వాటికి కావాలసిన ఫండ్స్ అందుతాయి, రాష్ట్రీ ప్రభుత్వము ఇప్పుడు వాటికి వున్న ఆర్థిక చిక్కులవల్ల ఫండ్స్ ఇవ్వలేవు అభివృద్ధి చేయలేదు అన్నారు వరంగల్లు రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీ అభివృద్ధి కావాలన్నా, అక్కడి ఉపాధ్యాయులకు జీతభత్యాలు రావాలన్నా, విద్యాభివృద్ధి ఉన్నత ప్రమాణములో పెరగాలన్నా కేంద్ర ప్రభుత్వము క్రిందవుండడము అవసరము. ఆ దృష్ట్యా అసోసియేటెడ్ కాలేజీగా చేయడమనే సవరణ సక్రమమైనదే. దానిని నేను బలపరుస్తున్నాను. కాని యూనివర్సిటీ హెడ్క్వార్టర్సు ఇక్కడకు మార్చడము హర్షదాయకము కారు రీజినల్ ఇంబాలెన్స్‌ని తొలగించడానికి వరంగల్లులోనే వుండడము అవసరము. ఇప్పుడైనా ప్రభుత్వము పునరాలోచించాలని కోరుతున్నాను. కాలేజీలో విద్యార్థులలో గ్రూపు తగాదాలు వుండవచ్చు తప్పు చేసినవారి వరకు పరిమితము చేయవలసి వుంటుంది. అభివృద్ధి భావాలు కలవారు వున్నారు. నక్సలైట్స్ వున్నారు అని పోలీసు కాంప్ గా తయారుచేసి అందరిమీద, విద్యార్థులపైన ఉపాధ్యాయులపైన హింసాకాండ సాగించడము దుర్మార్గపు చర్య. దానిని మార్చుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి :— అధ్యక్షా, చాలమంది గౌరవ సభ్యులు వారితాలూకు అమూల్యమైన సలహాలను యిచ్చి ఈ సవరణకు కొంతబలము చేకూర్చినందుకు ముందుగా వారికి నా కృతజ్ఞతాభివందనములు తెలియచేసుకొంటున్నాను. శ్రీకృష్ణగారు ఆదిలో ప్రసంగిస్తూ హెడ్క్వార్టర్స్ మార్చడం బాగానే వుంది, డైవర్సిఫికేషన్ ఆఫ్ కోర్సెస్ చాల అవసరము అని చెప్పారు షుగర్ టెక్నాలజీకాని, పెట్రోలియమ్ టెక్నాలజీకాని. మైనింగ్ టెక్నాలజీ కాని వీటిలో క్రెడిషివల్‌గా, కన్వెన్షనల్‌గా వున్న 3 కోర్సులుమాత్రమే పనికిరాదని వారు చేసిన సూచనకు వారిని అభినందిస్తున్నాను. ఆ దిశలో కొంత ప్రయత్నము ప్రారంభించామని మనవిచేస్తున్నాను. కాండిచ్ కోర్సులు ప్రత్యేకించి కొంత కేటాయించి విద్యార్థులకు సహాయము యివ్వవలసిన అవసరము వుంది./ యిస్తేకాని వీలులేదనే పద్ధతిలో మాట్లాడారు. కాదని చెప్పడము లేదు. ఇప్పుడున్న విధానములో ఆ రకముగా చేయవలసిన అవసరము వుంటుంది. కాండిచ్ కోర్సులకు చాలా ప్రాధాన్యము యిస్తున్నామనేది నిర్వివాదాంశము. పోతే ఇది డబ్బుకు సంబంధించిన వ్యవహారం. దానికి తగిన సరంజామా వున్న 4-55 p.m.

తిరువా దానికి కాపలసిన మొత్తం చేకూరిన తరువాత ఈకార్యక్రమం చేయవలసి వుంటుంది. ఇది కేవలం ఒక క్లాజుకు మాత్రం సంబంధించిన వ్యవహారం అయితే ఏదోటకంగా ఇన్నాడబ్బుతో కొద్దో గొప్పో డైవర్ట్ చేసి చేసుకోవటానికి అవకాశము వుండేది ఒక్క కాకినాడకు ఇస్తే సరిపోయేదికాదు ఇంజనీరింగు కళాశాలలు ప్రస్తుతం వెస్ట్ జికిల్ యూనివర్సిటీకి ఎఫిలియేట్ అయివున్నవికాక ఉయట ఉన్నవాటికి మొత్తం అన్నటి అదివర్తిస్తుంది ఆ రకంగా చేస్తే దాదాపు 34 లక్షలు అదనంగా కేటాయించి కోర్సు నమిక్రం సంపన్నానికి ఖరు పెట్టవలసి వుంటుంది. ఎనిమిదో సంకల్పంలో వున్న ప్లాన్ ఎమౌంట్ 93 కోట్లు వుంది, కాబట్టి ఒక సంపన్నర్ చేయడం నాన్ ప్లాన్ కాదు, ఇది నాన్ ఎనలిటిక్ ప్రిన్సిపల్ అని వారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తూ కాలక్రమేణా ఆర్థిక వనరులను అనుసరించి అమలు చేయాలి కాని హఠాత్తుగా చేయడం బహుశా సాధ్యంకాదనే అనుమానాన్ని వ్యక్తంచేయటానికి ప్రయత్నిస్తున్నాను. స్టాఫ్ క్వాలిఫికేషన్స్‌కు సంబంధించి వారి చిత్తం వచ్చి కోవ్వు. వారి ఇష్టం వచ్చిన క్వాలిఫికేషన్స్ పెట్టటానికి అవకాశం వున్నదా అనే మాటకూడా చెప్పాను ఈ సందర్భంలో సి.పి.కె.రావుగారు కాని, శ్రీనివాసులు రెడ్డిగారు కాని ఇంకా పెద్దలు చెప్పిన మాటలను దృష్టిలో పెట్టుకొని ఒకమాట చెప్పవలసి వుంది కాన్‌స్టిట్యూయంట్ కాలేజిఅనేదానికి డెఫినిషన్ వుంది Constituent College means any college established or maintained by the University for providing courses of study for qualifying students, etc. వరంగల్లు కాలేజి ఎస్టాబ్లిష్ చెయ్యాలనే ఆలోచన వచ్చినప్పుడు ఆ కాలేజి యూనివర్సిటీ అనడానికి వీలులేదు. మేన్‌టేన్డ్ బై యూనివర్సిటీ మరొక భాగ్యత తీసుకొంటూనే కేంద్ర ప్రభుత్వం ధన సహాయంతో నడపటానికి అవకాశం ఉన్నప్పుడు అద్భుతమైన బరువు తీసుకోవటానికి అవసరం ఏమి వున్నదిా సెపరేట్ స్టేటస్ ఇవ్వటానికి ఆవసరం ఎర్పడింది కాబట్టి దానిని ఎసోసియేటెడ్ కాలేజి అనే మాట అనవలసి వచ్చింది. ఎసోసియేటెడ్ కాలేజీ అన్నప్పుడు దానిపై హక్కులేకుండా పోతుందా ? యూనిఫార్మిటి లేకుండాపోతుందా ఎకడమిక్ ఫ్రీడమ్ అనే పేరుతో వారికిష్టమైన క్వాలిఫికేషన్స్ నిర్ణయం చేసుకని వారి చిత్తం వచ్చినట్లు చేస్తారా అంటే ఆదేమీ లేదు. ఎసోసియేటెడ్ కాలేజి డిఫినిషన్ చదువుతాను. "Associated College' means the Regional Engineering College, Warangal, established and maintained by its Society and associated with University as providing courses of study qualifying students for admission to University Examinations in accordance with the Regulations prescribed." అందుచేత ఇదికూడా ఇన్ ఎకార్డెన్స్ విత్ ది రిగ్యులేషన్స్ ప్రిస్క్రైబ్డు, పేరులో మార్పు మినహాయిస్తే మిగిలిన ఇంజ్రీడియేట్స్ మిగిలిన ఎసోసియేటెడ్ కాలేజీలకు వున్న మాదిరి సమానంగా వుంటాయని మనవిచేస్తున్నాను. శ్రీనివాసులురెడ్డిగారు ప్రభుత్వం చట్టాన్ని ధిక్కరించింది, పాలిటెక్నిక్స్‌ను ఇంజనీరింగ్ కాలేజికి ఎఫిలియేట్ చేస్తామని ఎందుకు చేయలేదు. చేస్తామని చెప్పి తరువాత చేయక పోతే చట్టాన్ని ఉల్లంఘించినట్లు కాదా అని అన్నారు. మొత్తం పాలిటెక్నిక్స్‌ను ఎఫిలియేట్ చేస్తామని చట్టంలో లేదు. ఈ చట్టంలో వున్నవి రెండు భాగాలు, ఫెడరల్

ఒకటి చూస్తే స్పష్టంగా తెలుస్తుంది. ఏవీ కాలేజీలు ఎఫిలియేట్ అయి వున్నాయో ముందు ముందు ఎటువంటి కొన్ని కాలేజీలు ఎఫిలియేట్ చేయడానికి అవకాశం వుంది అనేవి రెండు ఉపసెక్షన్ ఒకటిలో పొందుపర్చటం జరిగింది. దానిలోవున్న ఉపసెక్షన్ నేను చదువుతాను. According to that Sub Section, the Government may by notification apply the provisions of this Act to any other College or Institution with effect from such date as they may specify in this behalf., అది ఎప్పుడైనా చేయవచ్చు, ఆ నిర్ణయం చేసిన తేదీ నుండి. " and thereupon, the provisions of Section 28 shall mutatis mutandis apply to such College or Institution "

The definition about the institution is as follows :—Institution means an institution, organisation, training centre or the establishment providing teaching, research, experimentation of practical training in engineering, technology, physical and social sciences, architecture or fine arts and includes polytechnic." పాలిటెక్నిక్ అనేమాట ఎక్కడ పెట్టారంటే అది ఎనేబ్లింగ్ పొజిషన్. ఈ తర్వాత ప్రభుత్వం ఏరోజునైనా ఈ ఇన్స్టిట్యూషన్స్ తీసుకొని దీనికి ఎఫిలియేట్ చేయదలచుకుంటే ఆ విధంగా చేయటానికి అవకాశం కల్పిస్తూ చేసింది కాని నిర్బంధంగా విధిగా తీసుకొని తీరాలి అని కాదు దానిని పైలేట్ చేసుకుంటూ పోయిన ధోరణానికి ఇది ఒదాహరణ కాదు సుమా అనేమాట మనవి చేస్తున్నాను. పాలిటెక్నిక్‌కు సంబంధించి ఇది, ఇక ఇంజనీరింగ్ కాలేజీలు యూ ఎఫిలియేటు అయి వున్నాయి అని ఎందుకు తీసుకోవడం లేదు, మీరు చట్టాన్ని ఉల్లంఘించినట్లు కాదా అని వారు చెప్పారు. ఈ సందర్భంలో కూడా ప్రభుత్వం చట్టాన్ని ఉల్లంఘించడం లేదు. దీనిలో సెక్షన్ 1, సబ్‌క్లాజ్ 4-1—చూడండి. I shall apply it in the first instance from the date notified under sub-section 1) of Section 28 in respect of the Government Engineering College at Anantapur and Kakinada, the Nagarjunasagar Engineering College, Hyderabad Government College of Fine Arts and Architeciure, Hyderabad and the Regional Engineering College, Warangal" దేనికి వర్తిస్తుంది ? యా యూనివర్శిటి యొక్క పరిధి ఎంతవరకు వుంటే అంతవరకే అని చెప్పారు. మిగిలిన యూనివర్శిటికి, ఎఫిలియేటెడ్ కాలేజీలకు వర్తిస్తుందని అనలేదు. కమిక ధిక్కరించారనేది లేదు. అవి కూడా ఒక రోజు దీనిక్రిందకు రావలసి వుంటుంది సుమా అనే మాటగా చెబితే దానిని అంగీకరిస్తాను. అ రకంగా రావడం మంచిదే. మొత్తం ఇంజనీరింగు కళాశాలకు సంబంధించిన హైయ్యర్ ఎడ్యుకేషన్ అంతా ఒక గొడుగు క్రిందకు తీసుకురావాలి. యూనివర్శిటి పెట్టడంలో ఉద్దేశం అదే. ఆ ఉద్దేశం నెరవేరితే మన అభిప్రాయం పరిపూర్ణంగా నెరవేరినట్లు అవుతుంది. మధ్య వున్న కొన్నిష్టాయి దాటి ఇది కూడా వైబిలైజ్ అయి, ఎక్స్‌పాండ్ అయి ప్రోగ్రెస్ అయి ముందుకు పోతున్న తరుణంలో మనం చేయవలసిన ఆలోచనలో ఇది ఒకటని మనవి చేస్తున్నాను. ధిక్కారణ అనేమాట లేకుండా.....

5. 00 p. m,

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి :—ఒక్క విషయంలో ధిక్కరించినట్లు ఒప్పుకుంటారా ? హెడ్ క్వార్టర్స్ ఖచ్చితంగా వరంగల్లులో వుండాలని వుంటే మూడు సంవత్సరాలుగా హైదరాబాదులో వుంది. అది చట్టాన్ని ధిక్కరించినట్లు కాదా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఏదీ దాయాలనే ఉద్దేశం నాకు లేదు. హెడ్ క్వార్టర్స్ వరంగల్లులో వుంటుందని వుంది దీని విషయంలో గౌరవసభ్యులు ఉదాహరణగా, ఓపీ లో ష్ణ్న పరిస్థితి గమనించవలసిందిగా ప్రార్థిస్తున్నాను. అసలు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటి పెట్టేటప్పుడు ఒక ప్రాజెక్టు రిపోర్టు తయారు చేశారు హెడ్ క్వార్టర్సు పెట్టే విషయం లో ఆ రిపోర్టులో వారు ఉదహరించిన కొన్ని మాటలు చెబుతాను. అందులో ఏమి వున్నదంటే...

Sri N. Srinivasa Reddy :—Sir,..

Sri B Sr rama Murthy :—Let me complete. Sir. If there are any doubts, I will certainly clarify. మొదటి కండిషన్ ఏమి చేప్పారంటే యాజ్ సూయంటెడొట్ Above any institution or campus that will lend itself for easy assimilation into such project. యూజీగా ఎసిమిలేట్ చేయాలి. ఎక్కడ పెడుతామో అది మనది అయి పోవాలి. ఒక రోజు మొత్తం మనది అయిపోవాలి. ఆ రకంగా చేయగలిగి నటువంటి చోట పెట్టాలి, అన్న మాటగా మొదటి కండిషన్ పెడితే వరంగల్‌లో చేయడానికి వీలుందని భావించి కానిస్టిట్యూయంటు కాలేజీగా చేయడం మనకు సాధ్యమని అనుకొని అక్కడ పెట్టాలన్నారు. కాని ప్రాజక్టు రిపోర్టులో వుంది ఏమంటే ఎక్కడ పెట్టాలంటే అటువంటి చోట పెట్టాలి ఎక్కడ? 'That will lend itself for easy assimilation' వారు చెప్పిందానికో కూడా ఉద్దేశం యిదే. పెట్టారు. అది మనవి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఇప్పుడు మాకనటువంటి పరిస్థితులు ఆ రకంగా లేవు. అటువంటి పరిస్థితులు కావు యిప్పుడు. ఎందుకంటే కానిస్టిట్యూయెంటు కాలేజి అంటే ముందుగా మనవి చేశాను, కానిస్టిట్యూయెంటు కాలేజీ అన్నది That which is maintained byth e University and that which is established by the University వరంగల్లులో వున్నది It is not established by us. It is maintained by us. అంటే కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం డబ్బు యిస్తుంది కొంత సహాయం చేస్తున్నది. మనము మేంటేన్ చేద్దామనే వుద్దేశముతో వారి డబ్బును నిరాకరిస్తామా? వచ్చే అవకాశం పోగొట్టుకుంటామా? అది మంచిది కాదు అన్న వుద్దేశముతో విచ్ యూజ్ మేంటేన్ట్ ఆనే ప్రోవిజను క్రింద తీసుకు రావద్దని వారు మేంటేన్ చేయనివ్వండి. మనది వింటే నరిపోతుంది అనే వుద్దేశ ముతో చేయడం జరిగింది. అటువంటి పరిస్థితులవల్ల, వరంగల్‌లో హెడ్‌క్వార్టర్సు వుండాలను కున్నామో, పెట్టలేక పోయిన మాట నిజం. I am only explaining the circumstances under which it was not done పోతే యింకా కటి చెప్పాలి. నాగార్జున సాగర్ యింజినీరింగు కళాశాల గురించి యిందాక మనవి చేశాను. వైస్ ఛాన్సలర్ ఏ పరిస్థితులలో యిక్కడనే వుంటాడనే మాట లేదు, ఆ ఎదుట అటువంటిది ఏమీ జరుగలేదని మనవి చేసుకుంటున్నాను. పోతే రికగ్నిషన్ గురించి— విద్యార్థులు ఎప్పటికప్పుడు భయపడుతున్నారు అసలు రికగ్నిషన్ వుంటుందా పోతుందా ఏమిటి పరిస్థితి అని ఒక మాట చెప్పారు. దాని గురించి చెప్పాలి. గౌరవ నీయ విద్యా శాఖామాత్యులు ఆ రోజు యిక్కడ చెప్పి

విషయాలు నేను విన్నాను. ఈ విషయములో ఏ రకంగాను అనుమానపడవలసిన అవసరము లేదు. దానికి ప్రత్యేకించి రికగ్నిషన్ లేదని గాని రాదని గాని ఎక్కడి నుండో తేవాలని ఆలోచించ వలసిన అగత్యం అవసరం లేదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే అతి స్పష్టంగా కొన్ని విషయాలు పేర్కొనవలసిన అవసరం వుంది. తరుచుగా యీ అనుమానాలు తల ఎత్తుతున్నాయి The degree of any university incorporated by an Act of the Central or State Legislature in India or other educational Institution established by an Act of Parliament are declared to be deemed as Universities under Section 3 of the University Grants Commission Act 1956 అది యిందులో వుంది. 1956 వ సంవత్సరం యూనివర్శిటి గ్రాంట్సు కమీషను యాక్టు ప్రకారము ఏదైనా ఒక యూనివర్శిటి 5-10 p.m.
ఒక స్టేటు లెజిస్లేచరు గాని పార్లమెంట్ గాని ఏర్పాటు చేసినట్లయితే అది ఆటోమేటిక్‌గా రికగ్నయిజ్ అయినట్లు—మనము చెప్పినటువంటి మాట గాదు—యూనివర్శిటి గ్రాంట్సు కమీషన్ యాక్టులో వున్నటువంటి మాట మనవి చేస్తున్నాను. ఆ యాక్టు ప్రకారము ఆటోమేటిక్‌గా దానికి రికగ్నిషన్ వుంది. లేకపోవడం ఏమిటి? It has come into being by an Act of Legislature. అంతేగాదు, యిందులో యింకొకటి వుంది They are recognised by the Union Public Service Commission and the Public Service Commission in the State for the purpose of employment and similar is the case for employment in the public undertakings, armed forces etc., అందుచేత దీనికి రికగ్నిషనే గాదు యిందులో మండి వచ్చిన ప్రతిఒక్కరికి వుద్యోగం విషయములో తగిన హామీ వుందనే విషయం మనవి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఈ సందర్భములో ఒక విషయం గౌరవ సభ్యుల దృష్టికి తెస్తున్నాను, It may be further said that as per section 2 (f) of the U. G. C. Act of 1956, a University established or incorporated by an order under the Central Act or provincial Act or the State Act and include any institution as it may, in consultation with the University concerned be recognised by the Commission in accordance with the regulations made in this behalf under this Act. in as much as the Jawaharlal Nehru Technological University established by the Act of the State Legislature. It is a technological University under the.U.G.C.Act without requiring any formality of the recognition. అందుచేత రికగ్నిషన్ ప్రత్యేకించి రావాలని అనుమానపడవలసిన పని లేదు. ఉద్యోగాలు దొరకక భవిష్యత్తు ఏమి అవుతుందోనని దానికి పందేహం లేదు. అనుమానం లేదు. ఈ రెండింటిని కూడా చట్టం ప్రకారం యూనివర్శిటి గ్రాంట్సు కమీషను యాక్టు ప్రకారము వున్న పరిస్థితిని వివరించడానికి ప్రయత్నం చేశాను పోతే పెద్దలు సి. వి. కె. రావుగారు కొన్ని సూచనలు చేశారు. మీరు యూనివర్శిటి పుట్టిన తరువాత చేసిన పని ఏమిటి, అభివృద్ధి చెందారా, ఏ రంగములో అయినా ముందుకు వెళ్లారా అని యీ రకంగా యూనివర్శిటి గురించి చెప్పడం జరిగింది. ఒకమాట ఆలోచించుమని చెబుతున్నాను. అది పుట్టి రెండున్నర పంవత్సరాలు అయింది. మూడు ఏండ్లు పూర్తి కాలేదు. అనేక యిబ్బందుల మధ్యన అది పుట్టిన మాట నిజం. కేంద్రములో

దానికి నేటివరకు ఆమోదం లభించని మాట నిజం. అటువంటి పరిస్థితులలో ఏ మేరకు వారు ముందుకు పోతారో ఆ ప్రమాణముతో కొలిచి ఆ మేరకు వెళ్ళారా లేదా ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఈ యూనివర్శిటి మొత్తం దేశములో మొట్టమొదటిది. ఒక సింగిల్ ఫేకల్టీ యూనివర్శిటి యింతవరకు ఎక్కడా లేదు మొట్టమొదటి ఎక్స్‌పెరిమెంటు. ముఖ్యమైన మూడు విషయాలు ముందు పెట్టుకొని పని చేయడం జరుగుతున్నది. ఎటానమీ ఆఫ్ ది కాలేజెస్—దీనితో కలిపి వున్నటువంటి కాలేజస్‌కు ఎటానమీ యివ్వాలి, అది ఒకటి, రెండు, కంటిన్యూస్ యింటర్నల్ ఎసెస్‌మెంటు, మూడు స్యాండ్‌విచ్ కోర్సెస్. ఈ మూడు ముఖ్యమైన ధ్యేయాలను దృష్టిలో పెట్టుకొని ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు ఏ ధ్యేయాన్ని తరుచు చెబుతూ వచ్చారో దానిని అమలు చేయడానికి మాత్రమే యిది పుట్టింది చూపిస్తామనే పద్ధతి పెట్టుకొని కంకణం కట్టుకొని యీ రంగములో ముందుకు పోతున్నారు. We must be proud of it. మొత్తము మీద దేశములో మొట్ట మొదట పెట్టుకున్న, అనుకున్నటువంటి వున్నత ఆశయాలకనుగుణంగా ముందుకు పోతున్నది. అందుచేత దీని గురించి సంకోచించి తగ్గించి చెప్పవలసిన అవసరం లేదు. వారు కన్సల్టెన్సీ సర్వీసు అని యీ మధ్యన కొత్తగా ప్రారంభించారు. ఏదైన ఒక ప్రాజక్టును ఎవరైన చెకప్ చేస్తే పరిశ్రమను పెట్టడానికి ప్రయత్నం చేస్తే వారు ప్రత్యేకించి కన్సల్టెన్సీ ఎక్స్‌పర్ట్ ఎడ్వయిస్ యిచ్చి వారికి తోడ్పడడానికి యీ మధ్యన ప్రయత్నాలు ప్రారంభించారు. కర్నూలులో పేపరు మిల్లు పెట్టడానికి వారి సహాయ సహకారాలు యివ్వడం జరిగింది పోస్ట్ గ్రాడ్యుయేట్ లెవల్‌లో ఇండస్ట్రియల్ ఇంజనీరింగులో బిజినెస్ మేనేజ్‌మెంటు to meet the needs of the industry అదికూడా కొత్తగా పెట్టారు. అదికూడా విజయవంతంగా నడుస్తున్నదని మనవిచేస్తున్నాను, అదిగాక In this in collaboration with the Institute of Applied Man-power Research ఈ మధ్యన ప్రారంభించారు ఏదైనా పరిశ్రమలలో పనిచేస్తున్నటువంటి అధికారులకు వారికి వున్నటువంటి గుణాలను, మానసికంగా, శారీరకంగా, నైపుణ్యారీత్యా వున్నటువంటివి, పరిశీలించి ఎనలైజ్ చేసి ఏ రకమైనటువంటి తోడ్పాటు యిస్తే ట్రెయినింగు యిస్తే బాగుంటుందో అది కనుగొనడం నిమిత్తం హైలీ ఎక్సపర్టయిజ్ యార్జవిటి కూడా చెకప్ చేసారు. దేశము మొత్తం మీద తీసుకున్న ప్రక్రియ అని మనవి చేస్తున్నాను వారికి బిల్డింగ్ లేని మాట నిజమే ఏమీ లేని దాని నుండి ముందుకు పోతున్నాము, ఏమీలేదు అనుకుంటే వుంది అని చూపించబోతున్నాము. ఘంటి స్తావరాన్ని స్థాయిని కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నాం అందుచేత యీ మధ్యన 4 స్టోరీడ్ బిల్డింగ్ కట్టారు. అయిదున్నర లక్షలతో కట్టారు స్క్వేరుపుట్ రు.19.60 ఖర్చు అయినది. ప్రయివేటు కంట్రాక్టరు వద్ద 40 నుండి 42 రూపాయలు వరకు అవుతుంది. స్వంతంగా నిర్మాణం చేపింది చక్కగా వుంది. క్యాంప్ ఆఫీస్ క్యాంప్ బిల్డింగ్ అని కట్టుకున్నారు. ఈ రకంగా వారు చేసినటువంటి ట్రయోగాలన్నీ

చెప్పి సమయంతీసుకోదలచుకోలేదు ఉన్నత యింజనీరింగు విద్యలో జరుగుతున్నటు వంటి మొట్టమొదటి ప్రధానమైనటువంటి ప్రయోగం, ఇది చరిత్రాత్మకమైన ప్రయోగం. ఈ యింజనీరింగు విద్యలో నూతన అధ్యాయం ప్రారంభించిన కీర్తి యీ యూనివర్సిటి వల్ల ఆంధ్ర ప్రదేశ్‌కు దక్కించని మనవిచేస్తున్నాను. శక్తి లేకపోతే శక్తియివ్వాలి, ధనం లేకపోతే ధనం వచ్చేట్లు చూడాలి, గుర్తింపు లేకపోతే గుర్తింపు వచ్చేటట్లు చూడాలి. ఆరకంగా ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం చేస్తామనే ఆశను యీ సందర్భములో మనవిచేస్తు . ను. పెద్దలు చెప్పిన అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకొని ముందు కార్యక్రమం రూపొందించడానికి ప్రయత్నం చేస్తామని సవినయంగా మనవిచేస్తూ యీచట్టాన్ని ఏకగ్రీవంగా అందరు ఆమోదించాలని కోరుతు వెలువు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :—అధ్యక్ష, మినిష్టరుగారు యిక్కడ యూనివర్సిటి కొరకు బిల్డింగు కట్టాలని చెప్పారు. అదే బిల్డింగు వరంగల్‌లో కడితేకూడా నరిపోయేది. రెండవ విషయం, మినిష్టరుగారు చెబుతూ యీ యూనివర్సిటి యినోవేషన్ ఒంటి ఏమంటే I think autonomous college and University are contradictory in terms, because antonomous college is deemed as University.

శ్రీ ఎమ్. ఓంకార్ :—సెంట్రల్ గవర్నమెంటు ఏర్పాటు చేసిన రెవ్యూ కమిటీ యొక్క 4 వ రికమెండేషనులో "Admissions to all the Central Engineering Colleges should be made through an entrance examination for both the State quota of seats and the quota of seats for other States according to accepted pattern and choice of candidates." అన్నారు. దీనిక్రింద మన స్టేటుకు 50% సీట్లు ఉన్నాయి. ఇది మనకు వర్తిస్తుందా? లేకపోతే దానిలో మన స్టేటు కోటా తగ్గుతుందా? 16 వ రికమెండేషనులో "The individual colleges should have autonomous Boards of Governors with the suggested composition and should be set up by the Central Council." అన్నారు. అంటే మన సెంట్రల్ కౌన్సిలు సూచన ప్రకారంగా ఏర్పాటు చేసిన ఈ బోర్డుకే పూర్తి అధికారాలు ఉంటాయనేటటువంటి విషయం ఉందాలేక ఇందులో ఏమైనా మార్పులు ఉన్నాయా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—యు.జి.సి వారు ఈ టెక్నలాజికల్ యూనివర్సిటికి గ్రాంట్సు ఏమైనా ఇస్తున్నారా? డిగ్రీలు రికగ్నిషన్ మేరకు, గ్రాంట్సు వచ్చేది వేరు. గ్రాంట్సు ఇవ్వకపోతే ఏ కారణంచేత ఇవ్వడం లేదు. నాగార్జున ఇంజనీరింగు కళాశాల నాగార్జునసాగర్ ప్రాంతానికి తరలిపోమని 1972లో కూడా వాగ్దానం చేసారు. అది ఎప్పుడు తరలిస్తారు? వరంగల్‌తో ఉన్నజువలజీ రీజనల్ ఇంజనీరింగు కాలేజీకి ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కొంత వారా, రాష్ట్ర ప్రభుత్వం కొంత వారా భరిస్తున్నాయి. ఆ కాలేజీని కేంద్ర ప్రభుత్వానికి, పూర్తిగా స్వాధీన పరచడానికి మీకు ఏమైనా అభ్యంతరం ఉందా? లేకపోతే కేంద్ర ప్రభుత్వానికి దానిని పూర్తిగా స్వాధీనపరచడానికి ఏమాంటి ప్రయత్నం చేస్తున్నారు?

శ్రీ బాట్టం శ్రీరామమూర్తి :—ఇప్పుడు ఈ అటానమస్ కాలేజెస్, కాన్వెన్షన్ గురించి జేసిగారు క్వశ్చన్ చేస్తూ శ్రీ జైపాల్‌రెడ్డిగారు ఒక మాట అన్నారు. యూనివర్సిటీ ఎక్కువ, అటానమస్ కాలేజీ తక్కువ అన్నట్లు ప్రివిలేజెస్ ఇది సరికాదు. వీళ్ళు

రంగంలో వస్తున్నటువంటి నూతన ప్రక్రియ ప్రక్కకు వారి శాలూకు దృష్టికి ఆహ్వానించడం తప్ప అంతకన్నా దీనిని గురించి నేను ఏమీ చెప్పలేను యూనివర్శిటీ గ్రాంట్సు కమిషనువారు గ్రాంట్సు ఇవ్వడంలేదు. వారు గ్రాంట్సు ఇస్తే ఈ సమస్యే లేదు. ఆ గ్రాంట్సు రావాలి. వారు ఇవ్వాలి. ఇందులో రెండు పద్ధతులు ఉన్నాయి. ఇది ఒక రికగ్నైజ్డు యూనివర్శిటీ. దీనికి గ్రాంటు కావాలని అంటే ఒక దరఖాస్తు వేస్తాము. దరఖాస్తు వేసిన తరువాత వారు ఒక కమిషనును అప్పాయింటు చేయాలి. వారు ఇక్కడకు వచ్చి చూడాలి. చూసిన తరువాత వారు ఒక నివేదిక ఇవ్వాలి తరువాత ఒక నిర్ణయానికి రావాలి. మనం ఆ రకంగా ఒక కమిషనును అప్పాయింటు చేయమని కోరాము కాని ఇప్పటికీ కమిషనును అప్పాయింటు చేయలేదు. వారు రాలేదు, నివేదిక పంపించలేదు. కాబట్టి ఈ విషయంలో న్యాయం జరుగలేదేమోనని, ఇది సాధించుకోవాలి అనే పద్ధతులలో కొంత ప్రయత్నం జరుగుతున్నది. నాగార్జున ఇంజనీరింగు కాలేజి నాగార్జునసాగరులోనే ఉండాలి. అక్కడ ఉండాలనే అది పెట్టింది. ఆ ఉద్దేశ్యం నెరవేరాలి. నేడో, రేపో జరిగిన తరువాత వారికి తెలుస్తుంది. అంతకుమించి చెప్పేది లేదు నాగార్జున ఇంజనీరింగు కాలేజి నాగార్జునసాగరులోనే ఉంటుందని మాత్రం ఖచ్చితంగా చెప్పగలుగుతాను. శ్రీ ఓంకార్‌గారు అడ్మిషన్సు గురించి చెప్పారు. మన పొజిషను దీనివల్ల ఇంప్రూవ్ అవుతుంది, ఏమీ తగ్గదు రీజనల్ ఇంజనీరింగు కాలేజీలన్నింటికి యూనిఫారం పాటరన్ ఇన్ ఎడ్మిషన్సు టు వేరియస్ కాలేజెస్ ఒకటి కావాలసి ఉంటుంది. అది 50 : 50. అదర్ స్టేట్సు వారికి 50 ఉంటాయి. ఇది అసోసియేటెడ్ కాలేజి అయింది కాబట్టి It will not be under the purview of the presidential order. కాబట్టి 85% ఆఫ్ ది సీట్సు లోకల్సుకే కావాలనేటటువంటి ఉత్తర్వు దీనికి వర్తించకుండా పోతుంది. మనకు పోస్టు గ్రాడ్యుయేషను కోర్సెస్‌లో బెనిఫిట్ వస్తుంది. ముందు అయితే కాదు. 5 సంవత్సరాలు ఇక్కడ ఎవరైతే చదువుకున్నారో వారు కూడా లోకల్సు అయినారు కాబట్టి వారికి కూడా అడ్మిషన్సు వస్తాయి. ప్రెసిడెన్షియల్ ఆర్డరువల్ల పైవాళ్ళకు కూడా పోస్టు గ్రాడ్యుయేషను కోర్సులలో విధిగా వచ్చే పరిస్థితి ఉంటుంది. ఇది అసోసియేటెడ్ కాలేజీ అన్న కారణంగా From out of the purview of the presidential order. పోతుంది కాబట్టి ఆ రకంగా రిజర్వేషను వర్తించదు. కాబట్టి మొత్తం స్థానికులకు ఇచ్చుకొనడానికి అవకాశం ఉంటుందని మాత్రం నేను మనవిచేస్తున్నాను. 50 : 50 అవేది ఏమీ తగ్గదు. మన పొజిషను ఇంప్రూవ్ అవుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—రీజనల్ ఇంజనీరింగు కాలేజీని పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి పాక్షీనం చేసే ప్రతిపాదన ఉందా ? ఉంటే మీరు ఏమి కృషి చేస్తున్నారు ? పోలిటెక్నిక్సు ఇతర ఇంజనీరింగు కాలేజీలు కొన్ని యాక్టులో ప్రొవైడ్ చేసి ఉన్నారు. మీరు తీసుకునే ఉద్దేశ్యం ఉందా లేదా ? ఉద్దేశ్యం లేకపోతే ఎందుకు లేదు ? తీసుకుంటే ఎప్పుడు తీసుకుంటారు ?

5-20 p.m.

శ్రీ కొట్టం శ్రీరామమూర్తి :—అందులో ఎనేబ్లింగ్ ప్రొవిజను ఉందని మనవి చేసాను. శ్రీ శ్రీనివాసులురెడ్డిగారు ఈ చర్చలో పాల్గొంటూ ఒక అభిప్రాయాన్ని వ్యక్తం చేసామని చెప్పారు. డిగ్రీ కానటువంటిది కేవలం డిప్లమో కోర్సును ఎందుకు

దానిలో ఎప్లియేట్ చేయాలి అన్నారు. ప్రభుత్వం ఇంతవరకు ఒక నిర్ణయం తీసుకోలేదు. పోలిటెక్నిక్కు ఇప్పుడు ఏ పద్ధతిలో అయితే డైరక్టరేటు క్రింద ఉన్నాయో ఆ రకంగా ఉంటాయి వాటిని డిస్టర్బ్ చేయదలచుకోలేదు. ఈ ఇంజనీరింగు యూనివర్శిటీకి ఎప్లియేట్ చేయాలనే ఆలోచన ఇప్పుడు లేదని మనవి చేస్తున్నాను రీజినల్ ఇంజనీరింగు కాలేజి కేంద్ర ప్రభుత్వానికి అప్పగించాలనేటటువంటి ఆలోచన ఏ రూపంలోనూ లేదు. Now it is part of the Jawaharlal Nehru Technological University. It is an associate college now

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అసోసియేట్ కాలేజి కావచ్చు. కాని మెయింటెనెన్సు భారం పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి అప్పగించేదానికి సిద్ధంగా ఉన్నారా ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —వారు ఇచ్చే డబ్బు రాబట్టుకొనడానికి అసోసియేట్ కాలేజీ అన్నాము. అది ఏమీ పోదు. ఇదివరకు వచ్చేది ఇప్పుడూ వస్తుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—మేనేజిమెంటు పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు అప్పగించకూడదు ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—దానికి ఒక కాన్స్టిట్యూషను ఉంది అది ఒక సొసైటీ యాక్టు క్రింద రిజిస్టరు చేయబడి ఉంది దానికి ప్రత్యేకించి గవర్నింగు బాడీ ఒకటి ఉన్నది. దానికి టెక్నికల్ ఎడ్యుకేషను చైర్మనుమ, ఎడ్యుకేషను సెక్రటరీ ఒక మెంబరు అని, అందులో ప్రిన్సిపాల్‌ను ఒక మెంబరు అని ఈ రకంగా కొంతమంది మెంబర్సుతో కూడినటువంటి ఒక గవర్నింగు బాడి అది. అప్పుడూ ఉంది, ఇప్పుడు ఉంది. ఆ పద్ధతిలోనే నడుస్తూ ఉంది. కేంద్ర ప్రభుత్వానికి అప్పగించే ఆలోచన లేదు. ఇప్పుడున్న పరిస్థితివల్ల వీలు కూడా లేదు. ఇదివరకు వచ్చే గ్రాంట్ ఆఫ్ ఫండ్సు ఇప్పుడు ఏ రకంగాను తగ్గవు.

Sri M. Omkar :—According to Recommendation No. 34 of the Reviewing Committee of Regional Engineering Colleges, it is like this: "Financing of the Colleges from two sources is not very satisfactory and future financial responsibility for the colleges should be entirely from the central sources. If necessary adjustments should be made for the recommendation made by the Finance Commission regarding devolution of resources to States in respect of Central Engineering Colleges. దీనినిబట్టి ఆ ఇంజనీరింగ్ కాలేజి ఫైనాన్షియలు బార్యత అంతా సెంటర్‌ది. ఈ విషయంలో స్టేటు గవర్నమెంటుకు సెంటర్‌తో పొత్తు లేనేలేదు.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఇప్పుడు కూడ అంతే. ప్రస్తుతం అదే పరిస్థితి.

శ్రీ ఎం. ఓంకార్ :—ఇప్పుడు మనది సెంట్ పర్సంట్. కాన్స్టిట్యూయంట్ కాలేజి కాకముందు మనది 50 పర్సంట్. వారిది 50 పర్సెంట్ ఉండేది. 5 సంవత్సరాల తర్వాత మొత్తం మనం మోయవలసి ఉండెను. కాన్స్టిట్యూయంటు కాలేజిగా ఉన్నప్పుడు సెంట్రల్ గవర్నమెంటు ఇవ్వవలసిన ఫండ్—మేము ఇవ్వవలసిన పని లేదని వారు పేచీ పెట్టారు. ఎందుకంటె మేము ఇచ్చినది ఆ కాలేజీకే ఉపయోగ

పడుతుందని ఏమి ఉన్నది-అది ఆ యూనివర్శిటీకి పోయిన తర్వాత మీరు యీ డబ్బు ఎట్లాగైనా వినియోగించుకో వచ్చును. అందువలన మేము ఇవ్వము అని అనటమువల్ల —వారు చెప్పిన అబ్జక్షన్ దృష్ట్యా మనం ఇపుడు ఎనోసియేట్ కాలేజి-అని చేయ వలసి వస్తున్నది. లేకపోతే-ఆట్లానే కాన్‌స్టిట్యుయంట్ కాలేజి అని ఉంచుకొనే వారము కదా.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఇప్పుడు కొంత భాగము కేంద్ర ప్రభుత్వం కొంత భాగము రాష్ట్ర ప్రభుత్వము భరిస్తూ వచ్చింది. ఎప్పటివరకూ అంటే—అది కాన్‌స్టిట్యుయంట్ కాలేజి కాకముందువరకు-కాన్‌స్టిట్యుయంట్ కాలేజి అయిన తర్వాత కేంద్ర ప్రభుత్వము అసలు ఇవ్వటం ముగించింది. అందువల్ల యీ అమెండ్‌మెంటు ఇపుడు కేంద్ర ప్రభుత్వం—యీ కాలేజి టెక్నాలాజికల్ యూనివర్శిటీకి ఎఫిలియేషన్ ఉంచుకోండి, కాన్‌స్టిట్యుయంటు కాకుండా చేసుకోండి-అప్పుడు పూర్తిగా సెంట్ పర్సెంటు మేము భరిస్తాము, మాకు ఇస్తారా—అని వారు అడిగినట్లు కూడ నాకు తెలిసింది. ఆ ప్రకారంగా చేస్తే మనకు వచ్చిన నష్టము ఏమటి ? సెంట్ పర్సెంట్ వారు భరించేటపుడు మీరు ప్రయత్నం చేసి వారికి అప్పగించాలి కదా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—34 రికమెండేషన్ స్పష్టంగా ఉంది. Government of India have recently agreed to continue the existing pattern. Recommendation No. 34 of the Reviewing Committee reads thus :

"Financing of the Colleges from the two sources is not very satisfactory and future financial responsibility for the Colleges should be entirely from the central sources If necessary adjustments should be made for the recommendations made by the Finance Commission...."

ఇది ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితి. ఈ రకంగా కేంద్ర ప్రభుత్వం ఏదైతే సెంట్ పర్సెంట్ బాధ్యత భరించిందో ఆ రకమైన బాధ్యత ఇపుడు కూడ భరించటానికి వారు అంగీకరించారు. ఇదీ ఉన్న పరిస్థితి. ఇది మన పర్‌వ్యూలోకి రాకముందు, యీ జవహర్లాల్ టెక్నాలాజికల్ యూనివర్శిటీకి ఎఫిలియేట్ కాకముందు కాన్‌స్ట్యుయంట్ కాలేజి అని మనం అనకముందు వారి దగ్గరనుండి వచ్చినటువంటి సహాయం పోయిందని, తగ్గిందని నేను మనవిచేశాను. అయితే అప్పుడు మనం ఎంత భరించాము, వారు ఎంత ఇచ్చారు అన్నది ఆడిటెయిల్స్ నా దగ్గర లేదు కొంత మాత్రం భరించాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అంతకుముందు కొంత సహాయం మాత్రం వస్తూ ఉండినది, కాన్‌స్టిట్యుయంట్ అయిన తర్వాత తగ్గింది, ఇపుడు మళ్ళీ అంతే వస్తుంది అని అంటున్నారు. అది నేను కాదనటంలేదు. అసలు ఆ రీజినల్ ఇంజనీరింగ్ కాలేజి టెక్నలాజికల్ యూనివర్శిటీకి ఎఫిలియేషన్ పెట్టకుండా నూటికి మూరు భాగాలు వారికే ఎందుకు వప్పచెప్పకూడదు ? సెంట్ పర్సెంట్ వారే భరించేటట్లు వారికి హేండోవర్ చేయండి అనేదానికి మీ ఉద్దేశ్యము ఏమిటి ? కేంద్ర ప్రభుత్వం కూడ దానికి సుముఖంగా ఉన్నట్లు తెలుస్తున్నది. అట్లా చేస్తే—సెంట్ పర్సెంట్ వాళ్ళే భరిస్తారు కదా. అందుకు మీరు ప్రయత్నమైనా చేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—ఇపుడు వారు చదివినది—అది రికమెండేషన్. ఆ రికమెండేషన్ ఎవరు యాక్సెప్ట చేశారు ? వారు రికమెండేషన్ చేశారు. అది యాక్సెప్ట కాలేదు.

శ్రీ ఎం. ఓంకార్ :—ఆ రికమెండేషన్ అనుసరించేకదా ఇపుడు మనం చేసేది.

శ్రీ జె. వెంగళరావు :—అవువండి. దాని ప్రకారం మొత్తం భరించాలంటే అది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్సెప్ట చేయలేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఇపుడు రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి వ్రాసిందా ? సెంట్ పర్సెంట్ గ్రాంట్స్ మీరే భరిస్తూ—మీరు దానిని స్వాధీనం చేసుకోమని వ్రాశారా ? ఆ ప్రయత్నం చేశారా ? చేయకపోతే ఇప్పుడు చేస్తారా ? చేసి—వారు కాదంటే కదా మీరు ఆమాట చెప్పాలి.

శ్రీ బి. శ్రీరామమూర్తి—కేంద్రప్రభుత్వం జయకృష్ణ కమిటీ అని—ఒక కమిటీని ఎపాయింట్ చేయటం జరిగింది ఆ కమిటీవారు రిజినల్ ఇంజనీరింగు కాలేజిని డెవలప్ చేయటానికి, ఇంప్రూవ్ చేయటానికి అనేకమైన సిఫార్సులు చేశారు. ఆ సిఫార్సులలో ఇది కూడ ఒకటి. మొత్తం ఖర్చు కేంద్రప్రభుత్వం భరించాలి అన్నది ఒక సిఫార్సు. ఆ సిఫార్సు ఎవరు కన్సిడర్ చేయాలి ? అవి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దగ్గర ఉన్నవి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దీనిపైన నిర్ణయం తీసుకోలేదు ఇంకా అవి వారి దృష్టిలో ఉన్నవి, ఆలోచనలో ఉన్నవి. వారు దీనిపై నిర్ణయం తీసుకోకుండా ఉండగా—యీ సిఫార్సు చేశారు కాబట్టి మనకు ఇది రావాలంటే—వచ్చేది కాదు. We must abide by the decision of the Government of India on Jaikishan Report. ఇది మొదటినుండి ఉన్నటువంటి విషయము. ఇంతవరకు 50 పర్సెంట్ వారు, 50 పర్సెంట్ మనం భరిస్తూవుండే వారము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఆ రికమెండేషన్ ఇంప్లిమెంట్ చేయమని మన రాష్ట్ర ప్రభుత్వం వ్రాయకూడదా ? వ్రాశారా ? వ్రాయకపోతే వ్రాస్తారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—వ్రాయటంకాదు. ఈ వివేదిక గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించారు. దానిపైన వారు డిసిషన్ తీసుకోవాలి. ఆ డెసిషన్స్ తీసుకొన్న తర్వాత అది మనకు అనుకూలంగా ఉంటే—అది మనకు ఎందుకు ఆప్లయి చేయలేదు, అప్లయి చేయండి అని తర్వాత ఆడగవలసిఉంటుంది. కాని వారు దీనిపై నిర్ణయం తీసుకోలేదు.

శ్రీ ఎం. ఓంకార్ :—ఆధ్యక్ష, వారు ఫండ్స్ రిలీజ్ చేయము అంటే—జవహర్లాల్ టెక్నాలాజికల్ యూనివర్శిటివారు 14-8-73 న వారికి డి.ఓ లెటర్ పంపించారు ఆ లెటర్ వ్రాస్తూ—అందులో యీ ఫండ్స్ రీలీజ్ చేయండి రెవ్యూ కమిటీ యొక్క రికమెండేషన్స్ ప్రకారం మేము కాన్స్టిట్యూయంట్ కాలేజి అవే పేరు మార్చేస్తాము అని తెల్పారు. ఆ విధంగా చేయండి. ముందు ముందు మొత్తం గ్రాంట్ మేము భరిస్తాము—అనేమాట. వారు ఇక్కడమంది పోయిన డెలిగేట్స్‌కు చెప్పారు.

శ్రీ వి. శ్రీరామమూర్తి :—నేను ఏమీ కాదనటం లేదు. ఆది వారు రికమెండ్ చేశారు. సెంట్రల్ గవర్నమెంట్ విర్ణయం తీసుకోవాలి. వారు ఆ నిర్ణయం తీసుకొన్నట్లయితే-దానిని ఉపయోగించుకోవటంలో మనం ఏ రూపంలోను వెనక వడము. ఈలోగా యీ రికమెండేషన్ అనుసరించి కూడ మనం అడగవచ్చును. ఆ రకంగా అడిగినప్పటికీ-ఆల్టిమేట్‌గా వారి డిసిషన్‌మీద ఆది ఆధారపడి ఉంటుంది

Mr. Speaker :—The question is :

" That Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 1975, (As passed by the Council), be taken into consideration."

The motion was adopted.

CLAUSES 2 to 16

Mr. Speaker :—The question is :

" That Clauses 2 to 16 do stand part of the Bill ".

The motion was adopted and Clauses 2 to 16 were added to the Bill.

CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE :

Mr. Speaker :—The question is :

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri Bhattum Sriramamurthy :—Sir, I beg to move that :
" The Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 1975, be passed."

Mr. Speaker:—Motion moved. The question is:

"The Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 1975, be passed."

The motion was adopted and the Bill was passed.

ANDHRA PRADESH RECOGNISED PRIVATE EDUCATIONAL INSTITUTIONS (CONTROL) BILL, 1975 (PASSED)

Sri C.V.K. Rao:—Sir, I beg to move :

5-30 p. m. "Whereas it is the Democratic and legitimate right of the Legislature to improve the conditions of the teaching staff and eradicate the malpractices prevailing in private educational institutions on which repeated attention was brought to the notice of the Government on the Floor of the Legislature ; and whereas Government having failed

in its duty and the Governor having promulgated a truncated and piecemeal Ordinance No. 3 of 1974, this House disapproves that defective Ordinance and requests the minister in charge to put forth solid, effective praposals for improvement of the conditions of the teaching staff and to eradicate malpractices of private educational system and abolish private agencies managing educational institutions."

Mr. Speaker:—Statutory Resolution moved.

Sri M.V. Krishna Rao :—Sir, I beg to move :

" The Andhra Pradesh Recognised Private Educational institutions(Control)Bill, 1975, (As passed by the Council), be taken into consideration."

Mr. Speaker:—Motion moved.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్ష, ఈ నాడు రెండు రకాల విద్యాసంస్థలు దేశంలో ఉన్నాయి. 1 ప్రభుత్వం నడిపేవి. 2 ప్రయివేటు వ్యక్తులు నడిపేవి. ఈ నాడు రెండు వాదనలు ఉన్నాయి. ప్రభుత్వం నడిపే విద్యాసంస్థలు వక్రంగా ఉన్నాయని, వాటిల్లో ప్రభుత్వం విద్యతో చెలగాటం ఆడుతున్నదనే వాదన ఉన్నది. ప్రయివేటు విద్యా సంస్థలు నడిపే విద్యాసంస్థలు వెస్టెడ్ యింటరెస్టు చేతులో ఉన్నవని, వ్యాపార సంస్థలుగా ఉన్నాయని రెండవ వాదన యున్నది. వక్రమైనా సక్రమమైనా ప్రభుత్వం అనేది ప్రజల చేతులో ఉండవలసిన వ్యవస్థ కనుక ప్రభుత్వమే విద్యా సంస్థలు సంపూర్ణంగా నడపవలసి ఉంటుందని భావిస్తున్నాము. ఎన్ని లోపాలు ఉన్నప్పటికి ఈ దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థకు ప్రత్యేకమైన బాధ్యత యున్నది కనుక, సక్రమమైనా గ్రుడ్డిది అయినా, మంచిది అయినా ప్రభుత్వాన్ని దారిలో పెట్టడానికి అవకాశంగా ఉంటుంది. ఈ నాడు ప్రయివేటు సంస్థలు ఎందుకు బైలుదేరినాయి? ప్రయివేటు సంస్థలు వ్యాపార సంస్థలుగా ఎందుకు బైలుదేరాయంటే — ఈ ప్రయివేటు సంస్థలను ప్రోత్సహించిన శక్తులు ప్రభుత్వంలో ఉన్నాయి కాబట్టి అవి బైలుదేరినాయని భావిస్తున్నాము. ప్రభుత్వంలోకి వచ్చే శక్తులు కూడ బైట ఉండే వెస్టెడ్ యింటరెస్టు నుంచే వస్తున్నాయి ఒక వర్గంగా మేము నడుపుతాము. యింకో వర్గంగా మీరు నడపాలి అని లాలోచి కూడ ఉన్నదని భావిస్తున్నాము. విద్యాసంస్థలను ప్రయివేటు వ్యక్తుల చేతుల నుంచి రిమూవ్‌చేయాలని కోరుతున్నాము. ఈ ప్రయివేటు వ్యక్తులు కూడ విద్యయందు అభిమానంఉన్న వారు కారు. ప్రయివేటు వ్యక్తులు డబ్బులు సంపాదించి పదవులను సంపాదించి తద్వారా పంపంలో ఒకవిధమైన పెత్తనదారీ తనం గురించి ఈ సంస్థలను చేతులలో పెట్టుకొన్నారు. ప్రయివేటు సంస్థలపైన ప్రభుత్వానికి కంట్రోల్ లేదని ప్రభుత్వంపైన నెపాన్ని ఆరోపిస్తున్నాము. ప్రభుత్వం ప్రయివేటు సంస్థలపైన సరైన కంట్రోల్ చేపట్టయితే ప్రయివేటు సంస్థలు యిలా ఉండేవి కావు వ్యాపార సంస్థలు అయిపోయేవి కావు. విద్యాసంస్థలో విద్య నేర్పాలి. విద్యావిధానాన్ని పరైన విధానంలోకి తీసుకురావాలి అని ఆలోచించే మనుష్యులు కూడ శక్తిహీనులు అయిపోతున్నారు. దీనికి అంతటికి కారణం ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యావిధానం.

ప్రభుత్వానికి ఉన్న షార్ట్ సైడెడ్ పాలసీ అని చెపుతున్నాను. ఈ ప్రైవేటు సంస్థలను ఎందుకే ప్రభుత్వం కంట్రోల్ చేయలేకపోయింది. ఒక ఆర్డినెన్స్ తీసుకుని కంట్రోల్ చేస్తున్నామంటున్నారు. ప్రైవేటు సంస్థలను కంట్రోల్ చేయకపోవడానికి కారణం, విద్యా సంస్థల, ఎడ్యుకేషన్ సిస్టమ్, దీని ఆర్గనైజేషన్, దీని మెకానిజం సక్రమంగా లేనేలేదని చెప్పివలసి వస్తున్నది. ఎడ్యుకేషనల్ మెషినరీ సక్రమంగా ఉండేటట్లయితే, డైరక్టరేట్, సెక్రటేరియట్, మినిస్టీరియల్ భాగం సక్రమంగా ఉండేటట్లయితే ఈ ప్రైవేటు సంస్థలు యిలాగ అధ్వాన్న స్థితిలోకి వచ్చేవి కావు. అయితే దానిని సరిదిద్దడానికి కానం సరిపోతుందా? సరిపోయేది కాదు. ఈ విధంగా జీతాలు ఉండాలి, టీచర్‌ను ఉంచాలా తీసివేయాలా ఎంతెంత మంది టీచర్స్ ఉండాలి, కంప్లయింట్ చేసుకుంటే ఎవరికి కంప్లయింట్ చేసుకోవాలి అనే గదా ఈ బిల్లులో పెట్టిన నియమాలలో తీసుకువచ్చారు. కాని కంట్రోల్ చేసే విధంగా మీ నియమాలు లేవు. వారి జీతాలు ఎలా ఉండాలి, తీసివేయాలా, తీసివేయకూడదా? తీసివేసేటట్లయితే ఎవరికి అప్పీల్ చేసుకోవాలి, యింకా వాక్యూమ్‌లోనే ఉండాలా వీటికి నియమాలు లేవు. ఆ రూల్స్ కూడ లేవు. ప్రజలను మభ్యపెట్టడానికి మాయచేయడానికి ప్రైవేటు విద్యా సంస్థలను ఆర్డర్‌లో పెట్టడానికి పూనుకుంటున్నామని చెప్పడం తప్ప అవి బాగుపడి దానిలో ఉండవు అని భావిస్తున్నాను ఈ సందర్భంలో ప్రభుత్వ విధానం ఏమిటి? ప్రైవేటు విద్యా సంస్థలలో ఎటువంటి పరిస్థితులు ఉన్నాయి, ఎటువంటి దుస్థితి యున్నది? ఆ దుస్థితి చెప్పనక్కరలేదా? హౌస్‌ను కాన్‌ఫిడెన్స్‌లోకి తీసుకుని ఫలానా విద్యా సంస్థ ఫలానా కాకినాడ, గుంటూరు, నెల్లూరు, రాజమండ్రిలో యివి ఉన్నాయి. ఈ పద్ధతిలో లోపాలు ఉన్నాయి మాల్‌ప్రాక్టీసెస్ ఉన్నాయి. దానిలో పని చేసే ఉపాధ్యాయులకు సదుపాయాలు లేవు, విద్యార్థులకు సంబంధించినంతవరకు తల్లితండ్రుల నుంచి కాపిటేషన్ ఫీజ్ గుంజుతున్నారని, కొంతమంది వ్యక్తులు స్వప్రయోజనానికి చేస్తున్నారని ప్రభుత్వం దగ్గర రికార్డు లేదా? ఉన్నది. ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ కూడ పరోక్షంగా మరొక విధంగా సహాయం చేస్తున్నది. కాబట్టి అవి తీసుకోలేదని చెపుతున్నాను. ప్రైవేటు ఎడ్యుకేషనల్ యిన్‌స్టిట్యూషన్స్ తాత్పర్యం ఏమిటి? ఈ నిర్వచనం ప్రకారం క్లాజ్–7 సబ్–క్లాజ్–2 ప్రకారం Educational Institutions means:

"An Institution imparting education or training, and administered and maintained by any person or body of persons, recognised by the Government, and includes a College."

But it does not include 'An Educational Institution'
5.40 p. m. mparting Technical or Professional Education.

ఎందుచేత యివి యిన్‌క్లూడ్ కాదు. టెక్నికల్ ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ ఎందుకు యిన్‌క్లూడ్ కాదు. హైదరాబాదులోనే ఈ ప్రభుత్వ యంత్రాంగం అంతా యున్నది. ఇంపార్టింగ్ టెక్నికల్ యిన్‌స్టిట్యూషన్స్‌లో ఎందుకు యిన్‌క్లూడ్ కాదని ప్రశ్నిస్తున్నాను. హైదరాబాద్‌లో కాలేజ్ ఆఫ్ యింజనీరింగ్ అని బైలుదేరింది

చిక్కడపల్లిలో కాలేజ్ ఆఫ్ యింజనీరింగ్, బిపిన్ చంద్ర అనే పేరుగల ఆయన నడుపు తున్నాడు. అది బీహార్ నుంచి, యు. పి నుంచి బెంగాల్ నుంచి విద్యార్థులను ఆకర్షి స్తున్నది. పెద్ద మూయగాడితో కూడిన సంస్థ. ఆంధ్రప్రదేశ్‌కు అపఖ్యాతి వచ్చే టట్లుగా చేస్తున్నదిగదా ఎందుచేత తగిన రికార్డు లేదు ఆంధ్రప్రదేశ్‌లో కాలేజ్ ఆఫ్ యింజనీరింగ్ ఉన్నది, ఎవరు దీనిని స్థాపించినదీ దీనియొక్క బోపథైడీస్ ఏమిటీ అనే విధానం ప్రభుత్వానికి తెలియదా పోలీసులను వేసుకొని అక్కడ వచ్చిన విద్యార్థు లను భయపెట్టి ఒక్కొక్క మనిషికి 1000 రూపాయలు వసూలు చేసుకొని ఈ విధంగా మాల్ ప్రాక్టీస్ జరుగుతున్నటువంటివి ఉన్నాయి. ఇటువంటి పరిస్థితులలో యిప్పుడు టెక్నికల్ ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్, ప్రైవేటు ఎడ్యుకేషన్ యిన్స్టి ట్యూషన్స్ పేరుతో సాగేటట్లయితే అవి ఒమిట్ చేస్తాము అంటున్నారు. వారి కళ్ళ ముందు ఉన్నది ఎందుకు కనబడలేదు మైనారటీ ఎడ్యుకేషనల్ యిన్‌స్టిట్యూషన్స్ అమలులో ఉన్నటువంటివి శాసనంక్రింద బోక్యం చేసుకోము అన్నారు క్రైస్తవ మతాలు, కాథలిక్ సొసైటీలు ఏర్పాటు చేసినవి బోక్యం కలుగచేసుకోము అన్నారు. ఈమధ్య కొన్ని వెస్టెడ్ యింటరెస్టు బయలుదేరినప్పుడు కొత్తరకమైన యిన్‌స్టి ట్యూషన్స్‌ను తయారుచేసి పెట్టించేటప్పుడు ఎందుచేత సక్రమమైన బిల్లు తీసుకురాలేదని అడుగుతున్నాను.

ఇక, టర్మ్స్ అండ్ కండిషన్స్ ఆఫ్ టీచర్స్ ఎక్కడ వున్నాయి ఎక్కడా టర్మ్స్ అండ్ కండిషన్స్ నిర్ధారణ చెయ్యలేదు. విళాకి, యీ బిల్లు ఉద్దేశం అదే అన్నట్లయితే యీ ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో పీడింపబడే టీచర్స్‌కు, యీ స్కేళ్లలో, యీ విధంగా వుండాలని కాకుండా అది తదుపరి నిర్ణయిస్తాం అన్నారు. బిల్లుయొక్క ఉద్దేశం ఏమిటీ ఒక టీచరుకు రెండు వందలు, మూడువందలు జీతం యిస్తామని అన్నప్పటికి అంత వారు యివ్వకపోయినప్పటికి, మూడు వందలూ ముట్టినట్లు వ్రాస్తున్నారు దానిని మన యంత్రాంగం ఏవిధంగా చెకప్ చేస్తున్నదీ అని నేను అడుగుతున్నాను. ఈ మాల్ ప్రాక్టీస్ కంటిన్యూ అవుతూనే వున్నది. ఆదేవిధంగా, కాపిటేషన్ ఫీజు పిల్లల దగ్గరనుంచి వసూలు చేస్తున్నారు. కాపి. కాపిటేషన్ ఫీజు వసూలు చేయడం లేదంటున్నారు. నేను అనేకసార్లు వాదిస్తు న్నప్పుడు ఎక్కడ వుంది చెప్పండీ అంటున్నారు. ఎక్కడవుందో చెబితే ప్రభుత్వం కనుక్కుంటుందట. ఏ ప్రైవేట్ ఇనిస్టిట్యూషన్‌లో కాపిటేషన్ ఫీజు లేదు ప్రభుత్వ యంత్రాంగానికి ఆమాత్రం తెలియదా కాబట్టి, యివన్నీ చాలా వేగ్‌గా వున్నాయి. హాఫ్‌హార్టెడ్ మెజర్స్, నిజంగా విద్యావిధానాన్ని సక్రమమైన వంతాలో పెట్టాలంటే ప్రభుత్వం ఒక సమగ్రమైన విద్యాబిల్లును తీసుకురావలసి ఉంటుంది. ఎందుకంటే విద్యఅన్నది చెలగాటమాడవలసిన వస్తువుకాదు. భవిష్యత్తరంయొక్క రూపరేఖలు దిద్దేది విద్యకాబట్టి, విద్యనబట్టే మనిషియొక్క నాగరికత, జాతియొక్క నాగరికత ఆధారపడి వుంటుంది కాబట్టి, దీనితో చెలగాటం ఆడవద్దని నేను ప్రభుత్వాన్ని కోరు తున్నాను. అప్పుడప్పుడు పిన్‌మీట్ లెజిస్లేషన్ చేయడం సరికాదు. ఈవాడు యీ ఆర్డినెన్సును ఉపసంహరించుకొని సమగ్రమైన బిల్లును తీసుకురమ్మని కోరడానికే యీ తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను. సభ్యులందరినీ బలపరచవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, ఈ ప్రైవేటు విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల కడగండ్లను గురించి కొద్దిగానయినా యిప్పుడు ప్రభుత్వం గుర్తించగలిగింది. ఇంకా వారికి మనం చేయవలసినది చాలా వున్నది. ఇప్పుడు యీ ఆర్డినెన్స్ జారీ చేసిన తరువాత, యీ ఆర్డినెన్స్‌లో పీనల్ క్లాజుకూడా పెట్టిన తరువాత యీ క్లాజును ధిక్కరిస్తున్న వ్యక్తులపై మీరు ఏమి చర్య తీసుకున్నారు? అనేక అంశాలపై నేను డి. ఓ. లెటర్సు వ్రాశాను వ్రాసిన తరువాతకూడా, యీ ఆర్డినెన్స్‌ను ధిక్కరిస్తున్నవారిపై, ఒక్కరిపైకూడా, ఇంతవరకు చర్య తీసుకోలేదని నేను ఆరోపణ చేస్తున్నాను. అనేకమంది బినామీ టీచర్సు వున్నారు. యీ ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్స్‌లో బినామీ టీచర్సు అంటే—ఎవరయితే ఆ ప్రైవేటు సంస్థకు అధినేతగా వుంటారో వారి బంధువులను, స్నేహితులను అందులో టీచర్సుగా వున్నట్లుగా వ్రాసిపెట్టుకుంటారు. ముఖ్యంగా, నాన్-టీచింగ్ స్టాఫ్‌లో ఎక్కువగా యీ బినామీ వ్యవహారం జరుగుతూ వుంటుంది. నాన్-టీచింగ్ స్టాఫ్ అంటే—క్లెరికల్ స్టాఫ్, ఎల్ డి.సి గాని, ఎటెండర్స్ గాని, లాబ్ ఎటెండర్స్‌గాని, లైబ్రరీ ఎటెండర్సుగాని, ఫ్యూన్స్‌గాని, గార్డనర్‌గాని వాచ్‌మన్‌గాని, వాటర్ మన్‌గాని వీరంధరూ— ఆ ఇంట్లోవారిని బంధువులని వారి వారి పేర్లు వ్రాసుకొని మొత్తం మేనేజిమెంటు వ్రాచేస్తూవుంటుంది. అది విచారణ జరిపించండి అని అంటే విచారణ జరిపిన పాపాన పోలేదు. ఎంతకాలం అయినప్పటికి, మరల సెంట్‌పర్సెంట్ గ్రాంట్ ప్రభుత్వం యిస్తూ వుంటుంది. ఎక్కడయినా ప్రభుత్వ దృష్టికి యిటువంటిది తెచ్చినప్పటికి, కాసన భ్యులు డి. ఓ. లెటర్సు వ్రాసినప్పటికి, దానికి ఎటెనాలెడ్జిమెంట్‌కూడా వుండదు దీనిని ఏవిధంగా నివారించాలో ఆలోచించవలసిన అవసరమున్నది కాలరీస్ ప్రతినెలా ఖచ్చితంగా చెల్లించేట్లు చెయ్యాలి. చెల్లించని విద్యా సంస్థలు బోలెడు వున్నాయి. డి ఓ. లెటర్సు నేను వ్రాసాను. మూడు నెలలయినా చెల్లించలేదు—అంటే, దానికి సమాధానం లేదు వారు నెల నెలా చెల్లించకపోతే, ఒక ఆఫీసర్ ద్వారా నయినా చెల్లించే ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది ఆ విధంగా కాకుండా, సెంట్‌పర్సెంట్ మీరు యిస్తుంటే వారు తీసుకొని మిసప్రోప్రియేట్ చేసి, మూడు నెలలయినా జీతాలు యివ్వకుండా మూడోనెలఅంతంలో యాంటి-డేట్స్‌తో సంతకాలు పెట్టమంటున్నారు ఎంప్లాయీస్‌ను. యాంటి—డేట్స్‌తో పెట్టకపోతే వారికి ప్రమాదం వస్తుంది కాబట్టి విధిలేక చచ్చినట్లు వారు పెడుతున్నారు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పటికి, దానిపై విచారణ చేయడంలేదని నేను ఆరోపణ చేస్తున్నాను.

ఇకపోతే, యీ సంస్థలవన్నీ కూడా ప్రొవిన్షియలైజ్ చేయగలిగితే తప్ప— మీరు ఎట్లాగూ సెంట్‌పర్సెంట్ యిస్తున్నారు; అసలు యివ్వకపోతే వారినేమీ అనడానికి లేదు, కాని నూటికి నూరుపాళ్లూ యిస్తూ, ఎవరినో ఆజమాయిషీ పెట్టి, వారు మిసప్రోప్రియేషన్ రకరకాలైన భంగిమలలో చేస్తూవుంటే. దీనిలో మొత్తంమీద యింత ప్రాఫిట్, బోగస్ యిట్లా వుంటుంటే ఎందుకు యీ ప్రైవేట్ విద్యాసంస్థలకి ఎవరయినా దీని గురించి ఆలోచిస్తున్నారా? అంటే లేదు మొత్తం మీరు భరిస్తూ, పెత్తనం మ్యాంకొకరికి యిచ్చి యీ విద్యాసంస్థలు యీ విధంగా తయారయ్యాయి

రిపోర్టు చివరి రోజున—ఆ సెమినార్ లాస్టుడేన మన ముఖ్యమంత్రిగారిని కూడా పిలిచారు. వచ్చి ఆ డిస్కషన్‌లో, యీ ప్రైవేటు మానేజిమెంట్సుకు చాలా కష్టం కలిగించే విధంగా అన్ని సంఘాలలో కూడ జరిగింది—వీటిని ఎదుర్కొంటామని అన్నారు; అక్కడికి ప్రైవేటు మేనేజిమెంట్సుకు సంబంధించిన మనుషులు వచ్చి స్వయంవర్గంలో కూర్చునే రాజపుత్రులులాగా కూర్చున్నారు—వరుసగా మొదటి వరుస లోనే, చీఫ్ మినిస్టరుగారి ఎడ్రెస్ వుంది. వారి ఎడ్రెస్‌లో ఒకే ఒక మాట అన్నారు. ఆ మాట చెబితే పరిస్థితి ఎట్లావున్నదీ తెలుస్తుంది. ప్రభుత్వం ఏవిధంగా ఆనుకుంటున్నది తెలుస్తుంది. 'మా డబ్బు తీసుకొని మీరు స్వంత సామ్రాజ్యాలు నిర్మించుకుంటున్నారు; ప్రభుత్వం యిక దీనిని సహించదు' అని.

శ్రీ కె. వెంగళరావు :—'మా డబ్బు' కాదు, ప్రభుత్వం డబ్బు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—'ప్రభుత్వం డబ్బు తీసుకుని మీరు స్వంత సామ్రాజ్యాలు నిర్మించుకుంటున్నారు; ప్రభుత్వం సహించబోదు' అని. ఆ మాటతో దేశంలో ఎంత సంతోషం పచ్చిందో, సంతృప్తి వచ్చిందో చెప్పడానికి వీల్లేదు. కాని, ఆంతటితో వూరుకోకుండా, దానిపై చాలా తీవ్రమైన ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. శ్రీనివాసుల్ రెడ్డిగారు చెప్పినట్లుగా, మేముకూడ మంచి పని చేస్తే మెచ్చుకోడానికి మేము వెనుకాడము. దీనివి గురించి విద్యామంత్రిగారు చాలా తీవ్రంగా కృషి చేస్తున్నారు. అందుకు వారికి ముందుగా అభినందనలు అందజేయాలి. వారికి అండగా వున్న ముఖ్యమంత్రిగారికి కూడా అభినందనలు అందజేయాలి. ఇది ఎంత భారుణమైన పరిస్థితికి వచ్చిందంటే—ఒక్కొక్కసారి ప్రభుత్వాన్ని చూస్తుంటే జాలి వేస్తుంది. డబ్బు యిచ్చికూడా ప్రభుత్వం నిస్సహాయ స్థితిలో వుండడం; యీ ప్రభుత్వం ఎవరు, యీ యూనివర్సిటీ ఎవరు ఎదిరించడానికి? అనేస్థితికి వారువస్తే, అంత భారుణమైన పరిస్థితులు జరుగుతూ వుంటే ఏమనాలి; చాలాసార్లు పేగుకూడా వచ్చిందికి బట్టి చెబితే నష్టం లేదు; వి.వి.ఎన్. కాలేజి, నిడుబ్రోలు వుంది. అక్కడ వ్యవహారం సరిగాలేదని కలెక్టరును డర్యాప్తుకు పంపిస్తే కలెక్టరును ఆ మేనేజిమెంటు గేటుదాటి లోపలకు కూడా రానీయలేదు. మీకు సంబంధం లేదు, యిక్కడ అడుగుపెట్టడానికి వీలులేదన్నారు. సెమినారులో కూడా దానికి సంబంధించిన మేనేజిమెంటువారన్నారు. అన్నమాట నిజమే. వారికి అధికారం లేదని కోర్టుకుకూడా వెళ్లారు. వారు ఏ విధంగా మేనేజి చేసినప్పటికి గవర్నమెంటు మాత్రం డబ్బు యిచ్చి తీరాలి, యివ్వకుండా వుండడానికి వీలులేదని హైకోర్టు వారు తీర్పు యిచ్చారు. వారికి మాస్టర్ అండ్ సర్వెంట్ రిలేషన్‌షిప్‌తప్ప ఎంప్లాయర్ ఎంప్లాయీ రిలేషన్‌షిప్ కాదని తీర్పు వచ్చింది. డబ్బు పోగొట్టుకొని కూడా ప్రభుత్వం చాలా నిస్సహాయస్థితిలో పడిపోయింది. టీచర్సునుంచి చాలా అందోళన, ఆక్రందనలు వస్తున్నాయి. వారికి దిక్కులేకుండా వున్నది. ఇష్టమైతే ఉద్యోగం యిస్తాము, లేకపోతే తీసేస్తాము, మీరు మా క్రింద సర్వెంట్సు అనే పద్ధతిలో వారు వ్యవహరించారు. ఈ భారుణమైన పరిస్థితి వల్ల చాలా ఆందోళన రేగింది, మన రాష్ట్రంలోని విద్యా విధానం జి. ఓ.ల మీద నడుస్తోంది తప్ప—సక్రమమైన పద్ధతిలేదు. ఈ అవరోధం

తట్టుకోలేక ప్రభుత్వంవారు కాంప్రహెన్సివ్ బిల్లు తేవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ ప్రయత్నంలో నేనుకూడా భాగం పంచుకుంటున్నాను కాబట్టి నేను విశ్వాసంగా చెబుతున్నాను. సెమినారు అయిన తరువాత స్టీరింగు కమిటీనేశారు. కన్సల్టేటివ్ కమిటీలో డిస్కస్ చేశారు. కాబినెట్ సబ్ కమిటీకి పంపించారు. దానిని ఇక్కడ యింట్రొడ్యూస్ చేసారేమో, జాయింటు సెలెక్టు కమిటీకి కూడా పోవచ్చునేమో అది. ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నా కూడా వినని మేనేజిమెంటును ఏ విధంగా దోవలోకి తీసుకురావాలనేదానిమీద, టీచర్సుకు ఏ విధంగా రక్షణ యివ్వాలనేదానిమీద కూడా 6 00 p. m.
ఒత్తిడి తీసుకువస్తున్నాము. చివరకు ఆర్డినెన్సు తెచ్చారు. దానికి సంతోషించవలసిందే. ఈ ఒక్క విషయంలోనూ ప్రభుత్వాన్ని సపోర్టు చేయక తప్పదు. శ్రీ సి.వి.కె. రావు గారు అసెంబ్లీలో బిల్లు తేవచ్చుకదా. ఆర్డినెన్సు ఎందుకు అన్నారు. కానీ అర్జంటుగా ఆర్డినెన్సు తేవడం అవసరమైంది. అసెంబ్లీలో బిల్లు పెట్టి అది పాసయ్యే లోపల ఆ టీచర్సు గతి చెప్పడానికి వీలులేకుండ ఉన్నది. చెట్టుకు ఒకరూ, పుట్టకు ఒకరూ అయి కోర్టులకు వెళ్లి స్టే తెచ్చుకోడం కోసం బాధలు పడలేకుండా వున్నారు. ఆర్డినెన్సు తెచ్చినందుకూ, బిల్లు తెచ్చినందుకూ సంతోషం ఒక ప్రయివేటు బిల్లు యిందులో ఇచ్చాము. టీచింగ్ స్టాపుకూ, నాన్ టీచింగు స్టాపుకూ కూడా సంబంధించి రిమూవల్ ఆఫ్ డిఫికల్టీస్‌కు మేము పొందుపరచాము. ఈనాటి ప్రభుత్వం బిల్లులో ఆ మేరకు ప్రొవిజన్సు లేవు. కాంపిటెంట్ అథారిటీ అనేమాటను గాలికి వదిలేశారు. కాంపిటెంటు అథారిటీ పర్మిషను లేనిదే చర్య తీసుకోడానికి వీలులేదని వదిలేశారు. అట్లా వదిలేసి, రేపు రూల్సులో ఫ్రేమ్ చేస్తారని చెప్పవచ్చు. కానీ బిల్లులోనే పెట్టినట్లయితే ఇక్కడ డిస్కషను వస్తుంది, ప్రభుత్వంవారు మన ముద్రి కూడా తీసుకోవచ్చు టీచరు తప్పుచేస్తే పనిష్‌మెంటు యిచ్చే మేనేజిమెంటుకే అపీలు వినడం అంటే ఏమీ బాగుంటుంది ? మేనేజిమెంటు తరపునుంచీ, టీచర్సు యూనియన్ తరపునుంచీ, స్టాపు తరపునుంచీ, గవర్నమెంటు తరపు నుంచి డి. ఇ. ఒ., యూనివర్శిటీ తరపునుంచి—5 మందితో ఒక కమిటీ వేయించి వారి అనుమతితో చర్య తీసుకోవలసినదిగా మేము సూచనచేసి వున్నాము. అది యీ బిల్లులో రాలేదు. ఇటువంటిది చట్టములోనే వుంటే బాగుంటుంది. ప్రయివేటు మేనేజిమెంటువారు—వారిది కాని డబ్బుతో పెత్తనం చేసే మనుషులు లక్ష రూపాయలు తల్లిదేరో, తాత దేరనో డబ్బు యిచ్చి, యితరులనుంచి డబ్బు తీసుకువచ్చి. ప్రభుత్వం నుంచి కూడా డబ్బు తీసుకొని పెత్తనం చేస్తున్నారు ఆ మనుషులు ప్రభుత్వం వారు ఎలక్షనుల కోసమో దేనికోసమో ఒక లక్ష రూపాయలు యివ్వమంటే వారు సహజంగా ఇస్తారు. ప్రభుత్వం కూడా ఒకటి, రెండు లక్షలు తీసుకున్న తరువాత మొగమాటం కదా, యిక మాటలాడలేరు కదా. అందువల్ల ప్రభుత్వం వారికి లొంగిపోతుందేమోనన్న భయం ప్రజలలో వున్నది. టీచింగు స్టాఫే కాకుండా నాన్ టీచింగు స్టాపును కూడా యింక్లూడ్ చేయాలని ప్రైవేటు బిల్లులో మేము పెట్టాము. టీచింగు స్టాపువరకే యిది తేవడం వల్ల నాన్ టీచింగు స్టాపుకు రక్షణ లేకుండా పోతున్నది. రూల్సు, నిబంధనలు లేక దుర్భరమైన పరిస్థితులున్నాయి. వారికికూడా యిందులో చేర్చాలని నా సవరణ వున్నది. టీచర్ యిన్‌క్లూడ్స్ నాన్ టీచింగ్ స్టాఫ్ అల్సో అని సవరణ యిచ్చాను. దానిని ప్రభుత్వంవారు ఒప్పుకోడానికి అభ్యంతరం ఉండకపోవచ్చు.

ఇది వర్తించే యిన్‌స్టిట్యూషన్సులో—టెక్నికల్ యిన్‌స్టిట్యూషన్సునూ, రెలిజియస్ యిన్‌స్టిట్యూషన్సునూ ఎక్స్‌క్లూడ్ చేశారు. జనరలు ఎడ్యుకేషను అయితే ప్రభుత్వం వారు నిర్బంధం చేస్తున్నారని టెక్నికల్ యిన్‌స్టిట్యూషను పెట్టితే యీ పరిధి నుంచి తప్పించుకోడానికి వీలవుతుంది. ఇక ప్రభుత్వానికి పెత్తనం వుండదు. అట్లాగే రెలిజియస్ యిన్‌స్టిట్యూషన్సు. హిందూమతమో, మరొక మతమో అని కొన్ని లక్షలు పెట్టి రెలిజియస్ యిన్‌స్టిట్యూషన్సు పెట్టితే వాటిమీద ప్రభుత్వానికి ఏమీ పెత్తనం వుండదు. అందువల్ల మీనహాయింపులు లేకుండా చేయాలి. కాబట్టి యీ రెండు కూడా చేర్చాలని కోరుతున్నాను. మైనారిటీ యిన్‌స్టిట్యూషన్సు వున్నాయి. ఇది చాలా పెద్ద సమస్య. వారికి ఆర్టికల్ 30 క్రింద రక్షణ ఉన్నది. అందుకోసం మినహాయింపు చేశారు. ఇది యిప్పుడు తేలే సమస్యకాదు. కేరళలో కూడా ప్రయత్నం చేసి ఒక విధమైన ఆమోదానికి వచ్చారు కానీ రాజకీయ కల్లోలం వల్ల ప్రభుత్వం డిస్సిడ్ చేయక తప్పలేదు మైనారిటీ స్కూల్సును వారు కూడా కన్సిడ్ చేయక తప్పలేదు. మన ప్రభుత్వం యిప్పుడు యీ విషయంలో ఏమీ చేయలేదు అనుకొంటున్నాను. ఇందులో పేనల్ క్లాజులు పెట్టారు. చట్టములోని ప్రొవిజన్సునూ, రూల్సునూ వ్యతిరేకిస్తే కలెక్టరు వారిమీద ఫిర్యాదు చేయవచ్చు క్రిమినలు కోర్టులో అన్నారు. కలెక్టరుకు ఎవరైనా చెప్పాలి, కలెక్టరు కాటికైనా కావాలి. కానీ అవతలివారు చాలా పెద్ద మనుషులు వారిమీద కేసు పెట్టడానికి కలెక్టరు ముందుకు రావచ్చు, రాకపోవచ్చు ఫిర్యాదు చేసేది ఏ డిల్లుటీచరో—చాలా చిన్న మనిషి అవుతాడు. లక్షల మీద పెత్తనం చేసే మేనేజిమెంటుమీద కలెక్టరు కేసు పెట్టాలంటే సులభమైన పనికాదు అందువల్ల ప్రయివేటు పార్టీకి కూడా ఆ ప్రొవిజను వుండాలని కోరుతున్నాను. ఆర్ది ఎగ్రీవ్డు పార్టీ అని చెబితే బాగుంటుంది. నేనిచ్చిన ఎమెండుమెంటును గవర్నమెంటు అనుమతించవచ్చు కాంప్రెహెన్సీవ్ బిల్లు రాబోతోంది, మంచి బిల్లు వస్తుందని ఆశిస్తున్నాను. గవర్నమెంటు ఎడ్యుకేషనును పూర్తిగా ఎందుకు టేకోవర్ చేయరు? మునిసిపాలిటీలకు నూటికి నూరుపాళ్లు డబ్బుయిస్తున్నారు ప్రయివేటు మేనేజిమెంట్సుకు నూరుశాతం డబ్బుయిస్తున్నారు—డబ్బుయిచ్చి పెత్తనంవారిచేతిలోపెట్టడం ఎందుకుమనం డబ్బుయివ్వకు డా వారికి పెత్తనంవదిలితే అదివేరే విషయం. నూటికి నూరుపాళ్లు ఖర్చు భరిస్తున్నప్పుడు ఇతరులకు ఏ దుకు పెత్తనం ఇవ్వాలో అర్థం కావడం లేదు. మంత్రిగారు ఆ మాట ఎత్తినప్పుడు భయపడుతున్నట్లు కనబడుతున్నారు. దీనిని పూర్తిగా తీసుకుంటే నిర్వహించగలమా అని వారు భయపడుతున్నారు అనుకుంటాను. ఇంతకంటె ఎక్కువ బాధలు అనుభవిస్తున్నారు. డబ్బు ఇస్తున్నారు. తిట్లు తినడం తప్పడంలేదు. ఈ పాపం భరించక తప్పడంలేదు. విద్యను ప్రభుత్వం పూర్తిగా తీసుకుంటే దేశానికి పట్టిన పీడ వదిలిపోతుంది. ఆ రకంగా తీసుకోడం అవసరమని తీసుకుంటారని ప్రభుత్వానికి మనవిచేస్తూ మరొకపారి ప్రభుత్వానికి మంత్రిగారికి అభినందనలు తెలుపుతున్నాను. విద్యామంత్రిగారు ఈ విషయంలో ఎంతో కృషి చేస్తున్నప్పటికీ ఆయనపై అనేక ఒకాలైన విమర్శలు వస్తున్నాయి. చాలా విచారించవలసిన విషయం. ప్రతిపక్షంలో ఉన్న మాకుకూడా

కొంత బాధ్యత ఉంది. మంచివారు ఏదైనా మంచి చేసినట్లు ఆ మాట అనకపోతే వారికి ఉత్సాహం ఉండదు.

శ్రీ జె. వెంగళరావు :—మంచి చేశారని అనకపోయినా తిట్టకపోతే చాలును.

శ్రీ ఎన్ వెంకటరత్నం :—మంచిని మంచి అనకపోతే చేసేవారికి నీరసం వస్తుంది. చిలరకు ఆటువంటివారు చెడ్డవారు అయే ప్రమాదం ఉంది. ఆంతరంగిక మైన కారణాలవల్లనో వేరే రాజకీయాలవల్లనో ఎవరైనా ఏమైనా అన్నా విద్యామంత్రి గారికి నా మనవి ఏమిటంటే—మీరు వాటిని పట్టించుకోకండి, దేశ క్షేమం దృష్ట్యా విద్యా బిల్లును మరింత కఠినంగా కాంప్రహెన్సివ్‌గా తీసుకువచ్చి అది ఒక పురుషునిగా మెలగాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యమ్. ఓంకార్ :—అధ్యక్ష, ఈ బిల్లు విషయమై మాట్లాడేటప్పుడు ఒక విషయం చూడాలి. విద్యావ్యాప్తిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ప్రయివేటు విద్యా సంస్థలను ప్రారంభించినప్పటికి వాటిని ఈరోజు వ్యాపార సంస్థలుగా మార్చివేసారు. అవి భూస్వామ్య వర్గాలకు విలయంగా తయారైనాయి. వారు ఉపాధ్యాయ వర్గాన్ని నానా అవస్థలుపాలుచేయడం జరుగుతోంది. ఇటువంటి ప్రైవేటు విద్యా సంస్థలలో పనిచేసే ఉపాధ్యాయవర్గానికి వారి సర్వీసు కండిషన్స్ విషయంలో భద్రత కలిగించే విషయమై ఈ బిల్లు తీసుకురావడం చాలా మంచిది. నాన్—టీచింగ్ స్టాఫ్‌కు కూడా దీనిని వర్తింప చేయడం చాలా అవసరం. అందువల్ల మా సవరణను ఆంగీకరించాలని మంత్రిగారిని కోరుతున్నాను. అప్పుడే అక్కడ పనిచేసే ఉద్యోగులందరూ లాభపడడానికి వీలుంటుంది. మత సంస్థల పేరుతో నడుపుతున్నవాటి విషయమై రాజ్యాంగరీత్యా ఏదైనా అడ్డం వస్తే తప్ప ఆ కారణంగా కొన్నింటిని వదలివేయడం మంచిదికాదని వాటికికూడా ఈ చట్టాన్ని వర్తింపచేయాలని కోరుతూ విరమిస్తున్నాను. 6-10 p.m.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్ష, ఈ బిల్లును తీసుకురావడం చాలా మంచిది. ఈ సందర్భంలో చాలామంది ప్రైవేటు సంస్థలవారు నా వద్దకు వస్తే నేను మంత్రిగారిని కలవడం జరిగింది. ప్రభుత్వం వారికి టీచింగ్ గ్రాంటు మాత్రమే ఇస్తున్నది. భవనాలకు కాని, ఫర్నిచరుకు కాని ఇతర సౌకర్యాలకు వేటికి వేరుగా ఇవ్వడం లేదు. అటువంటి ఖర్చులు అక్కడ మేనేజిమెంటువారే భరిస్తున్నారు. మనం డబ్బు ఇస్తున్నప్పుడు వారికి పెత్తనం ఎందుకు అని గౌరవసభ్యులు చెబుతున్నారు కాని మిషనరీలు నడుపుతున్న స్కూల్సు, కాన్వెంట్సుకు వారేమీ గ్రాంటు తీసుకోవడం లేదు. ఐనప్పటికి అందరూ పిల్లలను ఆస్కూల్సుకు పంపుతున్నారు. మంత్రుల పిల్లలు కూడా అక్కడే చదువుతారు వారిని ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదు. ప్రభుత్వానికి శక్తి లేదు. వారు చిన్న క్లాసులకు ఎంతో పెద్ద మొత్తాలు వసూలు చేస్తున్నట్లు ఇక్కడ ఎన్నోసార్లు తెచ్చాం. కాని ప్రభుత్వం ఏమీ చేయలేని స్థితిలో ఉంది మనం ప్రైవేటు సంస్థలను ప్రభుత్వ సంస్థలను పోల్చి చూస్తే ప్రైవేటు సంస్థలలోనే విద్య బాగా ఉన్నట్లు తెలుస్తుంది. అందుకే అక్కడకు పిల్లలను పంపుతున్నారు. ఏ పరీక్షలో తీసుకున్నా ప్రైవేటు సంస్థలలో చదివే వారే ముందుగా ఉంటారు. ప్రైవేటు సంస్థలలో గట్టి మేనేజిమెంటు ఉన్నది ప్రభుత్వ సంస్థలలో

ఏమి ఉంది ? ఉపాధ్యాయులకు జీతాలు ఇస్తారు. వారు చెబుతున్నారో లేదో చూసేవారు లేరు. ప్రైవేటు సంస్థలలో కొన్నిచోట్ల జీతాలు సరిగా లేకపోవచ్చును. జిల్లా పరిషత్తులలోను మునిసిపాలిటీలలోను ఎనిమిది నెలలైనా జీతాలు లేవని ఇక్కడ వస్తూనే ఉంటుంది. ప్రవేటు సంస్థలకు ఇచ్చే గ్రాంటు కూడా నాలుగు నెలలవరకు ఇవ్వరు. ఈ బిల్లు తీసుకురావడం మంచిదే ఐనప్పటికీ పై 9వేటు సంస్థలలో మంచి చదువు ఉందని అంచే మంత్రిగారు కూడా ఒప్పుకుంటారని అనుకుంటాను. అక్కడ ఫలితాలు నూటికి నూరు, 99 శాతం అట్లా ఉంటాయి. ప్రభుత్వ సంస్థలలో అట్లా ఉండదు అక్కడ చదువు ఉండదు. భవనం సరిగా ఉండదు. చదువు చెప్పడానికి కావలసిన ఏ సామగ్రి అక్కడ ఉండదు. పిల్లలు కూర్చోడానికి చావలు కూడా ఉండవు షాబాదు రాళ్లు ఉంటాయేమో, టీచర్లు బోర్డుపై వ్రాయడానికి సీమ సున్నం కూడా ఉండదు. చదివి పైకి వచ్చే వారిలో చాలామంది ప్రైవేటు సంస్థలనుంచి వచ్చిన వారే. పార్సీవారుకాని, ఆంగ్లో-ఇండియన్లు కాని నడిపే స్కూల్సు చాలా మంచిగా నడుస్తున్నవి మనకు కనిపిస్తాయి. వారు నిజంగా పిల్లలకు విద్య నేర్పుతున్నారు. అ మేనేజిమెంటుపై మనం వత్తిడి తెస్తే ఇక్కడ కూడా మేనేజిమెంటు దెబ్బతింటుంది. సరైన ఫలితాలు రావు. అక్కడ ఏ సబ్జెక్టులోనైనా సరే ఫలితం సరిగాలేకపోతే హిందీ పండిట్‌ను కాని తెలుగు పండిట్‌ను కాని తీసివేస్తారు అందుకే ఫలితాలు బాగా వస్తున్నాయి అటువంటిది ప్రభుత్వ స్కూల్సులో ఎక్కడ ఉంది ?ఒక విషయాన్ని కూడా చూడాలి. క్రిస్టియన్సు అంతా మంచిగా డబ్బు కలెక్టు చేస్తున్నారు. మనం అందరం కూడా అక్కడికి పంపిస్తున్నాం. చిన్న పిల్లలకు రూ. 25 ల చొప్పున కడుతున్నాం. బ్రతిమిలాడి సీట్స్ తీసుకుంటున్నాం. కొంత మంది తెలియకుండా గవర్నమెంటు డబ్బు అంతా యిస్తున్నదంటున్నారు. అది సరికాదు. గవర్నమెంటు యిచ్చేది గ్రాంటు మాత్రమే. సంస్థలను నడిపేవారు ఆయాలను పెట్టుకోవాలి. బస్సులు పెట్టుకోవాలి. ఇండ్లు కట్టాలి గవర్నమెంటు ఏమి యిస్తుంది ? హౌస్ రెంట్ వెయ్యి రూపాయలు యివ్వాలి. క్లార్కును కావాలి. టీచర్సు కావాలి. ఫైల్సు కావాలి. అన్నీ మానేజిమెంటే పెట్టుకోవాలి. గవర్నమెంటు స్కూల్సులోని స్టడీస్‌కి ప్రయివేటు సూల్సులో స్టడీస్‌కి చాలా భేదం ఉంది. ఉపాధ్యాయులను తీసివేస్తారనే భయం చేతనైనా వారు సరిగా చదువు చెబుతారు. టీచర్సుకు సరిగా జీతాలు యిచ్చేటట్లు చూడవచ్చును. కాని వారికి భయం పెట్టకూడదంచే మంచిది కాదు. గవర్నమెంటు స్కూల్సులో ఏ యినస్పెక్టరు పోతున్నాడు ? ఏ ఉపాధ్యాయుడు పాఠాలు చెబుతున్నాడు ? ఒకసారి నేను ఎడ్యుకేషన్ కమిటీలో ఉన్నప్పుడు నాతో పుల్లారెడ్డి, ప్రతాప్‌రెడ్డి కలిసివెళ్ళి స్కూలు చూస్తే గవర్నమెంటు స్కూల్సులో 13 మంది టీచర్సులో ముగ్గురు టీచర్సు మాత్రమే ఉన్నారు. ఈ విధముగా నడుస్తున్నవి. ఈ బిల్లు దానికని పాసు చేయడంలేదు. ప్రయివేటు స్కూలు మానేజిమెంటు మీద మనం ఒత్తిడి తీసుకు వస్తే అది ఉపాధ్యాయుల పనితనం మీద ప్రభావం కలిగి ఉంటుంది. వారు ఉపాధ్యాయులను భయపెట్టి ఎగ్జామినేషన్సు లోపల కోర్సు పూర్తి చేయించి అవసరం

అయితే ఒక గంట ఎక్కువ చదువు చెప్పించి మంచి ఫలితాలను తీసుకువస్తున్నారు. ఆందుచేత పిల్లలకు చదువు రానీయండని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

Sri. E. Morris (Nomitated):—Mr. Speaker, Sir I speak on behalf of the minorities, We are very glad that this Government is doing its best to assist and protect the teachers in every respect in Andhra Pradesh, but it is a matter of regret that parents and students have been left out of the purview of the bill. While this Bill is helpful to teachers, we feel that our Managements' high standard of discipline will be lowered and perhaps a slight fragrance of it left, inasmuch as they will not be allowed to carry out disciplinary action, themselve, i.e. suspensions and dismissals, etc. but will have to report the offenders to the competent authority who will deal with them. 6-20 p,m.

You will agree, Sir, if this Bill is passed without an amendment, it will not only lower the high standard of discipline and tradition maintained by our institutions, but it will also certainly give the teachers and other staff an opportunity to behave in an undisciplined impertinent and independent manner.

Sir, I would draw the attention of the House to the Andhra Pradesh Education Bill of 1969 which extends to the whole of the State of Andhra Pradesh, in which it is stated that the Bill applies to all Educational Institutions and Tutorial institutions in the State except educational institutions established and administered by the minorities under clause (1) of Art. 30 of the Constitution of India.

Both the Ordinance No. 3 of October 5th 1974 and the proposed comprehensive Bill are flagrantly violative of Clause (1) of Art. 30 of the Constitution of India. If the Government of Andhra Pradesh wish to retain this Bill and pass it into an Act, it must state in unmistakeable terms that nothing contained in the Bill shall apply to the minority schools which enjoy the protection of Clause (1) of the Art. 30 of the Constitution of India.

In view of the series of decisions of the Supreme and High Courts, as has been proved by 20 High Court and 10 Supreme Court decisions the latest being in the St. Xavier's College, Gujarat case A.I.R. 1974 (August) 1389 of which the Government must be fully aware, the minority run institutions have no desire whatever to take any action which may embrass the Government and sincerely trust they will not be driven to do so by this Government passing an Act which, on the face of it, would be violative of the Supreme Court decisions, and palpably unconstitutional.

On behalf of the minorities representing all the Christian and other Educational Institutions of Andhra Pradesh, I make this most

fervent and respectful request to this House that their schools be excluded from the purview of the Bill, when passed

Mr Speaker, Sir before concluding I humbly plead that this augustAssembly seriously considers this whole issue and refers it to the Advocate General and gets his opinion on the legality of the Bill, before it is passed

Thank you, Sir.

శ్రీ సి. పీటర్‌పాల్ :—అధ్యక్ష, చాలా కాలం తరువాత ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వారి సర్వీసెస్ విషయంలో ప్రయివేటు సంస్థలలో పని చేసే ఉపాధ్యాయుల సర్వీసు కండీషన్సు గురించి యిదివరకు తీసుకు వచ్చిన ఆర్డినెన్సు బిల్లు రూపంలో తెచ్చినందుకు కొంతవరకు సంతోషిస్తున్నాను, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అయితే యిక్కడ రెండు ముఖ్యమైన అంశాలు మనం మననం చేసుకోవలసిన పరిస్థితి వచ్చింది. విద్యా సంస్థల మేనేజిమెంటు మన రాష్ట్రంలో మూడు రకాలుగా ఉన్నవి. 1. ప్రభుత్వ పరంగా ఉన్నవి 2. లోకల్ బాడీస్ స్థానిక సంస్థల పరంగా ఉన్నవి 3 ప్రయివేటు సంస్థల పరంగా నడపబడుతున్నవి. సంస్థలు వేరు వ్యక్తులు వేరు. ప్రయివేటు సంస్థలలో మైనారిటీస్ అని అల్పసంఖ్యాక వర్గాలలో భాషా అల్పసంఖ్యాక వర్గాలని, మత సంబంధమైన అల్పసంఖ్యాక వర్గాలని విభజించి వారికి అనేకమైన రక్షణలు రాజ్యాంగ పూర్వకంగా కల్పించిన రక్షణలు ఏ విధముగా రక్షణ కలుగచేయగలము అనేది మనయొక్క గౌరవమైన సభ ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

ఆర్టికల్ 30 సెక్షను (1) ప్రకారం అల్ప సంఖ్యాక వర్గాలవారు ఏదైనా విద్యా సంస్థను ఏర్పాటు చేసుకొని నిర్వహించుకోడానికి రక్షణ కల్పించబడినది. దానికి సంబంధించి రూల్స్ మరియు రెగ్యులేషన్స్ ఏ రాష్ట్ర ప్రభుత్వము రూపొందించలేదు. మత సంస్థలకు సంబంధించినంత వరకు ఆ సంస్థలలో వున్నవారు తమ జీవితాలను అంకితము చేసి విద్యావ్యాప్తికి అనే సంవత్సరాలుగా పాటు పడుతున్నారు. గౌరవ సభ్యురాలు శ్రీమతి ఈశ్వరీబాయిగారు ప్రైవేటు సంస్థల గొప్పతనము గురించి చెప్పారు. ఆ సంస్థలు క్రమశిక్షణకు పేరు పెట్టింది. అక్కడ విద్యాభివృద్ధికి కావలసిన పరిసరము, పరికరాలు వున్నాయి. పరిసరము లేనిదే విద్యాభివృద్ధిని పెంపొందించు కొనలేరు. అనుభవమును కలిగివున్నదే విద్యార్థి విజ్ఞానమును పెంపొందించ గలరు. అటువంటి వాతావరణమును కల్పించి విద్యావ్యాప్తి వి చేస్తున్నారు మైనారటీ సంస్థలకు సంబంధించినంత వరకు మనము ఈనాడు పెట్టిన బిల్లులో కల్పించిన రక్షణలు ఏమీ లేవు. పంచాయతీరాజ్ సంస్థలలోని స్కూల్స్‌కి గవర్న మెంటు క్రింద వున్న స్కూల్స్‌కి ప్రత్యేకమైన రూల్స్ ఏమీ లేవు. ప్రైవేటు సంస్థ లకు గ్రాంట్సు ప్రభుత్వము యిస్తున్నట్లు చెప్పారు. ఎందుకు ఇస్తున్నాము ? మన బిడ్డలను కూడ విద్యాభ్యాసము కోసము ఆ పాఠశాలలకు పంపుతున్నాము. కంపల్సరీ
6-30 p. m. విద్యాభ్యాసము అనే సిద్ధాంతమును పాటిస్తున్నాము; మన పిల్లలు ఎక్కడకు అయితే పోయి చదువు కొంటారో ఆయా పాఠశాలలకు సహాయము చే యవలసిన బాధ్యత మన

పైన వుంటుంది సమగ్ర విద్యా బిల్లులో అయినా మైనారటీల విద్యా సంస్థల విషయంలో రక్షణలు కల్పించ వలసిన ఆవసరము వుంటుంది. వెంకటరత్నంగారు ఆర్టికల్ 30 ని సవరిస్తే బాగుంటుందని అన్నారు. ఇప్పుడున్న మైనారిటీ మత సంస్థలచే నడుపబడుతున్న పాఠశాలలందు మైనారిటీల బిడ్డలే విద్యాభ్యాసము చేయడమే లేదు. మెజారిటీ మతాల, కులాల పిల్లలు కూడ అక్కడ విద్యాభ్యాసము చేస్తున్నారు. దేశములోని అన్ని మతాల వారు, అన్ని కులాల వారు మైనారటీల విద్యా సంస్థలందు చదువు కొంటున్నారు. చాలమంది అక్కడ చదువుకొన్నవారు ఉన్నత స్థానములోకి వచ్చారని చెప్పడానికి సాహసిస్తున్నాను. ఎవరైనా కాదని అంటారా? అనరు. ఆర్టికల్ 30 ప్రకారము మత పరముగా గాని, అల్ప సంఖ్యాక వర్గాలుగా వున్నవారు గాని సాంఘికముగా అట్టడుగున వున్నవారికి పైకి తీసుకొని రావాలనేదే మన ప్రభుత్వ సిద్ధాంతము, ఆ విధముగా రాజ్యాంగము విర్దేశించినది. ప్రాథమిక హక్కులకు సంబంధించిన రక్షణలను తీసివేయడము భావ్యము కాదు ప్రైవేటు విద్యా సంస్థలను నడుపుతున్న మిషనరీలు కొన్ని రూల్స్, రెగ్యులేషన్సును తయారు చేసుకొని స్టాండర్స్‌ని పెంచడానికి, విద్యార్థులలో క్రమశిక్షణను అలవర్చే దానికి, విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ దేశ పురోగతికి తోడ్పడుతున్నారు. ఆ విద్యా సంస్థలకు మనము గ్రాంట్సు రూపములో ఆర్థిక సహాయమును అందచేస్తున్నా వారిపైన కంట్రోల్ అంతా మన చేతులలో వుంటుంది. వారిష్టము ప్రకారము చేస్తే రికగ్నిషన్‌ని విత్‌డ్రా చేసే అధికారము ప్రభుత్వానికి వుంటుంది. వారు విద్యా సంస్థలను మూసివేసు కొనే పరిస్థితి వస్తుంది ఫైనల్ డెసిషన్ ఎప్పుడూ ప్రభుత్వము దగ్గర వుంటుంది. ఈ ఆర్డినెన్స్ వచ్చిన తరువాత కొన్ని మేనేజిమెంట్సు సక్రమముగా చేయవలసిన పద్ధతిలో పని చేయకుండా వుంటే ఉపాధ్యాయ ప్రతినిధులుగా వున్న కౌన్సిల్ సభ్యులు, ఇతర వ్యక్తులు పెట్టిన పిటిషన్స్ అట్లాగే వున్నాయి. అనేక కేసులు వున్నాయి. ఈ ఆర్డినెన్సు వచ్చిన తరువాత కూడ పిటిషన్స్ వచ్చినవి. ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచరు జుడిషియరీ అనునవి ప్రధానాంగములుగా ఏర్పాటు చేసుకొన్నాము. ఒక దానిపైన ఒకరు ఎంక్రోచ్ కాకూడదు. ఎగ్జిక్యూటివ్ తగు డైరెక్టివ్స్ యిచ్చి ఉపాధ్యాయుల సర్వీసులకు రక్షణ కల్పించే విధంగా కృషి చేయాలి. సమగ్ర విద్యా బిల్లును త్వరగా తీసుకువచ్చి తగు రక్షణలు మైనారిటీ విద్యా సంస్థలకు కల్పించవలసిన ఆవసరము వుంది. ఈ బిల్లు వచ్చినదని కళ్లనీళ్లు తుడిచే పద్ధతిలో వుండకూడదు. దీనివల్ల మేనేజిమెంటుకు, ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి పెద్ద ఉపకారము జరగదు. సమగ్ర విద్యా బిల్లును తీసుకురావడము ద్వారానే ఉపయోగము కలుగుతుంది. మైనారిటీ సంస్థలు ఒక డెడికేటెడ్ స్పిరిట్‌తో పని చేస్తున్నని. ఆ సంస్థల హక్కులకు భంగము కలుగని విధంగా చేస్తారని ఆశిస్తూ ఈ బిల్లును బలపరుస్తున్నాను.

శ్రీ జె. దామోదరరావు :—ఈ బిల్లు ద్వారా మనము కొంతవరకు మార్పును తీసుకువస్తున్నాము. సమగ్రమైన విద్యా బిల్లును తీసుకురావడం ద్వారా మార్పు చేయ వలసి వుంటుంది. సమగ్ర విద్యా బిల్లును త్వరగా తీసుకురావడానికి ప్రభుత్వము కృషి చేయాలి. మనము గ్రాంట్సు యిచ్చి విద్యా సంస్థలను ప్రైవేటు యాజమాన్యములో వుంచడము సరికాదు.ప్రభుత్వమునుంచి ఎలాంటి సహాయమును తీసుకొనకుండా

రికగ్నిషన్ మాత్రమే పొందిన పాఠశాలలు వున్నాయి. తప్పు చేసిన వారిచేత ప్రభుత్వము అబద్ధము ఆడిస్తుంది. మంచి పని చేసినవారిచేత అబద్ధము ఆడిస్తుంది. ప్రభుత్వము నుంచి ఎలాంటి సహాయమును తీసుకొనని సంస్థలను రు. 1.50 పైసలకంటె ఎక్కువ ఫీజు వసూలు చేయకూడదు అంటున్నారు. రు. 1.50 లు, రు. 2 ల ఫీజుతో పాఠశాలలను ఎట్లా నడపుతారు అనేది గుర్తించాలి ఎక్కువ క్వాలిఫికేషన్ వున్నవారిని మేసుకొంటే ఆభ్యంతరము చెప్పడము న్యాయముకాదు. పరీక్షల పద్ధతి ఎట్లా వుంటుందనేది జులై, ఆగస్టు నాటికి తేలాలి. సం.రం పొడుగునా ఏవో సర్కులర్స్ పంపిస్తూ వుంటే పరీక్షలు ఎట్లా వుంటాయి అనేది పిల్లలకు, ఉపాధ్యాయులకు అర్థము కాని పరిస్థితి వుంటున్నది. 7 వ తరగతి పరీక్షలు ఏ పద్ధతిలో నడుపుతారో ఒక నెల క్రితమే చెప్పడం జరిగింది. అట్లా కాకుండా ముందుగానే నిర్ణయము చేయాలి. ఆశ్రమ స్కూల్స్‌ని, గురుకులం స్కూల్స్‌ని ప్రభుత్వం నడిపిస్తున్నది పెద్ద ఎత్తున నడుపజాలదు. మేమంతా బాల్యదశలో యింటివద్దనే విద్యాభ్యాసము చేయడం జరిగింది.

అది అందరకూ సాధ్యం కాదు. కొంచరు సమిష్టిగా, అభ్యుదయ భావాలతో విద్యాలయాన్ని నడుపుకుంటామంటే వారికి రక్షణ యివ్వకుండా నిముషానిముషానికి వారిని ఇబ్బంది పెట్టటం మంచిది కాదు. వారేదైనా తప్పు చేస్తే అదిలించండి. మంచిగా నడిచే అవకాశం కల్పించండి. చట్టంలో లేకపోయినా మంచి మార్పులు చేసి సరైన పద్ధతులు చేకూర్చండి. కృష్ణారావుగారి హయాంలోనే విద్యావ్యవస్థ బాగు పడుతుందనే ఆశ నాకు వుంది. వారే విద్యావిధానంలో మార్పులు తీసుకురాలేకపోతే దేవుడుకూడా బాగు చేయలేడు. జాతీయభావాలు పిల్లలలో కలిగేటట్లు చూడాలి. ఇప్పటికైనా ప్రభుత్వం మంచి మార్పులు తీసుకురండి నీతి నిజాయితి కల్గిన ఉపాధ్యాయులను నియమించండి. నైతిక విలువలను కల్గిన ఆఫీసర్స్‌ను వేయండి. విద్యావిధానంలో నైతికమైన మార్పులు తీసుకురాలేకపోతే మనజాతికి భవిష్యత్తు లేదని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. నాగిరెడ్డి (గురజాల) :—అధ్యక్ష, ఈ బిల్లును సమగ్రమైన రూపంలో తీసుకురాకుండా పీస్‌మీల్‌గా తీసుకువచ్చినందుకు విచారం ప్రకటిస్తూ కొన్ని ప్రయివేటు మేనేజిమెంట్సుయొక్క ఆక్రమాలను, దుర్మార్గాలను అరికట్టటానికి ఒకమేరకైనా కొన్ని మార్పులు చేసినందుకు సంతోషం ప్రకటిస్తున్నాను. ఈ సందర్భంలో కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టిని తీసుకు వస్తున్నాను. ఈ ప్రభుత్వానికి విద్యావిధానం మీద ఒక సమగ్రమైన పాలసి లేదని చెప్పవలసివుంది. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు అవుతున్నప్పటికీ రెండు ప్రాంతాలలో రెండు విధానాలను అమలు పరుస్తున్నాము. తెలంగాణాలో అన్ని విద్యాసంస్థలు ప్రభుత్వ ఆధీనంలో వుంటే ఆంధ్ర ప్రాంతంలో మూడు రకాలుగా వున్నాయి. అక్కడ గవర్నమెంటు అధ్వర్యంక్రింద కొన్ని, ఆస్థానిక సంస్థల అధ్వర్యంక్రింద కొన్ని, ప్రైవేటు యాజమాన్యం క్రిందకొన్ని వున్నాయి. ఇన్ని సంవత్సరాలు అయినా సమగ్రమైన ఒకే విధానాన్ని అమలు జరపకపోవడం శోచనీయమైన విషయం. పన్నులు వేసేటప్పుడు మాత్రం సమైక్యత పేరులో ఏ ప్రాంతంలో ఎక్కువ వుంటే అది తక్కువ వున్న ప్రాంతానికి కూడా వర్తింప చేస్తున్నాము.

6-40 p.m.

శ్రీ కె. వెంగళరావు :—తెలంగాణాలో కూడా గవర్నమెంటు, స్థానిక సంస్థలు, పై స్కేటువి వున్నాయి.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—నాగార్జునసాగర్‌లో వుంది. లెఫ్ట్ బ్యాంక్ రైట్ బ్యాంకుల వద్ద గవర్నమెంటు ఆఫీసులో వున్నాయి. గుంటూరు జిల్లాలో రైట్ బ్యాంకు పాఠశాలలు మార్చిన తర్వాత మాచెర్ల పంచాయితి సమితికే హ్యాండోవర్ చేశారు.

శ్రీ కె. వెంగళరావు :—నాగార్జునసాగర్‌ని పాజెక్టు స్కూల్స్ వ్యత్యాసాలు మీకు తెలియకపోతే తెలుసుకోండి. నాకు తెలియకపోతే ప్రివేజ్ అనుకోకుండా తెలుసుకుంటాను. తెలియకపోతే మీరూ తెల్సుకోండి

శ్రీ యం. నాగిరెడ్డి :—ఏమైనా రెండు ప్రాంతాలకూ ఒక పద్ధతి అమలు జరుపకపోవడం శోచనీయం. ఈనాడు కుల తత్వాలలో అనేక ప్రయివేటు కాలేజీలు వస్తున్నాయి. గుంటూరులో మొదట ఆంధ్రక్రిస్టియన్ కాలేజి వుండేది స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనేక కాలేజీలు వచ్చాయి. ఆంధ్రక్రిస్టియన్ కాలేజి తరువాత ఒక్క గుంటూరు విషయమే చూస్తే బ్రాహ్మణ కాలేజి అని హిందూ కాలేజి వచ్చింది. ఇక కమ్మవారికి అని జాగర్లమూడి కుప్పస్వామి కాలేజి వచ్చింది. వైశ్యుల కోసం జాలయ్య కాలేజి పెట్టారు. బ్రాహ్మణులకు వుం.. వైశ్యులకు వుంది. కమ్మవారికి వుంది. రెడ్లకు లేకుండాపోయిందే అని గుంటూరులో పెట్టటానికి వీలు కాకపోతే వర్సరావు పేటలో రామవమ్మ బ్రహ్మానందరెడ్డి కాలేజి ఒకటి పెట్టే పరిస్థితి వుంది. కాలేజీలు పెట్టి వద్దని కాదు. విద్యాసంస్థలలో కులతత్వాలు వుండకూడదు. ఆ పై కాలేజీలలో స్టాఫ్ కాని, విద్యార్థులు కాని లెక్క చూస్తే 80 పర్సంటు నుండి అయా కులాల వారే వున్నారు. ఇలా కుల తత్వాన్ని మనం ప్రోత్సహిస్తే విద్యార్థు నుంచి మార్గంలో మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేవారిగా ఎలా తయారు చేయగలమని ప్రశ్నిస్తున్నాను. విరాళాలు ఇస్తుంటే కాలేజీలు పెడుతున్నారు దాతలు విరాళాలు ఇస్తే కాలేజీ పెట్టి ఆ ఆవరణలో వారి మరణానంతరం వారి సమాధి కట్టి ఉత్సవాలు చేయండి, నాకు ఆక్షేపణ లేదు. కాని కులతత్వాలు రెచ్చగొట్టవద్దని, కులాల పేరుతో కాలేజీలు పెట్టవద్దనే నేను మనవి చేస్తున్నాను.

ఇక ఇతర విషయాల గురించి చెప్పాలంటే మా తాలూకాలో హైయ్యర్ గ్రేడ్ పోస్టులు ఖాళీగా వున్నాయి. సెకండరీ గ్రేడ్‌వారిని వేశారు వారికి హైయ్యర్ గ్రేడ్‌లో పని చేస్తున్నారు కనుక వారికి హైయ్యర్ గ్రేడ్ జీతాలు ఇవ్వండి అని ప్రభుత్వం కాంక్షన్ చేయడం లేదు. పంచాయితి సమితులకు మనం డబ్బు ఇస్తున్నాము. స్కూల్ బిల్డింగ్స్‌కు ప్రభుత్వం నుండి డబ్బు వస్తున్నది. సమితులు కేవలం కాంగ్రెసు ప్రభుత్వానికి, కాంగ్రెసు అధికారులకు హోల్‌సైమ్ వర్కర్స్‌గా సమితి పరిషత్ ప్రెసిడెంట్స్ వుంటున్నారు. ఉపాధ్యాయుల ట్రాన్స్‌ఫర్స్ చేయడం భర్తమ సతైనవల్లి వేస్తే భార్యను వినుకొండ తాలూకాకు ఇలా వేసి భార్యాభర్తను విడదీయడం తప్ప వేరే ముఖ్యవసులు లేవు. పంచాయితీ సమితులకు విద్యను అప్పగించి తరువాత విద్యా విధానం మెరుగైనదని ప్రభుత్వం గుండెలమీద చేయివేసుకొని చెప్పగలదా అని అడుగు

తున్నాను ఇంకా కొన్ని సందర్భాలలో ఎడ్యుకేషన్‌కు వచ్చే ఫండును జనరల్ ఫండులో కలిపి నెలల తరబడి జీతాలు యివ్వలేని పరిస్థితి వుంది ఉపాధ్యాయులను మాస్ట్రాన్స్ ఫర్ చేస్తున్నారు. కలక్టర్సు, మంత్రులు, హైకోర్టు యింటర్ ఫియర్ అయిన పరిస్థితులు వున్నవి అందుకని సమితుల నుండి యీ ఎడ్యుకేషన్‌ను తీసివేయవలసిన అవసరం వుంది. అలాగే ప్రైవేటు మేనేజ్‌మెంట్సును వీలైనంత తొందరలో రద్దు చేసి ప్రభుత్వం అధ్వర్యములో నడిపినప్పుడే బాగుంటుంది. ఒక సమగ్రమైనటువంటి బిల్లును తీసుకువచ్చి మీరు ప్రవేశపెట్టినప్పుడే ప్రభుత్వం అధ్వర్యం క్రిందనే యీ విద్యా సంస్థలను తీసుకునే దానికి అవసరమైన ఏర్పాట్లు చేసినప్పుడే పిల్లల భవిష్యత్తు గాని విద్యా విధానము అభివృద్ధి కావడానికి గాని దేశాభివృద్ధి కార్యక్రమాలలో విద్యార్థుల వుపాధ్యాయుల పాత్ర సక్రమంగా వుండడానికి గాని వీలుంటుంది. వీలైనంత తొందరలో సక్రమమైన బిల్లు తీసుకువస్తారని ఆశిస్తూ తాత్కాలికంగా తెచ్చినటువంటి సవరణ వుపాధ్యాయులకు ఏ మేరకైతే మేలు కలుగజేస్తుందో ఆ మేరకు సంతోషాన్ని ప్రకటిస్తూ, మొత్తం ప్రైవేటు మేనేజ్‌మెంట్సును ప్రభుత్వం తన ఆధీనములోనికి తీసుకొని నడిపేందుకు కృషి చేస్తుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం వి కృష్ణారావు :—అధ్యక్షా, ఈ బిల్లు ఎందుకు తీసుకురావలసి వచ్చింది దాని ముందు ఆర్డినెన్సు ఎందుకు జారీ చేయవలసి వచ్చింది, గౌరవ సభ్యులు కూడా వివరంగా చెప్పారు. ప్రైవేటు మేనేజ్‌మెంట్సులో వున్నటువంటి విద్యాలయాలలో వుపాధ్యాయులకు రక్షణ కల్పించడానికి యీ బిల్లు తీసుకురావడం జరిగింది గౌరవ సభ్యురాలు ఈశ్వరీబాయిగారు చెప్పినట్లు బాగా పని చేసే ప్రైవేటు మేనేజ్‌మెంట్సు కూడా వున్నవి. చాలా బాగా పని చేస్తున్నవి. రిజల్ట్సు బాగా తెచ్చేవి వున్నవి. కాని కొన్ని యినిస్టిట్యూషన్స్ దీనిని ఆధారముగా తీసుకొని వుపాధ్యాయులను వారి యిష్టం వచ్చినట్లు తీసి వేయడం సస్పెండు చేయడం చేస్తున్నాయి. అందుకే యీ బిల్లు తీసుకురావడం జరిగింది విద్యా శాఖాధికారుల, యూనివర్శిటీ, ప్రభుత్వం వుత్తర్వులను ఖాతరు చేయకుండా కొన్ని ప్రైవేటు మేనేజ్‌మెంట్సు ప్రవర్తిస్తున్నాయి. దాని గురించి ప్రత్యేకంగా ఆర్డినెన్సు తీసుకురావాలని సభ్యులు పదే పదే కోరడం జరిగింది. ఉభయ సభలలో వాటి మీద చర్చలు కూడా జరిగినవి. వాటి అన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఆర్డినెన్సు యిస్యూ చేయడం జరిగింది. ఇది సమగ్రంగా లేదన్నారు. సమగ్రమైన చట్టం తీసుకురావాలని ప్రభుత్వం ఆదుర్దాతో వుంది. ఎడ్యుకేషన్ సెమినార్ జరిగినప్పుడు దానిలో కమిటీ వేయడం జరిగింది. గౌరవ సభ్యులు కొంత మంది అందులో వున్నారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు, విద్యార్థులు, మేనేజ్‌మెంటు వారు వున్నారు, అన్ని రకాలవారిని కలిపి కమిటీ వేయడం జరిగింది. వారంతా తీవ్రంగా చర్చించి రికమెండేషన్స్ చేశారు. ఎడ్యుకేషన్ కన్సల్టేటివ్ కమిటీలోకూడా ఆ రికమెండేషన్స్‌మీద చర్చలు చేయడం జరిగింది. ఇప్పుడు కేబినెట్ సబ్‌కమిటీ పరిశీలనలో వుంది ఆ పరిశీలన అయి పూర్తి కాబినెట్ ఆమోదించిన తరువాత సభకు నివేదించడం జరుగుతుంది. ఇది అయ్యేవరకు ఆలస్యం కావచ్చు, అంతవరకు ఉపాధ్యాయులకు రక్షణ కల్పించడలసిన అవసరందృష్ట్యా ఆర్డినెన్సు యిస్యూ చేయడం

జరిగింది. దానిస్థానే ఈ రోజున కౌన్సిలులో ఆమోదించినటువంటి బిల్లును యిక్కడ ప్రవేశపెట్టడం జరుగుతున్నది. ముఖ్యంగా గౌరవ సభ్యులు కొన్ని సూచనలు చేశారు. ఇందులో ప్రవేటు మానేజ్‌మెంటులో వుంటున్న టీచింగు స్టాఫ్‌ను కలిపారుగాని నాన్ టీచింగుస్టాఫ్‌ను కలుపలేదని చెప్పారు. బిల్లు లాంగ్ టైటిల్ చూడాలని కోరుతున్నాను.

"Andhra Pradesh Recognised Private Educational Institutions (Control) Bill, 1975" అని వుంది. వుపాధ్యాయులను హరాస్ చేస్తున్నారు. ప్రైవేటు మేనేజ్‌మెంటువారు. అందుకని వారికి రక్షణ కల్పించాలని యీ బిల్లు తీసుకురావడం జరిగింది. టీచర్స్‌కు సంబంధించిన యిస్యూ. కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషను బిల్లు తెచ్చేప్పుడు నాన్‌టీచంగు స్టాఫ్ గురించి పరిశీలన చేయవచ్చు. అందుకని యిప్పుడు కలపలేదు. 6.50 p.m

శ్రీ ఎన్. వెంకటరత్నం :—లాంగ్ టైటిల్‌లో లేదుగాబట్టి పెట్టడం లేదని మంత్రిగారు ఆర్గ్యూ చేస్తున్నారు, ఆదేమి ఆర్గ్యుమెంటు?

శ్రీ యం. వి. కృష్ణారావు :—కాంప్రెహెన్సివ్ బిల్లు చేసేప్పుడు ఆలోచన చేయవచ్చు.

శ్రీ యన్. వెంకటరత్నం :—టీచర్సు విక్టిమైజేషన్ ప్రివెంటు చేయడానికి యిది చేస్తున్నారు, అలాగే వారికికూడా వర్తించేటట్లు చేస్తే బాగుంటుంధిగదా.

శ్రీ యం. వి. కృష్ణారావు :—టీచర్సుకు సంబంధించి ఈ ఆర్డినెన్సు వచ్చింది.

కాంప్రెహెన్సివ్ బిల్లు వచ్చినప్పుడు ఆ విషయం పరిశీలన చేయవచ్చు. దీనిలో టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్స్ చేర్చాలని చెప్పారు. టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్స్ చాలావున్నవి. ఐ.టి ఐ పాలిటెక్నిక్స్ వున్నవి. ప్రైవేటువి వున్నవి. అవి డైరెక్టర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యములో వున్నవి. వారితో చర్చించి కాంప్రెహెన్సివ్ బిల్లు తెచ్చేప్పుడు వాటి విషయం కూడా పరిశీలన చేయవచ్చు. ఫోకే థీలీజియస్ యిన్‌స్టిట్యూషన్స్‌ను మినహాయించాలని చెప్పారు. వాటిని మినహాయించకపోతే చిక్కులు వున్నవి. జాగ్రత్త, కాన్‌స్టిట్యూషన్ ప్రొవిజన్ వుంది, వాటిని యీ పరిధిలోకి తీసుకురావడం న్యాయంగాదు అన్నారు. మైనారిటీ యిన్‌స్టిట్యూషన్సు గురించి చెప్పారు. వాటికి వున్న రక్షణ యీ బిల్లు వల్ల పోతుంది అని చెప్పారు. మైనారిటీ యిన్‌స్టిట్యూషన్స్‌లో జోక్యం చేసుకోవాలని వుద్దేశం లేదు. మైనారిటీ యిన్‌స్టిట్యూషన్స్ బాగా పనిచేస్తున్నవి, బాగా డిసిప్లిన్ వుంది. ప్రాబ్లిమ్స్ లేవు అయినా మమ్ములను ఎందుకు కలుపుతున్నారని అడగడం జరిగింది. మెదక్ డిస్ట్రిక్ట్‌తో మీటింగు జరిగినప్పుడు చెప్పాను, బాగా చేస్తున్నప్పుడు వానిగురించి భయపడవలసిన అవసరం లేదు, ఎవరైనా మిస్‌యూజ్ చేసి ఉపాధ్యాయులను హరాస్ చేస్తే అవసరంగా చేస్తే యింటర్‌ఫియర్ అవుతాము తేకపోతే కామని చెప్పడం జరిగింది. దానిగురించి బాధపడనక్కర లేదు, అనవసరంగా యింటర్‌ఫియర్ అయ్యేది లేదు, అని చెప్పడం జరిగింది. కాంప్రిహెన్సు అథారిటి బిల్లులో వుంటే బాగుంటుందని

వెంకటరత్నంగారు చెప్పారు. రూల్సులో ప్రొవైడ్ చేశాము. డి.ఇ.ఓ., డి.పి.ఐ జాయింటు డైరక్టరు, ఇట్లా పెట్టడం జరిగింది. యాక్టులో లేకపోయినా కాంపిటెంటు అథారిటి అంటే రూల్సులో వుంటుంది. పోతే ప్రైవేటు యిన్‌స్టిట్యూషన్స్‌ను మొత్తం తీసివేసుకుంటే బాగుంటుందని చెప్పారు. కొన్ని చాలా బాగా నడుపుతున్నారు. అయితే కొంత మంది వ్యాపార సరళిలో పోతున్నారు, ఇది కాదనడానికి లేదు. ప్రయివేటు మేనేజిమెంట్సును. అన్నింటిని ప్రభుత్వం తీసుకొని నిర్వహించడానికి అవకాశం లేదు. మున్సిపాలిటీలనుండి తీసుకోలేక 50 శాతం గ్రాంటు యివ్వడానికి అంగీకరిస్తేనే ఒక కోటి 74 లక్షలు అయింది. ప్రైవేటు మేనేజిమెంట్సును అన్నింటిని తీసుకోవాలంటే తగినటువంటి పకడ్బందీ అడ్మినిస్ట్రేషన్ కావాలి. లోకల్‌గా సమితులు, జిల్లా పరిషత్తులు, మునిసిపాలిటీలు సూపర్‌వైజ్ చేస్తున్నాయి. అలా గాకుండ ప్రభుత్వ ఉద్యోగులు సూపర్‌వైజ్ చేయడానికి అవకాశం కలుగుతుందా? మొత్తం పాఠశాలలను మేనేజ్ చేయడం కష్టంగా వుంటుంది. ప్రైవేటు యిన్‌స్టిటూషన్స్‌ను తీసుకునేటటువంటి ఉద్దేశం ప్రస్తుతం లేదు. అయితే ఎవరి యిష్టం సచ్చినట్లు వారు నడుచుకోడానికి వీలులేదు. సక్రమమైన పద్ధతులలో నడుచుకోడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. ఆ ఉద్దేశముతోనే యీ బిల్లు తీసుకురావడం జరిగిందని మనవి చేస్తున్నాను. సభ్యులు చేసిన సూచనలు దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో పెట్టబోయే సమగ్రచట్టాన్ని రూపొందించేటప్పుడు దీనిలో ఉన్న లోటుపాట్లను సరిదిద్దుకోవచ్చు కాబట్టి ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించమని కోరుతున్నాను.

శ్రీ సి. పీటర్‌పాల్ :— మైనారిటీస్ రైట్సు ప్రకారంగా ఇంటర్‌వెన్షన్ కాదు వారు గొప్పగా చేస్తున్నారు కనుక అంటున్నారు. తప్పులు చేస్తే వాళ్ళను శిక్షిస్తామని అంటున్నారు. శిక్షించవలసిందే. తప్పు చేసిన వారిని శిక్షించే అధికారం ప్రభుత్వానికి ఎప్పుడూ ఉంది The minorities govern and administer their own Institutions. I request the Minister to provide certain 'rules' in consultation with the minority Heads, or Managers or Religious Heads. When such Rules are framed, it is only when there is a violation of these Rules. that the Government could interfere with the management. Some such Rules are there for the Municipalities and other Statutory Bodies.

I request the Government to allow the Minority Institutions a free hand and see that these Institutions are exempted, and these institutions should not be included in the Bill·

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ఇప్పుడు మేము పెట్టినటువంటి అమెండుమెంట్సు ఏవో ప్రతిపక్షాలు పెట్టాయి కాబట్టి మేము ఒప్పుకుంటే చిన్నతనం వస్తుందనే విధంగా ఆలోచిస్తున్నట్లు కనిపిస్తున్నది. అసలు వారే పెట్టవలసినటువంటివి అవి. మేము గవర్నమెంటు తరపున పోరాడుతూ పెట్టినటువంటిది. రిలిజియస్ ఇన్‌స్టిట్యూషన్సు గురించి కాన్‌స్టిట్యూషను అడ్డు వస్తుందేమోనని అన్నారు. ఇప్పుడు గవర్నమెంటు ఇంటర్‌ఫియర్ అయ్యేది వాళ్ల సిస్టం ఆఫ్ ఎడ్యుకేషనులో. కాదు, మేనేజిమెంటు ఆఫ్ ది ఇన్‌స్టిట్యూషన్‌లో దానికి పెత్యులరిజం

ఏమిటి ? అది అడ్డు రావడానికి వీలులేదు. మేము అమెండుమెంటు ఇచ్చాము. నేను రీజన్సు కూడా మనవి చేసాను. చాలా సందర్భాలలో గవర్నమెంటు వారిమీద కేసు పెట్టడానికి జంకవచ్చు. ఇష్టపడక పోవచ్చు. ఎగ్రీవు చెర్సన్సు అంటే కేసు ప్రూవ్ అయితే పనిష్‌మెంటు ఇస్తుంది. అటువంటప్పుడు ఈ కంప్లయింటు మూవ్ చేయడానికి కూడా అగ్రీవు చెర్సన్సుకు ఆపర్చ్యునిటి లేకపోతే చాలా అన్యాయం జరుగుతుంది. ప్రతీదానికి ప్రభుత్వాధికారులమీద ఆధారపడాలంటే చిన్నవారికి సాధ్యం కాదు. అది చేర్చినందువల్ల గవర్నమెంటువారికి వచ్చే నష్టం ఏమిటి ? ఈ అమెండుమెంటును అయినా ఒప్పుకోమని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—గౌరవ సభ్యులు పీటర్ పాల్‌గారు చెప్పినట్లు అడ్మినిస్ట్రేషనులో మాకు అధికారం ఉంది. కాని మేము ఇంటర్ ఫియర్ కావడం లేదు. వారికి అధికారం ఉందని వారి ఇషం వచ్చినట్లు చేస్తే ఇట్లా చేయడం బాగుండ లేదని చెప్పడానికే ఈ బిల్లును తీసుకొని వచ్చింది. ఎగ్రీవు చెర్సన్సు గురించి చెప్పారు. గవర్నమెంటు వారి తరపున ఉన్నప్పుడు ఇక బాధేమిటి ?

శ్రీ పి. పీటర్ పాల్ :—ఇంతకుముందు గౌరవసభ్యులు మారిప్‌గారు మాట్లాడుతూ గుజరాత్‌లో, కేరళలో జరిగినవి కోట్ చేసారు. ప్రజలలో మైనారిటిసులో ఉద్రేకాలు రెచ్చగొట్టే పరిస్థితులు తీసుకొని రావద్దని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇది హక్కులకు సంబంధించిన విషయం. వారు తప్పు చేస్తే శిచదానికి ప్రభుత్వానికి ఎప్పుడూ అధికారం ఉంది. దీనిని ఇన్‌పర్టు చేయడం బాగుండలేదని మనవి చేస్తున్నాను. మంత్రిగారు ఈ విషయాన్ని ఆలోచించి అవసరమైతే మమ్మలను పిలిచి మాట్లాడాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—మేము చేసేది పీటర్ పాల్‌గారికి చెప్పిందే. తప్పు చేస్తే మేము ఇంటర్ ఫియర్ అవుతాము.

Mr, Speaker:—The question is:

"Whereas it is the Democratic and legitimate right of the Legi- 7-00 p. m.
slature to improve the conditions of the teaching staff and eradicate the malpractices prevailing in private educational institutions on which repeated attention was brought to the notice of the Government on the Floor of the Legislature;

And whereas Government having failed in its duty and the Governer having promulgated a truncated and piecemeal Ordinance No.3 of 1974, this House disapproves that defective Ordinance and requests the Msnister incharge to put forth solid, effective proposals for improvement of the conditions of the teaching staff and to eradicate malpractices of private educational system and abolish private agencies managing educational institutions."

The motions was negatived.

Mr. Speaker:—The question is:

"The Andhra Pradesh Recognised private Educational Institutions (Control) Bill, 1975, (as passed by the Council), be taken into consideration."

The motion was adopted.

CLAUSE 2.

Sri N. Venkat Ratnam:—Sir, I beg to move:

"Delete sub-clauses (7) (a); and (7) (d) of Clause 2."

Mr. Speaker:—The question is:

Delete sub-clauses (7) (a); and (7) (d) of clause 2."

The amendment was negatived.

Sri N. Venkat Ratnam:—Sir, I beg to move:

"Add the following as sub-clause (8) of clause 2:

"(8) 'Teacher' includes, 'non-teaching staff also' ".

Mr. Speaker:—The question is:

"Add the following as sub-clause (8) of Clause 2:

"(8) 'Teacher' including non-teaching staff also' ".

The amendment was negatived.

Mr. Speaker:—The question is:

"That Clause 2 do stand part of the Bill."

The motion was adopted and Clause 2 was added to the Bill.

CLAUSE 3.

Sri M. Omkar :—Sir, I beg to move :

"In sub-clause (1) of Clause 3, add the following, after the words 'no teacher' :

"and other employees".

Mr. Speaker:—The question is:

"In sub-clause (1) of clause 3, add the following, after the words 'no teacher':

"and other employees".

The amendment was negatived.

Sri M. Omkar:—Sir, I beg to move:

"In the proviso to sub-clause (1) of Clause 3 after the word "Teacher" add the words " and other employees".

Mr. Speaker:—The question is :

"In the proviso to sub clause (1) of Clause 3 after the word "Teacher" add the words "and other emyloyees".

The amendment was negatived.

Mr. Speaker:—The question is:

"That Clause 3 do stand part of the Bill".

The motion was adopted and Clause 3 was abded to the Bill.

CLAUSES 4 TO 13

Mr. Speaker:—The question is:

"That Clauses 4 to 13 do stand part of the Bill."

The motion was adopted and Clauses 4 to 13 were added to to the Bill.

CLAUSE 14

Sri N. Venkatratnam :—Sir, I beg to move.

"Add the following at the end of Clause 14 :

"or the agrieved party".

Mr. Speaker :—The question is :

"Add the following at the end of Clause 14:

"or the agrieved party".

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"That Clause 14 do stand part of the Bill".

The motion was adopted and Clause 14 was added to the Bill.

Clauses 15 to 21.

Mr. Speaker :—The question is :

"That Clauses 15 to 21 do stand part of the Bill".

The motion was adopted and Clauses 15 to 21 were added to the Bill.

CLUSE 1, ENACTING FORMULA & LONG TITLE :

Mr. Speaker :—The question is :

"That Clause 1, Enacting Formula, and Long Title do stand part of the Bill."

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri M.V. Krishna Rao :—Sir, I beg to move that :

"The Andhra Pradesh Recognised Private Educational Institutions (Control) Bill, 1975 be passed".

Mr. Speaker :—The question is :

"The Andhra Pradesh Recognised Private Educational Institutions (Control) Bill, be passed".

The motion was adopted and the Bill was passed.

(శ్రీ) కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు :—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషను. ఇదివరకు బడ్జెట్ ప్రవేశపెట్టే రోజున అదర్ బిజినెస్ ఉండేది కాదు. అందుచేత రేపు వేరే బిజినెస్ లేకుండా చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :—The House now stands adjourned to meet again at 8-30 A.M. tomorrow.

7.05 p. m.

(The House then adjourned to meet again at 8-30 A.M. on Saturday, the 15th February, 1975.)

—o—o—